సాక్షి 24|7
శ్రీకాకుళం
సోమవారం 21-8-2017

మడ్డువలస కాలువ ఇద్దరిని మింగేసింది. శుభ కార్యానికి వచ్చిన ఇద్దరు యువకులను తన మృత్యు పిడికిలిలో బంధించింది. యుక్త వయసులో ఉన్న బిడ్డలు చనిపోవడంతో ఆ కుటుంబాలు శోక సంద్రంలో మునిగిపోయాయి. వీరిలో ఒక యువకుడు మరో మూడు నెలల్లో ప్రభుత్వ ఉద్యోగంలో చేరాల్సి ఉంది. తల్లికి అతనే ఆధారం. మరో యువకుడు ఇటీవలే ఇంజినీరింగ్‌లో చేరాడు. ఎంతో ఎత్తుకు వెళ్తాడని కుటుంబ సభ్యులు ఆశ పడ్డారు. కానీ ఆ ఆశలు అడియాసలు చేస్తూ వారు చనిపోవడంతో రెండు కుటుంబాలకు తీరని విషాదం మిగిలింది.

కాలువ మింగేసింది

- మడ్డువలస కాలువలో జారి పడి ఇద్దరు యువకుల మృతి
- ఒకరిది సోమన్నపేట, మరొకరిది కోడిశ


రోహిత్‌నాయుడు (ఫైల్)


రామరాజు (ఫైల్)

రేగిడి/రాజాంసిటీ/సంతకవిటి: మడ్డువలస కాలువలో ఆదివారం రోహిత్ నాయుడు (17), దాసరి రామరాజు (18) అనే యువకులు జారిపడి మృతి చెందారు. రాజాంలో నివాసముంటున్న రేగిడి మండలం కోడిశ గ్రామానికి చెందిన దుప్పాడ రాజశేఖరం చిన్న కుమారుడు రోహిత్ నాయుడు (17), సంతకవిటి మండలం సోమన్నపేట గ్రామానికి చెందిన

- మిగతా 2లో ▸


యువకులు కాలువలో జారి పడిన ప్రదేశం

నిస్సహాయ స్థితిలో నిర్వాసితులు


- వెంటాడుతున్న కేసుల భయం
- నిర్వాసిత గ్రామాలకు వెళ్లేందుకు భయపడుతున్న బంధువులు

3లో ▸

ఆ నిధులు ఏమైనట్లు..!

- మూడు నెలలు కావస్తున్నా అందని డీఆర్‌పీల రెమ్యునరేషన్

7



ఇదో రకం పరీక్ష

శ్రీకాకుళం ప్రైవేట్ కళాశాలకు చెందిన ఓ అంధ విద్యార్థిని స్క్రైబ్ సాయంతో డిగ్రీ ఫైనలియర్ పరీక్ష రాసింది. పరీక్ష మెరుగ్గా రాసినా ఆమె ఫెయిల్ అయ్యింది. అంతకుముందు ఎప్పుడూ ఆమె ఫెయిల్ కాలేదు. విద్యార్థినిపై నమ్మకం ఉంచిన ప్రిన్సిపాల్ రీ వాల్యుయేషన్‌కు దరఖాస్తు చేశారు. జవాబు పత్రాన్ని మరోసారి మూల్యాంకనం చేస్తే పాసయ్యింది. మరో విద్యార్థి మూడేళ్ల బీబీఎంలో అన్ని సబ్జెక్టుల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాడు. ఒక్క సబ్జెక్టులో మాత్రం 14 మార్కులు వచ్చాయి. ఈ విద్యార్థి రీ వాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. అందులో 64 మార్కులు వచ్చాయి. ఆ విద్యార్థి పేపర్‌ను ఎంత నిర్లక్ష్యంగా మూల్యాంకనం చేశారో ఈ మార్కులే చెప్పేస్తున్నాయి. బీఆర్ ఏయూ పరిధిలో నిర్లక్ష్యపు మూల్యాంకనం విద్యార్థుల పుట్టి ముంచుతోంది. పరీక్షల కంటే ఎక్కువగా మూల్యాంకనమే విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తోంది.


పరీక్ష రాస్తున్న విద్యార్థులు(ఫైల్)

ఎచ్చెర్ల క్యాంపస్:

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ పరిధిలో విద్యార్థులు వింత పరిస్థితి ఎదుర్కొంటున్నారు. జిల్లా వ్యాప్తంగా చాలా కాలేజీల్లో మంచి విద్యార్థులు ఫెయిల్ కావడం, అత్తెసరు మార్కులతో గట్టెక్కుతుండడం తరచూ జరుగుతోంది. వర్సిటీ పరిధిలో పరీక్షల నిర్వహణ వ్యవస్థ బలంగా లేకపోవడం ఈ పరిస్థితికి కారణమవుతోంది. రీవాల్యూషన్ ప్రక్రియ కూడా జాప్యమవుతుండడంతో

- మిగతా 2లో ▸

ర్యాగింగ్‌పై

ఇంటెలిజెన్స్ ఆరా

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(రిమ్స్) వైద్య కళాశాలలో ర్యాగింగ్ ఘటనపై ఇంటెలిజెన్స్ అధికారులు ఆరా తీస్తున్నారు. ఆ విభాగానికి చెందిన అధికారులు ఆదివారం రిమ్స్‌లో పర్యటించి ర్యాగింగ్‌పై వివరాలు సేకరించారు. ఒకరిద్దరు నిందితులను కూడా గుర్తించారు. అయితే ఆదివారం రిమ్స్

- మిగతా 2లో ▸


రిమ్స్ మహిళా వసతి గృహంలో విద్యార్థులను విచారిస్తున్న సూపరింటెండెంట్, ఆర్ఎంఓ, వార్డెన్ తదితరులు.

- వసతి గృహాల్లో పర్యటించిన రిమ్స్ అధికారులు
- ర్యాగింగ్ చేసిన విద్యార్థుల గుర్తింపు
- ఒకటి రెండు రోజుల్లో వెలుగులోకి నిందితులు

కాలువ మింగేసింది

▶మొదటిపేజీ తరువాయి

దాసరి రామరాజులు (18)లు ఆదివారం రాజాంలో తమ బంధువుల పెళ్లి కోసం వచ్చారు. అనంతరం రోహిత్ అన్నయ్య అభిలాష్‌తో కలిసి వీరంతా స్వగ్రామమైన కోడిశ లోని పెదనాన్న దుప్పాడ రాజారత్నం ఇంటికి బయల్దేరారు. మడ్డువలస ప్రాజెక్టును కూడా చూడవచ్చునని ముగ్గురూ కాలువ గట్టు వెంబడి పయనమయ్యారు.

మడ్డువలస ప్రధాన కాలువ గట్టు మీదుగా వెళ్తుండగా బురద కావడంతో మధ్యలో పోరాం వద్ద కాళ్లు కడిగేందుకు కాలువలోకి రోహిత్‌నాయుడుతోపాటు దాసరి రామరాజులు దిగారు. ఆ ప్రాంతంలో లైనింగ్ పనులు చేసి ఉండడంతో అమాంతం కాలువలోకి జారిపడ్డారు. దీంతో ఇద్దరూ గల్లంతయ్యారు. అది చూసిన అభిలాష్‌నాయుడు బోరున విలపించడంతోపాటు దగ్గర్లో ఉన్న వారిని సాయం చేయమని కోరాడు. మరోవైపు పెద్దనాన్నకు సమాచారం అందించడంతో పెద్ద ఎత్తున స్థానికులు అక్కడకు చేరుకున్నారు. మడ్డువలస ప్రాజెక్టు అధికారులకు సమాచారం అందించి కాలువలో నీటి ప్రవాహాన్ని నిలుపుదల చేయడంతో గల్లంతైన ఇద్దరు యువకుల మృతదేహాలు సంఘటనా స్థలం వద్దే లభించాయి.

మరో మూడు నెలల్లో ఉద్యోగంలో చేరాలి

ఈ ఘటనలో మృతి చెందిన రామరాజుది విషాద గాథ. సంతకవిటి మండలం సోమన్నపేట గ్రామానికి చెందిన ఈయన తండ్రి దాసరి తమ్మినాయుడు ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించేవాడు. ఏడాది క్రితమే ఈయన మృతిచెందాడు. 18 ఏళ్లు నిండడంతో మరో మూడు నెలల్లో ఈయనకు ఉద్యోగం రానుంది. ప్రస్తుతం రాజాంలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ కూడా చదువుతున్నాడు. ఈయన తల్లి సౌదామని డోలపేట మారుతీనగర్‌లో ఉంటూ కుమారుడిని పోషిస్తున్నారు. ప్రభుత్వ కొలువులో చేరి తనకు అండగా కుమారుడు ఉంటాడని ఆశపడ్డారు. ఇంతలోనే కాలువ రూపంలో మృత్యువు ఈ ఇంట్లో తీరని వేదనను మిగిల్చింది.


మృతిచెందిన రోహిత్ నాయుడు


ఘటనా స్థలం వద్ద పడి ఉన్న రామరాజు మృతదేహం

ఇంజినీరింగ్‌లో చేరి

ఘటనలో మృతిచెందిన మరో యువకుడు దుప్పాడ రోహిత్‌నాయుడు చిలకపాలెంలోని శివానీ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్‌లో చేరాడు. అంతకుముందు ఎంసెట్‌లో మంచి ర్యాంకు వచ్చినప్పటికీ దగ్గరగా ఉండడంతో చిలకపాలెంలోని కాలేజీలో చేరాడు. తమ దగ్గరి బంధువు ఇంటిలో శుభ కార్యం అనంతరం సోదరునితో కలసి పెద్దనాన్న ఇంటికి వెళ్లే ప్రయత్నంలో మృత్యువాతపడ్డాడు. అప్పటి వరకు ఆనందంగా ఉన్న ఆ ఇంట్లో ఒక్కసారిగా విషాదం అలముకుంది. కన్న కుమారుడు మృతిచెందిన విషయాన్ని జీర్ణించుకోలేక తల్లిదండ్రులు రాజశేఖర్‌నాయుడు, సావిత్రిలు బోరున విలపిస్తున్నారు.

గట్టుపై ఉండిపోవడంతో..

ఈ ఘటనలో రాజశేఖర్‌నాయుడు పెద్దకుమారుడు అభిలాష్‌నాయుడుగట్టుపై ఉండిపోవడంతో ప్రమాదానికి గురికాలేదు. తన సోదరుడితోపాటు ఈయన కూడా కాలువలోకి దిగి ఉంటే ప్రమాదం సంభవించేది. తన కళ్లముందే తన సోదరుడు మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని అభిలాష్ నాయుడు బోరున రోదిస్తున్నాడు. స్థానికులు ఈయనను రాజాంలోని ఇంటికి చేర్చగా అక్కడ సొమ్మసిల్లిపోయాడు.


మృతదేహం వద్ద కుటుంబ సభ్యుల రోదన

పోలీసుల దర్యాప్తు

రేగిడి మండలం పోరాం సమీపంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి విషయం తెలుసుకున్న రేగిడి ఎస్సై జి.భాస్కరరావు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాల వివరాలు సేకరిండచడంతోపాటు శవపంచనామా అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం కోసం రాజాం సీహెచ్‌సీకి తరలించారు.

సీఐ పరామర్శ

ఈ ఘటనలో మృతిచెందిన దుప్పాడ రోహిత్‌నాయుడుకు సంబంధించి ఆయన తండ్రి రాజశేఖర్‌నాయుడు సంతకవిటి పోలీసుస్టేషన్‌లో హెచ్‌సీగా విధులు నిర్వహిస్తున్నారు. విషయం తెలుసుకున్న రాజాం రూరల్ సీఐ యు.శేఖర్‌బాబు ఎస్సై ఎస్.చిరంజీవిలు ఘటనపై ఆరా తీసి రాజశేఖర్‌నాయుడు కుటుంబాన్ని పరామర్శించారు. సంతకవిటి ఏఎస్సై బీవీ రమణ, హెచ్‌సీలు చంద్రినాయుడు, ప్రసాద్‌లు రాజశేఖర్‌నాయుడు ఇంటికి చేరుకొని ఓదార్చే ప్రయత్నం చేశారు.

కోడిశలో విషాదం

ఈ ఘటనతో రేగిడి మండలం కోడిశ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. దుప్పాడ రాజరత్నం ఇంటికి పలువురు చేరుకొని పరామర్శిస్తున్నారు. రాజాం నగర పంచాయతీ పరిధి గాంధీనగర్‌లో రాజశేఖర్‌నాయుడు ఇంటి వద్ద పెద్ద ఎత్తున జనసందోహం ఏర్పడింది. అందరికీ చేదోడు వాదోడుగా ఉండే రాజశేఖర్‌నాయుడుకు కష్టం రావడంతో కాలనీ వాసులు బంధులు, స్నేహితులు అక్కడకు చేరుకొని రాజశేఖర్‌నాయుడును ఓదార్చుతున్నారు. మరోవైపు సంతకవిటి మండలం సోమన్నపేటలో విషాదం అలుముకుంది. రోహిత్‌నాయుడు తాతగారి ఊరు వండానపేటలో కూడా విషాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న రోహిత్‌నాయుడు స్నేహితులు రాజాంతో రోహిత్‌నాయుడు ఇంటికి చేరుకున్నారు.

ఇదో రకం పరీక్ష!

▶మొదటిపేజీ తరువాయి

విద్యార్థులు సప్లిమెంటరీ రాయడానికి ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. సబ్జెక్టుకు రూ.1000 ఫీజు చెల్లించటం, రిజల్టు వచ్చిన 15 రోజుల్లోగా చెల్లించాల్సి ఉండటం, రీ వాల్యుయేషన్ రిజల్టు ఎప్పుడు వస్తుందో తెలీకపోవడంతో సాధారణ విద్యార్థులు మరోసారి పరీక్ష రాసేందుకు మొగ్గు చూపుతున్నారు.

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వ విద్యాలయం పరిధిలో వర్సిటీ పీజీ, 12 పీజీ అఫిలియేటెడ్ కళాశాలలు, 97 డిగ్రీ కళాశాలలు, 19 బీఎడ్, బీపీడీ, డీపీడీ కళాశాలల్లో అనేక మంది విద్యార్థులు చదువుతున్నారు. పీజీ స్థాయిలో డ్యూయల్ మూల్యాంకన విధానం ఉంటుంది. డిగ్రీ స్థాయిలోనే రీ వాల్యుయేషన్ లోపాలు బయటపడుతున్నాయి. అయినా సంబంధిత అధ్యాపకులపై చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఇంటర్మీడియెట్ బోర్డు వంటివి మాత్రం మూల్యాంకనంలో తప్పు చేసిన అధ్యాపకుల నుంచి అపరాధ రుసుం వసూలు చేయటం, ఆ బాధ్యతల నుంచి తప్పించడం వంటి చర్యలు తీసుకుంటున్నాయి. ప్రైవేట్ కళాశాలల అధ్యాపకుల విషయంలో కూడా కళాశాలల యాజయాన్యాలు సైతం విషయ పరిజ్ఞానం, యూజీసీ నెట్, ఏపీ సెట్ వంటి అర్హత ఉన్న వారిని సైతం నియమించటం లేదు. దీంతో అధ్యాపకుల అవగాహనలోపం, బాధ్యతా రాహిత్యం వల్ల విద్యార్థులు విలువైన సమయం కోల్పోవాల్సి వస్తోంది.

అర్హత చూడరా..?

డిగ్రీ పేపర్లు దిద్దే వారి అనుభవం, అర్హత కనీసం చూడడం లేదనే విమర్శలు ఎప్పటి నుంచో ఉన్నాయి. కళాశాలల సర్వీస్ సర్టిఫికెట్ పట్టుకుని చాలా మంది మూల్యాంకనం చేయడానికి వస్తున్నారు. రోజుకు 40 పేపర్లు దిద్దాల్సి ఉంటే రెండు రోజులకు ఓ సారి వచ్చి గంటలోపు పని కానిచ్చేసే వారూ బోలెడు మంది ఉన్నట్లు సమాచారం. ఒక్కో జవాబు పక్కన మార్కులేస్తే చివరకు లెక్క పెట్టాల్సి వస్తుందని, నిర్దాక్షిణ్యంగా జవాబుల పక్కన సున్నాలు వేస్తున్న వారు కూడా ఉన్నారంటే నమ్మాల్సిందే.

ప్రత్యేక దృష్టి పెడతాం

పరీక్షల నిర్వహణ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెడతాం. అర్హతలు పరిగణణలోకి తీసుకుని అసిస్టెంట్ ఎగ్జామినర్లను ఎంపిక చేస్తాం. విద్యార్థులకు అన్యాయం జరగనివ్వం. ప్రైవేట్ కళాశాలల్లో సైతం అర్హత గల బోధకులు ఉండేలా చర్యలు చేపతాం. ప్రస్తుతం లోపాలను అధిగమించే ప్రయత్నం చేస్తాం. మూల్యాంకనం పక్కాగా జరగాలి. ప్రశ్న పత్రం పూర్తిగా చదవాలి.

– ప్రొఫెసర్ జి.నాగేశ్వరరావు, ఇన్‌చార్జి వీసీ

పరిశీలన సంగతేంటి?

సాధారణంగా మూల్యాంకనంలో పదిమంది అసిస్టెంట్ ఎగ్జామినర్లకు ఒక చీఫ్ ఎగ్జామినర్ ఉంటారు. ఈయన 40 జవాబు పత్రాలకు 4 పరిశీలించాలి. అయితే ర్యాండమ్‌గా పరిశీలన జరగటం లేదు. అసిస్టెంట్ ఎగ్జామినర్లు ఇస్తున్న జవాబు పత్రాలు మాత్రమే పరిశీలిస్తున్నారు. మరో పక్క ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్థులకు కోడ్‌లు ఇచ్చి ఈ జవాబు పత్రాలను బండ గుర్తుల ఆధారంగా కొందరు అధ్యాపకులు సేకరించి వారికి మార్కులు ఎక్కువ వేస్తున్నారు. ఇలా అడుగు అడుగునా లోపాలు కనిపిస్తున్నాయి.

సమస్యలే సమస్యలు..

వర్సిటీలో పరీక్షల నిర్వహణ సిబ్బంది తక్కువగా ఉండడం, వర్క్ లోడ్ పెరుగుతుండడం, ఫలితాలు వేగంగా ఇవ్వాలన్న తాపత్రయంలో యూనివర్సిటీ అధికారులు మిగతా విషయాలపై దృష్టి పెట్టడం లేదు. కళాశాలల్లో పాఠాలు చెప్పకుండా దూవిద్యలో పీజీ చేసిన వారికి సైతం అధికారులు పేపర్లు దిద్దడానికి అనుమతినిస్తున్నారు. కనీసం మూడేళ్ల అనుభవం, నెట్, స్లెట్ వంటి అర్హతలు ఉన్న వారు, ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న వారికి ప్రాధాన్యతనిస్తే ఈ సమస్య ఉండదు. డిగ్రీలో గత విద్యా సంవత్సరంలో 10,031 మంది పరీక్ష రాయగా, 4655 మంది ఉత్తీర్ణత సాధించారు. చాలా మంది తమపై నమ్మకంతో రీ వాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోగా ఈ విషయాలు బయటపడుతున్నాయి.

మట్టి సేకరణ పనులకు వర్షం బ్రేక్

హిరమండలం: వంశధార రిజర్వాయర్ గట్టు నిర్మాణానికి చేస్తున్న మట్టి సేకరణ పనులకు వర్షం అంతరాయం కలిగించింది. భారీ పోలీసు బలగాల మధ్య పొలాల గట్లు చదును చేయడం, నాట్లు తొలగించడం వంటి పనులను ఆదివారం వర్షం కారణంగా నిలిపివేశారు. స్పిల్ వే పనులు చేపట్టాల్సి ఉన్నా పనులు నత్తనడకన సాగుతున్నాయి. గార్లపాడు రహదారి వద్ద గట్టు పనులు సాగుతున్నాయి. ఈ పనులు పోలీసు బలగాల మధ్య చేపడుతున్నారు. ఇంకా మట్టి అవసరమైతే మిగిలిన గ్రామాల్లో కూడా పంటలు తొలగించి మట్టి సేకరించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. గ్రామాల్లో పోలీసు బలగాలను కూడా ఆదివారం తగ్గించారు. నంద్యాల ఎన్నికల సందర్భంగా పోలీసు బలగాలు కొంత తగ్గుముఖం పట్టాయి.


వర్షం కారణంగా నత్తనడకన సాగుతున్న హెడ్ రెగ్యులేటర్ పనులు

ర్యాగింగ్‌పై ఇంటెలిజెన్స్ ఆరా

▶మొదటిపేజీ తరువాయి

అధికారులు అందుబాటులో లేకపోవడంతో వారి పేర్లను వెల్లడించలేదు. మూడో ఏడాది చదువుతున్న వారిలోనే ఎక్కువ మంది ర్యాగింగ్‌కు పాల్పడుతున్నట్లు భావిస్తున్నారు. మరో రెండు రోజుల్లో వారి పేర్లను కూడా బయటకు చెప్పే అవకాశం ఉంది.

రిమ్స్‌లో ర్యాగింగ్ ఆనవాళ్లు కనిపిస్తుండడంలో అధికారుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. బాధ్యతాయుత పోస్టుల్లో ఉన్న వారు కనీసం కళాశాలను సందర్శించిన దాఖలాలు కూడా లేవు. ఆదివారం సాక్షిలో వచ్చిన 'రిమ్స్‌లో ర్యాగింగ్ భూతం' అనే కథనంపై స్పందించి ఆదివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ నాయక్, ఆర్ఎంఓ డాక్టర్ బీసీహెచ్ అప్పలనాయుడు, వార్డెన్ వాసవీ భవానీలు వసతి గృహాల్లో తిష్ఠ వేశారు. అక్కడ విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అయితే సీనియర్ల హెచ్చరికలతో జూనియర్లు వివరాలు చెప్పేందుకు జంకుతున్నట్లు సమాచారం.

పర్యవేక్షణే లేదు

రిమ్స్‌లో నాలుగు వసతి గృహాలు ఉన్నాయి. వీటిలో రెండు హౌస్ సర్జన్లవి కాగా, మరో రెండు మెడికోలవి. వాటికి నలుగురు వార్డెన్లు ఉన్నారు. ప్రధాన విద్యార్థులు ఉండే వసతి గృహాల వద్దే ర్యాగింగ్ జరుగుతున్నట్లు సమాచారం. వార్డెన్లు నామమాత్రంగానే విధులు నిర్వహిస్తున్నారు తప్ప ఇంకేమీ పట్టించుకోవడం లేదని కొందరు విద్యార్థులు చెబుతున్నారు. రిమ్స్‌లో యువతులు ఎక్కువ మంది ఉన్నారు. ఈ ఏడాది కూడా మొదటి సంవత్సరంలో సుమారు 80 మంది చేరారు. వీరి వసతి గృహాలకు ఇద్దరు వార్డెన్లు ఉన్నారు. వారు సంతకాలు చేసి రావడం తప్ప విద్యార్థుల ఇక్కట్లు పట్టించుకోవడం లేదు. రాత్రి పూటే ఘటనలు జరుగుతున్నాయి. ఆ సమయంలో ఇక్కడ నిఘా అన్నదే ఉండడం లేదు.

ర్యాగింగ్ నియంత్రణ కమిటీ ఏదీ?

ప్రతి కళాశాలలో ర్యాగింగ్‌ను అరికట్టడానికి, ఆ వికృత చేష్టలకు పాల్పడుతున్న వారికి కౌన్సిలింగ్ ఇవ్వడానికి ఓ కమిటీ ఉంటుంది. ఆ కమిటీ ప్రధానంగా విద్యా సంవత్సరం ప్రారంభంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తుంది. ఈ కమిటీలో డైరెక్టర్, సూపరింటెండెంట్‌తో పాటు విద్యార్థులు కూడా ఉంటారు. కానీ రిమ్స్‌లో ఏడాదిగా ఈ కమిటీ నిద్రావస్థలో ఉంది. దీంతో సీనియర్ల ఆగడాలకు అంతులేకుండా పోతోంది.

విచారణ చేస్తాం

రిమ్స్ వసతి గృహాల (మహిళలు, పురుషులు) వద్ద ర్యాగింగ్ ఆరోపణలపై విచారణ చేస్తాం. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటాం. ఇక నుంచి రాత్రి పూట కూడా పర్యవేక్షణ చేస్తాం. ర్యాగింగ్‌కు పాల్పడితే కఠినంగా చర్యలు ఉంటాయి.

– డాక్టర్ కె.సునీల్‌నాయక్, సూపరింటెండెంట్, రిమ్స్ ఆస్పత్రి

నిస్సహాయ స్థితిలో నిర్వాసితులు

- వెంటాడుతున్న కేసుల భయం
- నిర్వాసిత గ్రామాలకు వెళ్లేందుకు భయపడుతున్న బంధువులు
- డ్రోన్ కెమెరాలతో మరింత ఆందోళన

కొత్తూరు: వంశధార ప్రాజెక్టు నిర్వాసిత గ్రామాల ప్రజలు నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. కనీసం చుట్టపు చూపునకు కూడా నోచుకోలేని దయనీయ స్థితిలో బతుకు వెళ్లదీస్తున్నారు. రిజర్వాయర్ ముంపు గ్రామాలైన పాడలి, దుగుపురం, తులగాం, గార్లపాడుల చుట్టూ భారీగా పోలీసు బలగాలను మోహరించడంతో అక్కడికి వెళ్లేందుకు బంధువులు సైతం వెనకడుగు వేస్తున్నారు. శుభకార్యాలకు ఆహ్వానం అందించేందుకు వెళ్దామన్నా ఎక్కడ తమపై కేసులు బనాయిస్తారోనన్న ఆందోళనతో నిర్వాసిత గ్రామాల ముఖమే చూడటం లేదు.



కొత్తూరు మండలం ఇరపాడు నిర్వాసిత గ్రామం

తారస్థాయికి వివాదం..

తమ పంట పొలాలు నాశనం చేయవద్దంటూ యంత్రాలతో పొలాల్లోకి వచ్చిన వారిని నిర్వాసితులు వేడుకుంటున్న తరుణంలో ఈ నెల 15న పోలీసులకు గ్రామస్తులకు మధ్య చెలరేగిన వివాదం తారస్థాయికి చేరింది. పాడలి, దుగ్గపురం, తులగాం, గార్లపాడు గ్రామాలకు చెందిన పలువురిపై హత్యాయత్నం, ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేయడంతోపాటు పలు తీవ్రమైన సెక్షన్లతో 64 మందిపై హిరమండలం పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో ఇప్పటికే 28 మందిని అరెస్టు చేశారు. అంతేకాకుండా భవిష్యత్‌లో ప్రాజెక్టు పనులు అడ్డు తగలకుండా ఉండేందుకు ప్రభుత్వం వేలాది మంది పోలీస్ బలగాలను మోహరించింది. గ్రామాల్లో నిర్వాసితులు కదలికలు గమనించేందుకు పోలీసులు డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేశారు. గ్రామాల మీదుగా డ్రోన్ కెమెరాలు చక్కర్లు కొడతుండటంతో నిర్వాసితులు మరింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్తూరు మండలంలోని కొత్తూరు, కుంటిభద్ర, మెట్టూరు, గురండి, మదనాపురం గ్రామాలకు చెందిన వారితో సమీప గ్రామాల వారికి బంధుత్వాలు ఉన్నాయి. ఆపదలో ఉన్న పాడలి, తులగాం, దుగుపురం, గార్లపాడు నిర్వాసిత గ్రామాల్లో ఉన్న వారిని పరామర్శించేందుకు వెళ్తే ఏం జరుగుతుందోనని బంధువులు భయపడుతున్నారు. ఇంటి యజమాని జైలులో ఉండగా పిల్లలతో భార్య ఇంటి వద్ద బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న కుటుంబాలను పరామర్శించడానికి వెళ్లిన వారిపైనా కేసులు నమోదు చేస్తారన్న ప్రచారం సాగుతోంది. దీనికితోడు ఈ నెల 15న జరిగిన సంఘటనకు

భయపెడుతున్న డ్రోన్‌లు

సంబంధించి మరికొంత మందిని అరెస్టు చేయాల్సి ఉన్నందున వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ తరుణంలో గ్రామాలకు కొత్తగా వచ్చిన వారి వివరాలు పోలీసులు సేకరిస్తున్నట్లు సమాచారం. కొత్తూరు, హిరమండలం, ఎల్ఎన్‌పేట మండలాల్లో 22 ముంపు గ్రామాలు ఉన్నాయి. ప్రత్యేకరించి పాడలి, దుగుపురం, తులాం, గార్లపాడు గ్రామాలు ఖాళీ చేయాలని ప్రభుత్వం దృష్టి సారించడంతో ఈ రాద్ధాంతం జరిగింది. ఈ సంఘటనను మిగిలిన ముంపు గ్రామాల ప్రజలు కూడా నిశితంగా పరిశీలిస్తున్నారు. తమకు కూడా ఈ పరిస్థితి తప్పదేమోనని ఆందోళన చెందుతున్నారు. వంశధార ప్రాజెక్టును జాతికి అంకితం చేయాలన్న భావనే తప్ప నిర్వాసితుల గోడు పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఇదో రకం దందా

- లారీల్లో డీజిల్ తొలగించి కిరోసిన్ నింపుతున్న వైనం
- పర్యావరణానికి తీరని ముప్పు
- లారీ యజమానులను మోసగిస్తున్న పలువురు డ్రైవర్లు



లారీ ట్యాంకు నుంచి డీజిల్ తీస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: కొందరు లారీ డ్రైవర్లు సరికొత్త దందాకు తెరతీశారు. పర్యావరణానికి తూట్లు పొడుస్తూ డీజిల్ స్థానంలో కిరోసిన్ నింపుతూ అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నారు. 16వ నంబరు జాతీయ రహదారిలో చిలకపాలేం నుంచి అల్లినగరం మధ్య అక్రమ వ్యాపారం సాగుతోంది. లారీల నుంచి డీజిల్ తీసి ట్యాంకుల్లో కిరోసిన్ నింపుతారు. అక్రమ వ్యాపారం చేసేవారు డ్రైవర్లకు మార్జిన్ డబ్బులు ఇస్తారు. ఇలా బయటకు తీసిన డీజిల్, పెట్రోల్‌ను బాటిళ్లలో నింపి బహిరంగ విక్రయాలు చేపడుతున్నారు.

ఈ విధంగా చేయడం వల్ల వాహనాల ఇంజిన్ త్వరితగతిన చెడిపోవడంతో విపరీతమైన కాలుష్యం వెలువడుతుంది. రణస్థలం నుంచి నవభారత్ వరకు పెట్రోల్ బంకుల కొరత ఉంది. ఈ ప్రాంతంలో అత్యవసర సమయాల్లో బాటిల్స్ ద్వారా కల్తీ పెట్రోల్, డీజిల్‌ను విక్రయిస్తుంటారు. ఇరత రాష్ట్రాల లారీల సిబ్బంది ఎక్కువగా ఈ రకం దందా సాగిస్తున్నట్లు సమాచారం.

వివాహిత అదృశ్యం

నరసన్నపేట : కోటబొమ్మాళి మండలం ఎత్తురాళ్లపాడుకు చెందిన హనుమంతు సుజాత వారం రోజులుగా కనిపించడం లేదని ఆమె సోదరుడు మామిడి రామారావు నరసన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుజాతకు ఆమె భర్తతో కొంతకాలంగా కోర్టులో వివాదం నడుస్తోంది. ఈమె ఈ నెల 11న నరసన్నపేట కోర్టుకు వాయిదాకు వచ్చారు. ఈ సందర్భంగా భర్త వేణుగోపాలరావు ఆమెను బెదిరించారు. అనంతరం స్థానిక నక్కవీదిలో ఉన్న తన సోదరి ఇంటికి సుజాత వెళ్లి రెండు రోజులు అక్కడే ఉన్నారు. 14న ఇంటికి వెళ్తానని చెప్పి వచ్చిన సుజాత తర్వాత జాడ లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై ఏఎస్‌ఐ రమేష్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలో కూరుకుపోయిన బస్సు

గార: బందరువానిపేట నుంచి శ్రీకాకుళం వస్తున్న ఆర్టీసీ బస్సు పోర్టు కళింగపట్నం పంచాయతీలో కాలువలోకి దూసుకెళ్లింది. ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటనలో ప్రయాణికులు ఎవరికీ గాయాలు కాలేదు. కాలువపై పలకలు పూర్తిగా విరిగిపోయి బస్సు ముందు చక్రం కూరుకుపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. వెంటనే ప్రయాణికులను కిందకు దించి వేరే బస్సులో గమ్యస్థానాలకు పంపించారు.



కాలువలో కూరుకుపోయిన ఆర్టీసీ బస్సు

పాముకాటుకు మహిళ మృతి

పోలాకి: మండల కేంద్రం పోలాకి పంచాయతీ గంటపేట గ్రామానికి చెందిన కల్లి చెవిటమ్మ (54) ఆదివారం పాముకాటుకు గురై మృతి చెందింది. ఇంట్లో బట్టలు సర్దుకుంటున్న సమయంలో పాముకాటు వేసిందని, వెంటనే పక్కన ఉన్న పీహెచ్‌సీకి తరలించినా ఫలితం లేకపోయిందని కుటుంబ సభ్యులు తెలిపారు. చికిత్స పొందుతుండగానే చెవిటమ్మ మృతి చెందిందని చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసన్నపేట సీహెచ్‌సీకి తరలించారు.

నలుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

శ్రీకాకుళం సిటీ: నగరంలోని మంగువారితోటలో ఆదివారం మధ్యాహ్నం ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఒకటో పట్టణ పోలీసులు దాడులు నిర్వహించారు. మంగువారితోట, హైతినగరానికి చెందిన నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.11,190 నగదు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఈ చిన్నంనాయుడు తెలిపారు.

వెలుగుచూసిన ఆన్‌లైన్ మోసం

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం మున్సిపాలిటీలోని రత్తకన్న గ్రామానికి గొర్లె త్రినాథ్ బ్యాంకు ఖాతా నుంచి రూ.52,300ను అపరిచిత వ్యక్తులు కాజేశారు. ఆదివారం 7549164472, 7022333208 నంబర్ల నుంచి త్రినాథ్‌కు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేశారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని, ఏటీఎం, పిన్ వివరాలు చెబితే అకౌంట్‌కు అనుసంధానం చేస్తామని చెప్పడంతో త్రినాథ్ చెప్పారు. అలా చెప్పిన కాసేపటికే రూ.52300 డ్రా చేసినట్లు సెల్‌ఫోన్‌కు మెసేజ్ రావడంతో మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు బ్యాంకు అధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశాడు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు



తీవ్రంగా గాయపడిన కేదారిని బరంపురం తరలిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం: పట్టణంలోని సిద్ధభైరవి గ్యాస్ ఏజెన్సీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. బోర్డర్ ఏఎస్‌పేట వద్ద హోటల్ నడుపుత్ను ఎస్.కేదారి ఆదివారం ఉదయం కాయగూరలు కొనుగోలు చేసి తిరిగి తన బైక్‌పై వస్తుండగా ఎదురుగా ప్రయాణికులతో వస్తున్న ఆటో ఢీకొట్టింది. ఈ ఘటనలో కేదారితో పాటు ఇచ్ఛాపురం నుంచి బైక్‌పై వస్తున్న కృష్ణ కిందపడ్డాడు. కేదారికి కుడిచేయి విరిగి తలకు తీవ్రగాయాలవగా, కృష్ణకు నడుము వద్ద గాయమైంది.

ఆటో డ్రైవర్ చిన్నపాటి గాయాలతో బయటపడ్డాడు. వెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రులను 108 వాహనంలో ఇచ్ఛాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేదారి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం బరంపురం ఎంకేసీజీకి తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

రణస్థలం: మండలంలోని నారువ పంచాయతీ దొనిపేట సముద్ర తీరానికి గుర్తు తెలియని మృతదేహం కొట్టుకువచ్చిందని జె.ఆర్.పురం పోలీస్‌స్టేషన్ ఇన్‌చార్జి కె.హేమసుందర్ తెలిపారు. 28 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు ఉంటుందని పేర్కొన్నారు. నలుపు శరీరం, నీలిరంగు ప్యాంట్, పొడవాటి జుత్తుతో ఉన్నట్లు తెలిపారు.



ఒడ్డుకు కొట్టుకు వచ్చిన మృతదేహం

మహిళ ఆత్మహత్యాయత్నం

నందిగాం: మండలంలోని మొండ్రాయివలస గ్రామానికి చెందిన నడుపూరు సుజాత(35) ఆదివారం చీమల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వెంటనే స్పందించిన భర్త ధర్మారావు గ్రామస్తుల సహకారంతో 108 అంబులెన్సులో టెక్కలి ప్రాంతీయ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ విషయమై బాధితురాలు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. తన కుమార్తెను గ్రామానికి చెందిన సీపాన సురేంద్ర కొంతకాలంగా ప్రేమిస్తున్నాడని, పెళ్లి కూడా చేసుకుంటానని చెప్పాడని తెలిపారు. పదో తరగతి తర్వాత ఇంటర్‌లో కూడా చేర్పించాడని పేర్కొన్నారు. అయితే తన కుమార్తె మరొకరితో తిరుగుతోందనే అనుమానంతో ప్రచారం చేస్తున్నాడని, విస్కీ తాగించి చేయరాని పనులు చేసి వీడియో తీసి నెట్లో పెడతానని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. కుమార్తె పట్ల ఈ వేధింపులు తాళలేకే తాను ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు తల్లి వాపోయింది. ఈ విషయమై విచారణ చేపడతామని నందిగాం ఎస్‌ఐ వి.సత్యనారాయణ తెలిపారు.

శ్రీకాకుళం | సోమవారం | ఆగస్టు | 21 | 2017 సాక్షి

భవిష్యం

మేషం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటుంది. దేవాలయదర్శనాలు.

వృషభం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. నూతన పరిచయాలు. అందరిలోనూ గుర్తింపు. యత్నకార్యసిద్ధి. పరపతి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు. కొత్త బాధ్యతలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్య సూచనలు. ఆస్తి వివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.



కర్కాటకం: నూతన ఉద్యోగ ప్రాప్తి. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. మీ సేవలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

సింహం: ప్రయాణాలలో ఆటంకాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. సోదరులతో భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఇబ్బందులు. అప్పులు చేయాల్సివస్తుంది.

కన్య: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. వ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహవంతంగా ఉంటుంది. దేవాలయ దర్శనాలు.

తుల: ఇంటిలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. హోదాలలో ఉన్న వారితో పరిచయాలు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

వృశ్చికం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో అవాంతరాలు. విలువైన వస్తువులు జాగ్రత్త. కష్టానికి తగ్గ ఫలితం ఉండదు. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు.

ధనుస్సు: కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. బంధువులతో అకారణ వైరం. ఆరోగ్య, కుటుంబసమస్యలు. భూవివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

మకరం: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి శుభవర్తమానాలు. అదనపు రాబడి ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కార్యజయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పాత స్నేహితులను కలుసుకుంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం.

మీనం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. కాంట్రాక్టులు చేజారతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తప్పవు.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

దేవాలయాల నిర్వాహకులు:

- కూన పులి సూర్యనారాయణమూర్తి– మల్లిఖార్జున స్వామి దేవాలయం, పొందూరు: సెల్: 08941242934
- గన్నవరపు నాగేశ్వర శర్మ–కంచి కామాక్షి దేవాలయం, పొందూరు: సెల్: 9849442184
- కూనపులి విశ్వేశ్వర శర్మ– షిరిడిసాయి ఆలయం, పొందూరు: సెల్: 8106818284
- పొందూరు శ్రీనివాసాచార్యులు– వెంకటేశ్వర స్వామి ఆలయం, పొందూరు: సెల్: 9676814842
- సంగీతం మాస్టారు: రమణ: 9618805616
- బెహర శివప్రసాద్– యోగా మాస్టారు, పొందూరు: సెల్: 8332858419.


సంగీత, నృత్యాల కోసం..

- రఘుపాత్రుని శ్రీకాంత్, శివశ్రీ నృత్య కళా నికేతన్, డీసీసీబీ కాలనీ, శ్రీకాకుళం: :9440550330;
- ఎన్.పి.కవిత, శ్రీసత్యసాయి నృత్య కళానికేతన్, శాంతినగర్ కాలనీ,శ్రీకాకుళం: 9951543434;
- కె.శివకుమార్, శ్రీశివసాయి నృత్య కళానికేతన్, శ్రీకాకుళం: 9949861615;
- టి.నీరజ, అభినయ నృత్య నికేతన్, నక్కవీధి, శ్రీకాకుళం: 9705537328
- సుసరాపు లక్ష్మీగణపతి శర్మ, శ్రీరాజరాజేశ్వరీ సంగీతం పీఠం, కత్తెర వీధి, శ్రీకాకుళం: 9440513579



- సీహెచ్ వేంకటరావు, వీఆర్ఇన్స్టిట్యూట్, కీబోర్డు, గిటార్, వోకల్ శిక్షణకుడు, పాండు రంగ వీధి, శ్రీకాకుళం: 390611285
- కీర్తిప్రియ :కూచిపూడి నృత్యాలయం. బండివీది. నరసన్నపేట 8886114849
- కేదారినాద్ : యోగా శిక్షకులు నడగాం, 9848619985
- కింజరాపు రామారావు, స్వామివివేకానందా ద్యాన యోగా కేంద్రం నరసన్నపేట 9949610210
- పొన్నాన శ్రీరాములనాయుడు శారదా సంగీత అకాడమీ భవానీపురం : 9553325636

ఆలయాలు:



- అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయం ఈవో: 9491000709
- శ్రీఉమారుద్రకోటేశ్వరస్వామి దేవాలయం అర్చకుడు: 9440873834
- నారాయణ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అర్చకుడు: 9490904111
- పాలకొండ కోటదుర్గమ్మ ఆలయం ఈఓ, 77994 99906

తిరుమల సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ

ఆదిత్యుని సమాచారం



● అరసవల్లి శ్రీ సూర్యనారాయణస్వామికి సోమవారం తెల్లవారు జామున 4 గంటలకు మేలుకొలుపు, సుప్రభాత సేవ అనంతరం ఉషఃకాలార్చన, ప్రత్యేక పూజలు. ● 6 గంటల నుంచి భక్తులు సర్వదర్శనం, నిత్యప్రసాద పంపిణీ. ● 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సూర్యనమస్కారాల సేవ. ● స్వామి క్షేత్రపాలకులైన భువనేశ్వరి సహిత రామలింగేశ్వరస్వామికి ఏక వార రుద్రాభిషేకాలు. ● మధ్యాహ్నం12 గంటల నుంచి నిత్య అన్నదానం. ● 2:30 నుంచి ఒంటి గంట వరకు మహానివేదన సేవ, మహారాజభోగం. ● నవగ్రహ మండపంలో నవగ్రహాలకు నిత్య అర్చనలతో పాటు చంద్రునికి అర్చనలు, అభిషేకాలు. ● సాయంత్రం ఆరు గంటలకు మంత్రపుష్పం, మంగళహారతి. ● రాత్రి 7:30 గంటలకు ఏకాంత సేవ.● 8 గంటలకు పవళింపు సేవ.

శ్రీముఖలింగం సమాచారం



జలుమూరు: శ్రీముఖలింగేశ్వరునికి అష్టతీర్థ రాజమహాయోగం సందర్భంగా సోమవారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాతసేవ, అనంతరం లోక కల్యాణార్థం ఆలయ ధర్మకర్త పర్లాఖిముండి రాజావారి పేరిట ఏకవారాభిషేకం. ● సోమతీర్థంలో పుణ్యస్నానాలు ప్రారంభం ● సోమేశ్వరస్వామి దర్శనం ● 12.30 గంటలకు రాజావారి అన్నభోగం. ● ఒంటిగంట నుంచి రెండు వరకూ కవాటు బంధనం. ● 2 గంటల నుంచి సర్వదర్శనాలు ● గ్రహణం సందర్భంగా సాయంత్రం 3.30 గంటలకు మూసివేత

సింహాచలం సమాచారం



● ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ఆరాధన ● ఉదయం 7 నుంచి దర్శనాలుప్రారంభం ● ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం(దర్శనాలు నిలుపుదల) ● మధ్యాహ్నం 12.15 నుంచి 2.30 వరకు దర్శనాలు ● మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు విరామం● మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 వరకు దర్శనాలు ● రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన ● రాత్రి 8.30 నుంచి 9 వరకు దర్శనాలు **గమనిక :** రోజూ ఉదయం సుప్రభాత సేవలో పాల్గొనే భక్తులు రూ.100 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. ఉదయం, రాత్రి జరిగే ఆరాధన సేవల్లో పాల్గొనే భక్తులు రూ.200 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. అంతరాలయంలో అష్టోత్తర పూజలో రూ.200 టికెట్ (కపుల్) తీసుకుని పాల్గొనవచ్చు. ప్రతి గురువారం జరిగే స్వర్ణపుష్పార్చనకు భక్తులు రూ. 1,116 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు.

శ్రీకూర్మం సమాచారం



● ఉదయం 6గంటలకు సుప్రభాతసేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం. ● మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం. ● రాత్రి 7గంటలకు నిత్యతిరువారాధన, మంగళాశాసనం ● రాత్రి 8 గంటలకు పవళింపుసేవ

బులియన్



విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	29,990–00
బంగారం(22సి. 10గ్రా.)	27,590–00
వెండి (కిలో)	40,500–00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)

విశాఖపట్నం	రూ. 362.00
విజయనగరం	రూ. 366.00
శ్రీకాకుళం	రూ. 366.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
₹ 90	₹135	₹ 155

శ్రీకాకుళం వాతావరణం

గరిష్టం	కనిష్టం
30.5°	26.0°



నేడు : ఉదయం వేడిగా ఉంటుంది. వర్షం పడుతుంది. గాలులు వీస్తాయి. మధ్యాహ్నం పొడిగా, సాయంత్రం నిర్మలంగా ఉంటుంది. గరిష్టం 31 డి. కనిష్టం: 25డి.



రేపు : ఉదయం వేడిగా ఉండవచ్చు. వర్షం పడవచ్చు. తేలికపాటి గాలులు వీయవచ్చు. సాయంత్రం నిర్మలం కావచ్చు. గరిష్టం: 29డి. కనిష్టం: 25డి.



బుధవారం: ఉదయం కొద్దిగా వేడిగా ఉండవచ్చు. వర్షం పడవచ్చు. మధ్యాహ్నం వేడిగా, సాయంత్రం నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం : 30డి. కనిష్టం : 26డి.

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	బతుకు చిత్రం
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	జనపథం
మ.12.00	ఫస్ట్ హాఫ్ ప్రైమ్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
సా.06.30	క్రైమ్ స్టోరీ
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజైన్ స్టోరీ


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సాగరసంగమం
ఉ.09.30 నాగ ప్రతిష్ఠ
మ.12.00 చిరునవ్వుతో
సా.06.00 వాసు
రా.09.00 మృగరాజు



మూవీస్ నౌ
ఉ.09.00 డెమాలిషన్ మ్యాన్
ఉ.11.15 సిటీ లైట్స్
మ.01.00 యాంట్-మ్యాన్
సా.06.20 మ్యాన్ ఆఫ్ స్టీల్
రా.11.50 సూపర్‌మ్యాన్ 2




హెచ్‌బీవో
ఉ.07.21 10.000 బి.సి.
ఉ.09.20 ద గాడ్‌ఫాదర్
మ.12.29 ద హ్యాంగోవర్-2
సా.04.15 ద డార్క్ నైట్ రైజెస్
రా.07.16 ఫైనల్ డెస్టినేషన్ 5



స్టార్ మూవీస్
ఉ.06.45 గాడ్జిల్లా
మ.01.17 లైఫ్ ఆఫ్ పై
సా.06.18 స్పైడర్ మ్యాన్ 2
రా.09.00 టామ్ యమ్ గూంగ్
రా.11.18 ఇండిపెండెన్స్‌డే



మా మూవీస్
ఉ.07.00 తీన్‌మార్
ఉ.09.00 మొదటి సినిమా
మ.12.00 అసాధ్యుడు
మ.03.00 కాయ్ రాజా కాయ్
సా.05.00 ఒక లైలాకోసం



జీ సినిమా
ఉ.04.45 బిన్ బులాయే బరాతి
ఉ.09.57 మైనే ప్యార్ కియా
మ.02.13 లింగా
సా.05.29 వీర్
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2

జలసిరి.. ప్రచారంతో సరి!



రైతుల పొలాల్లో నీటి పరీక్షలు చేస్తున్న జియాలజిస్టులు

- అమలుకాని పథకం
- బోర్లు తవ్వినా నిధులు విదల్చని సర్కారు
- సిఫారసులకే ప్రాధాన్యమిస్తున్న అధికారులు
- రైతన్నల ఎదురుచూపు

గార: వర్షాధార భూములకు, బీడు భూములకు భూగర్భ జలాలను అందించాలన్న లక్ష్యంతో ప్రవేశ పెట్టిన ఎన్టీఆర్ జలసిరి పథకం ప్రచారానికే పరిమిత మైంది. పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ కాకపోవడంతో రైతు లు నిరాశ చెందుతున్నారు. నిబంధనలు పేరుతో పథకం అమలుకు అడ్డంకిగా మారిన జియాలజిస్టుల తీరు వల్లే రైతులు ఈ పథకానికి దూరమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఇవీ నిబంధనలు..

2.5 ఎకరాల పొలం ఉన్న రైతులు ఈ పథకానికి అర్హులు. మొత్తం యూనిట్ విలువ రూ.1.2 లక్షలు కాగా ఎస్సీ, ఎస్టీలైతే 5 శాతం, బీసీలైతే 20 శాతం వాటా కింద చెల్లించాల్సి ఉంటుంది. జిల్లాలో కేంద్ర నిధుల నుంచి రెండు ఎకరాలు కలిగిన రైతులకు జలసిరి పథకం మంజూరు చేస్తూ కలెక్టరు ఉత్తర్వులిచ్చారు. ఉపాధి హామీ పథకంతో పాటు విద్యుత్ శాఖ, సంప్రదాయ ఇంధన వనరుల శాఖ సంయుక్తంగా ఈ పథకం గ్రౌండింగ్ భాగస్వామ్యులుగా వ్యవహరిస్తున్నాయి.



సొంతంగా బోర్లు తవ్వుకుంటున్న రైతులు

పరిశీలనకే పరిమితం..

గత మూడేళ్లలో నియోజకవర్గంలో గార మండలం నుంచి 149 మంది దరఖాస్తు చేసుకోగా 38 మందికి అనుమతులిచ్చారు. వీటిలో 24 మంది రైతులు సొంతం గా బోర్లు తీయించుకున్నారు. శ్రీకాకుళం రూరల్ మండ లానికి 193 దరఖాస్తులు అందగా 15 అనుమతులు రాగా ఐదు మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయి. రెండు మండలాల్లో పలువురు రైతులు వేలాది రూపాయల రైతు కంట్రిబ్యూషన్ ఫండ్ చెల్లించి నెలలు గడుస్తున్నా నిధులు విడుదల కాలేదు. దీంతో బోర్లు తవ్వకాలు జరిగినా ఇంతవరకు సోలార్ పంపుసెట్లు అమర్చలేదు. వీటికి నిధులు విడుదల కాకపోవడంతో జాప్యం జరుగు తోంది. సుమారు 15 నెలల కిందట దరఖాస్తు చేసుకోగా భూగర్భ జలవనరుల శాఖకు చెందిన జియాలజిస్టులు నీటి లభ్యత పరీక్షలకు ఎదురుచూస్తున్నాయి.

టీడీపీ నేతల మాటే చెల్లుబాటు..

దరఖాస్తు చేసుకున్న వారందరూ రైతులే అయినా టీడీ పీకి సహకరించని వారిపై నిబంధనల పేరుతో కక్ష కడు తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో దరఖాస్తు లు చేయటం తప్ప క్షేత్రస్థాయి సర్వేకు కూడా వెళ్లలేని పరిస్థితి నియోజకవర్గంలో నెలకొంది.

దృష్టి సారించాం



జలసిరి పథకం దరఖాస్తుల విషయాన్ని ఉన్నతాధికారులు నివేదించాం. ఇప్ప టికే అనుమతులున్న వాటిపై బోర్లు తవ్వించేందుకు దృష్టి సారించాం. డివిజన్లలో ఇప్పటికే అధికంగా బోర్లు తవ్వించాం. నిధు లు విడుదలైతే సోలార్ పంపుసెట్లు బిగిస్తాం.

–సీహెచ్ నారాయణరావు,
ఏపీడ, ఉపాధి హామీ పథకం

జ్ఞానసిద్ధి కారకుడు హయగ్రీవుడు



వక్తను సన్మానిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం సిటీ: జ్ఞానం, ఆనందం సిద్ధి కారకుడు హయ గ్రీవుడని వక్త, దైవజ్ఞ తెన్నేటి విక్రమశర్మ అన్నారు. ఆదివారం నగరంలోని ఉపనిష న్మందిరంలో హయ గ్రీవ అవతార వైభ వంపై ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. హయగ్రీవుని ఆవిర్భావం, అవతారతత్వాలను వివ రించారు. సత్వగుణంతో ప్రకాశించేస్వామి, విద్యలన్నింటికీ హయ గ్రీవుడే ఆధారమన్నారు. శ్రీహరి గురుస్వరూపమని, బ్రహ్మవిద్య తత్వ స్వరూపుడు హయగ్రీవుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప నిషన్మందిరం అధ్యక్షుడు గుమ్మా నగేష్, బి.కోమలరావు, బాబూరావు, నిష్టల నర్సింహమూర్తి, మందుల మోహనరావు, కె.వి.రమణారావు, బోయిన కృష్ణ, జి.శ్రీనుబాబు, సనపల నారాయ ణమూర్తి, బాబూరావు పాల్గొన్నారు. వినాయక చవితి(శుక్రవారం)సా యంత్రం వక్త భాస్కరభట్ల శ్రీరామ్మూర్తిచే శమంతకోపాఖ్యానం ఆధ్యాత్మిక ప్రవచనం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

22న చైనా వస్తువులకు వ్యతిరేకంగా ర్యాలీ

శ్రీకాకుళం సిటీ: చైనా వస్తువులను శాశ్వతంగా బహిష్కరించే ఉద్దేశం తో ఈ నెల 22న స్వదేశీ జాగరణ్‌మంచ్ ఆధ్వర్యంలో అన్ని కళాశాలల విద్యార్థులతో ఏడురోడ్ల జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సంస్థ కన్వీనర్ మజ్జి నర్సింహులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జి.తులసీరావు, ముఖ్య వక్తగా ఆర్ ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ (విజయనగరం) ఎన్.మధుకర్‌జీలు హాజరు కానున్నారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ముమ్మరంగా జియోట్యాగింగ్



జియోట్యాగింగ్ నిర్వహిస్తున్న కార్యదర్శి ప్రసాద్

గార: మండలంలోని పంచాయతీల్లో ప్రతి ఇల్లు, రోడ్డును జియో ట్యాగింగ్ చేసే ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. ఆదివారం కళింగ పట్నంలోని యాతవీధిలో జరుగుతున్న జియోట్యాగింగ్‌ను సర్పంచ్ పొట్నూరు కృష్ణమూర్తి పరిశీలించారు. యజమాని పేరు, ఆధార్ వంటి వివరాలను అప్‌లోడ్ చేస్తున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు.

అధ్వానంగా స్టేడియం రోడ్డు

శ్రీకాకుళం న్యూకాలనీ: నగరంలోని కోడిరామ్మూర్తి స్టేడియానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది. ఇటీవల కురిసిన వర్షాలతో గోతులు మరింత రెట్టింపయ్యాయి. దీంతో వాహనచోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారు లు స్పందించి రహదారి మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా మాసశివరాత్రి అభిషేకం



మహారుద్రాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీకాకుళం సిటీ: నగరంలోని నానుబాలవీధిలో విజయదుర్గా అమ్మవారి ఆలయంలో ఆదివారం మాసశివరాత్రి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు ఆరవెల్లి సూర్యనారాయణశర్మ, ఎ.ఫణికుమార్, ఎ.ప వన్‌కుమార్, దర్భముళ్ల కామేశ్వరశర్మల ఆధ్వ ర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహారుద్రాభి షేకాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. పంచామృ తాలతో స్వామికి అభిషేకించారు. కార్యక్రమం లో భక్తులు పాల్గొన్నారు.

ఉపనిషన్మందిరం అనుబంధ సంస్థగా ‘మహతి’



సమావేశంలో తీర్మానాన్ని ఆమోదిస్తున్న సభ్యులు

శ్రీకాకుళం సిటీ: ఉపనిషన్మందిరం అను బంధ సంస్థగా ‘మహతి’ పనిచేస్తుందని సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. నగరంలోని ఉపనిషన్మందిరంలో ఆదివారం గుమ్మా నగేష్ అధ్యక్షతన 63వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు భవిష్యత్ కార్యక్ర మాలపై చర్చించారు. పలు అంశాలను ఆమోదించారు. ధన్వంతరి స్థాపించిన మహతి ఉపనిషన్మందిరం అనుబంధ సంస్థగా పనిచేస్తూ ఏడాదిలో రెండు కార్య క్రమాలు ధన్వంతరి పేరుతో పండిత సత్కారం చేయడానికి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ధన్వంతరి కుటుంబసభ్యులు రూ.2 లక్షల విరాళాన్ని ఉపనిషన్మందిరం అభివృద్ధికి ఇచ్చారు. గత ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఈ ఏడాది మార్చి 31 వరకు జరిగిన కార్యక్రమాల నివేదికను అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు ఆమోదించారు. కార్యక్రమంలో కార్యదర్శి విశ్వనాథం కామేశ్వరరావు, చాగంటి బాపయ్య పంతులు, ఎన్ఎస్ఎన్ మూర్తి, ఎస్.కామరాజు, ఎస్.అప్పా రావు, మందుల మోహనరావు, డి.పాట్రిక్స్, బాబూరావు, బస్వా వెంకటరావు పాల్గొన్నారు.

సత్యసాయి ధర్మక్షేత్రంలో అన్నదానం

శ్రీకూర్మం(గార): కూర్మనాథాలయ సమీపంలోని సత్య సాయి ధర్మక్షేత్రంలో ఆదివారం 300 మంది భక్తులకు అన్న దానం చేశారు. ప్రతి ఆదివారం కూర్మనాథున్ని దర్శించుకు నేందుకు వచ్చిన దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అన్నదానం చేయడం ఆనవాయితీ. ఈ వారం జానకీరాం, శ్రీనివాసరావు సమకూర్చిన నిధులతో అన్నదానం నిర్వ హించినట్లు సంస్థ కన్వీనర్ అంధవరపు బాలకృష్ణమూర్తి తెలిపారు.

కలుపు మందుతోనే నివారణ

- అనవసర ఖర్చుల తగ్గుదల
- వ్యవసాయాధికారి మధుసూదనరావు

పాడి పంట

రేగిడి :

ప్రస్తుతం ఖరీఫ్‌కు వరి పొలాల్లో కలుపు ఉంటోంది. దీన్ని తీసేందుకు రైతులు కూలీలను పెట్టి అధిక మొత్తంలో ఖర్చు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో పంటలో కలుపును తొలగించేందుకు నామినీ గోల్డ్ కలుపు మందును పిచికారీ చేస్తే చాలని వ్యవసాయాధికారి ఎం మధుసూదనరావు సూచించారు.


పొలాల్లో కలుపును తీస్తున్న రైతులు

• రాయితీపై కలుపు మందు

కలుపును పూర్తిస్థాయిలో నివారించేందుకు రాయితీపై కలుపు మందును వ్యవసాయ శాఖ కార్యాలయం ద్వారా అందజేస్తున్నారు. 80 మిల్లీలీటర్ల ద్రావణాన్ని 50 శాతం రాయితీపై రూ. 250లకు రైతులకు విక్రయిస్తున్నారు. రైతులు మార్కెట్‌లో దొరుకుతున్న కలుపు మందులతో పిచికారీ చేస్తే పెద్దగా ప్రభావం చూపవు. వ్యవసాయాధికారులు సూచించిన కలుపు ముందునే పిచికారీ చేస్తే కలుపు నివారణతోపాటు పంట సస్యరక్షణ కూడా కాపాడేందుకు వీలుటుంది. నాట్లు వేసిన 20 నుంచి 30 రోజుల మధ్య ఈ ద్రావణాన్ని పంటలో పిచికారీ చేయాల్సి ఉంటుంది. కలుపు ముందు పిచికారీ చేసే సమయంలో పొలంలో నీరు తక్కువుగా ఉండేటట్లు చూసుకోవాలి.

• ఉల్లికోడు తెగులు

ప్రస్తుతం వర్షాలు సకాలంలో కురవకపోవడంతోపాటు తోటపల్లి, మడ్డువలస కాలువల ద్వారా ఛైలాండ్‌లకు నీరందక ఇప్పటికీ పలు గ్రామాల్లో రైతులు దమ్ములు చేస్తున్నారని వ్యవసాయాధికారి తెలిపారు. ఆలస్యంగా నాట్లు వేసే పంటకు ఉల్లికోడు తెగులు సోకే ప్రమాదం ఉందన్నారు. రైతులు ముందస్తుగానే ఉల్లికోడు తెగులు నివారణకు సంబంధించి మోనోక్రోటోపాస్ లీటరు నీటికి 1.6 మిల్లీలీటర్ల ద్రావణాన్ని కలిపి నాట్లు వేసిన అనంతరం పిచికారీ చేయాలని సూచించారు. లేదా నారుమడిలో కిలో గుళికలు జల్లి నాలుగు రోజుల తర్వాత నారుతీసి నాట్లు వేస్తే ఉల్లికోడు తెగులును నివారించవచ్చునన్నారు. ప్రస్తుతం ఖరీఫ్‌లో నాట్లు వేసేటప్పుడు దగ్గరగా నాటి కాలిబాటలను తప్పనిసరిగా తీయాలని సూచించారు. ఇటువంటి సస్యరక్షణ చర్యలు చేపడితే వరి పంట దిగుబడులు పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

సెమిస్టర్ విధానానికి ఓపెన్ యూనివర్సిటీ శ్రీకారం

ఇచ్ఛాపురం : 2017–18 విద్యా సంవత్సరానికి సెమిస్టర్ విధానాన్ని అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అమలు చేయనుందని స్టడీ సెంటర్ కో–ఆర్డినేటర్ ఎన్‌వీఎన్ రమణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ స్టడీ సెంటర్‌కు చెందిన అకడమిక్ కౌన్సిలర్లకు చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్(సీబీసీఎస్)పై పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు)లో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. గతంలో కన్నా ఈ ఏడాది డిగ్రీ ప్రథమ సంవత్సరంలోనే భిన్నంగా సబ్జెక్టుల ఎంపిక చేసుకోవాలని కో–ఆర్డినేటర్ సూచించారు. సెమిస్టర్ విధానం వల్ల విద్యార్థికి సిలబస్ భారం తగ్గుతుందన్నారు. ఏడాదికి కాకుండా ప్రతీ ఆర్నెళ్లకోసారి పరీక్షలకు హాజరవ్వడం వల్ల సిలబస్ పూర్తి చేసుకోవడంతోపాటు విద్యతోపాటు నైపుణ్యాభివృద్ధిపై లోతుగా అధ్యయనం చేసే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా డిగ్రీ, పీజీ, సర్టిఫికెట్ కోర్సుల్లో చేరబోయే విద్యార్థులు ఈ నెల 24వ తేదీలోపు ఎటువంటి అపరాధ రుసుమూ లేకుండా ప్రవేశాలు పొందవచ్చునని తెలిపారు.



అవగాహన కల్పిస్తున్న కో-ఆర్డినేటర్ రమణమూర్తి

సమాచారహక్కు చట్టం వజ్రాయుధం

మందస: ప్రభుత్వం ప్రజలకు కల్పిస్తున్న పదునైన ఆయుధమే సమాచార హక్కు చట్టమని, దీనిపై అవగాహన కలిగి ఉండాలని మానవ వనరుల అభివృద్ధి జిల్లా మేనేజర్ సిరిమంతి మోహనరావు సూచించారు. మండలంలోని హరిపురంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల్లో పని చేస్తున్న పబ్లిక్ ఇన్‌ఫర్మేషన్ అధికారులు, అసిస్టెంట్ పీఆర్వో, సంబంధిత సహాయకులకు సమాచార హక్కు చట్టంపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ నెల 22, 23 తేదీల్లో సంబంధిత అధికారులకు సమాచార హక్కు చట్టంపై శిక్షణ ఇవ్వనున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా మండలంలోని కుంటికోట సమీప గిరిజన శిక్షణ కేంద్రంలో శిక్షణ అందిస్తామన్నారు. రిటైర్డ్ పబ్లిక్ ఇన్‌ఫర్మేషన్ అధికారి సత్యకేశవరావు, ఎన్‌జీవో హెచ్ ఆర్‌డీ కేఎన్ స్వామి, ఐతం ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డీ విష్ణుమూర్తి, రిటైర్డ్ తహసీల్దారు ఏఆర్ రవీంద్రనాథ్‌ల ఆధ్వర్యంలో శిక్షణ ఉంటుందన్నారు.


జిల్లా మేనేజర్ మోహనరావు

నేటి నుంచి బీఎస్ఎన్ఎల్ మెగా మేళా

శ్రీకాకుళం అర్బన్: భారత సంచార నిగమ్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకూ మెగా మేళాను నిర్వహించనున్నట్లు ఆ సంస్థ డీజీఎం పీ మహేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఎస్ఎన్ఎల్‌లో నూతనంగా అందుబాటు ధరల్లో వచ్చిన మొబైల్, ల్యాండ్‌లైన్, బ్రాడ్ బ్యాండ్ ప్లాన్లను ప్రజలకు మరింత చేరువ చేయుటకు జిల్లాలోని అన్ని ముఖ్య కేంద్రాల్లో ఈ మేళాను నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత మొబైల్ స్మార్ట్‌సిమ్, మొబైల్ పోర్టబులిటీ, అతి తక్కువ ప్లాన్లతో ల్యాండ్‌లైన్, బ్రాడ్ బ్యాండ్ సేవలను పొందవచ్చని సూచించారు.

మడ్డువలస సాగునీరు నిలుపుదల

వంగర: మండల పరిధి మడ్డువలస కుడి ప్రధాన కాలువ ద్వారా సాగునీటి సరఫరా నిలిపివేసినట్లు జేఈ సతీష్‌కుమార్ ఆదివారం తెలిపారు. రేగిడి మండలం కోడిశ–ఏవీపురం గ్రామాల మధ్య ప్రధాన కాలువలో పడి ఇద్దరు యువకులు గల్లంతై మరణించడంతో నీటిని నిలుపుదల చేసినట్లు పేర్కొన్నారు. సోమవారం నుంచి యథాతథంగా కాలువ ద్వారా సాగునీటిని సరఫరా చేయనున్నామని వెల్లడించారు.

ఓబీసీ సాధనే లక్ష్యంగా శిష్టకరణాలు

- రాష్ట్ర అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు

కాశీబుగ్గ: దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో శిష్టకరణాలను బీసీలో చేర్చారని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఓబీసీలో చేర్చడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని శిష్టకర్ణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోలు మహంతి ఉమామహేశ్వరరావు తెలిపారు. పలాసలో ఆదివారం బీఈటీ పాఠశాల ఆవరణంలోని శిష్టకర్ణ కుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. విశాఖపట్నంలో వచ్చేనెల 18న ఓబీసీ లక్ష్య సాధనపై రాష్ట్ర ఓబీసీ, జేఏసీ ప్రతినిధులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిష్టకర్ణ అధ్యక్షుడు బలివాడ మల్లేష్, జిల్లా కార్యదర్శి సదాశివుని కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు డబ్బీరు భవానీశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి డబ్బీరు శ్రీనివాసరావు, సదాశివుని ప్రసాద్, నౌపడ రమణారావు, సదాశివుని హరిప్రభాకర్, సదాశివుని హరినారాయణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శిష్టకర్ణ రాష్ట్ర అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు

ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?

- కిడ్నీవ్యాధులపై ఉద్దానంలో హెల్త్ ఎమర్జన్సీ ప్రకటించాలి
- ప్రజా సంఘాల నేతలు డిమాండ్

మందస:

కిడ్నీ మహమ్మారి బారిన పడి వేల సంఖ్యలో ప్రజలు పిట్టల్లా రాలుతున్నా ప్రభుత్వాలు స్పందించకపోవడం దారుణమని ప్రజాసంఘాల నేతలు ధ్వజమెత్తారు. అఖిల భారత రైతు కూలీ సంఘం అధ్యక్షతన మందస మండలంలోని హరిపురంలో మార్పు గ్రంథాలయంలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధన సమితి కన్వీనర్ అన్నెపు జ్ఞానానందం, అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంకల మాధవరావు, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిస్క కృష్ణయ్య, డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోత ధర్మారావులు మాట్లాడుతూ ఉద్దానం కిడ్నీ బాధితులకు సంబంధించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేలు శివాజీ, అశోక్‌లపై ఉందన్నారు. కిడ్నీ మరణాలతో గ్రామాలు ఖాళీ అయ్యే పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిజనిర్ధారణ కమిటీ ఏర్పడి ఉద్దానంలోని 48 గ్రామాల్లో సర్వే చేశామన్నారు. బొరివంకలో కిడ్నీవ్యాధి వీధి ఏర్పడిందని, చమళ్లపుట్టుగలో అత్యధికంగా కిడ్నీరోగులున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు, రజకులు, సామంతులు ఈ వ్యాధితో ఎక్కువగా మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డయాలసిస్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు లేవని, నెఫ్రాలజీ వైద్యులను నియమించలేదని దుయ్యబట్టారు. కిడ్నీ వ్యాధి మూలాలపై పరిశోధన చేయాలని, సోంపేట ప్రాంతంలో రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, డయాలసిస్ చేసుకునే వారికే కాకుండా వ్యాధిగ్రస్తులందరికీ పింఛన్లు, మందులు అందజేయాలని డిమాండ్ చేశారు. మరణించిన కుటుంబాలకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.15వేల పింఛను అందివ్వాలని కోరారు. ఉద్దానంలో కిడ్నీ వ్యాధులపై హెల్త్ ఎమర్జన్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రూ.2 వేల కోట్ల ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. సమావేశంలో పీడీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, పీడీఎం జిల్లా అధ్యక్షుడు ఎస్.వీరాస్వామి, అమరుల బంధుమిత్రుల సంఘం ఉత్తరాంధ్ర కన్వీనర్ జె.కోదండం, ప్రజా కళామండలి జిల్లా అధ్యక్షుడు కె.నీలకంఠం, ఏపీసీఎల్‌సీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉగ్రపెల్లి సోమనాథం, పీడీఎస్‌యు రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎం.వినోద్, అరుణోదయ జిల్లా కార్యదర్శి కె.సోమేశ్వరరావు, పీఓఎల్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.సోమేశ్వరరావు, ఐఎఫ్‌టీయు జిల్లా కార్యదర్శి జుత్తు వీరాస్వామి, ఉద్దానం రైతాంగ కమిటీ కో–కన్వీనర్ నల్ల హడ్డి, టెక్కలి డివిజన్ రైతాంగ పోరాట కమిటీ అధ్యక్షుడు దాసరి శ్రీరాములు, ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు డి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధన సమితి కన్వీనర్ అన్నెపు జ్ఞానానందం

మహారాజా మార్కెట్ విక్రయానికి సన్నాహాలు


వ్యాపారులతో మాట్లాడుతున్న విజయనగరం రాజ కుటుంబీకులు

పొందూరు: పొందూరులోని మహారాజా మార్కెట్‌ను హక్కుదారులైన విజయనగరం రాజ కుటుంబీకులు ఆదివారం సందర్శించారు. ఎకరా 70 సెంట్ల మేర మార్కెట్ విస్తీర్ణం ఉన్నట్లు గుర్తించారు. మార్కెట్‌లో అనుమతులు లేకుండా దుకాణాలు నిర్మిస్తున్నారని ఫిర్యాదు అందటంతో పరిశీలన చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో మార్కెట్‌ను త్వరలోనే విక్రయించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. దీంతో అక్రమంగా దుకాణాలు నిర్మించుకున్నవారు లబోదిబోమంటున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక ఆందోళన చెందుతున్నారు.

ఆమె అధ్యాయం ముగిసిపోయింది

- ‘జీవకారుణ్యం’లో కన్నుమూసిన విజయనగరం వాసి


కొమ్మూరి నాగమ్మ

రాజానగరం: జీవిత చరమాంకంలో ప్రేమను పంచాల్సిన బంధువులు నిర్దాక్షిణ్యంగా రోడ్డున పడేస్తే జీవకారుణ్యం ఒడికి చేరిన ఓ వృద్ధురాలు మూడు వారాలు కూడా అక్కడ వారి సేవలు అందుకోకుండా తనువు చాలించింది. సుమారు 80 ఏళ్ల దాటిన కొమ్మూరి నాగమ్మ చేత శరీరంలో ఓపిక ఉన్నత కాలం సేవలు చేయించుకున్న బంధువులు ఆమె అనారోగ్యానికి గురికావడంతో చికిత్స చేయిస్తానని చెప్పి విజయనగరం జిల్లా, చీపురుపల్లి మండలం, కర్లం గ్రామం నుంచి తీసుకువచ్చి రాజానగరంలోని సాయిబాబా మందిరం వద్ద పంచవటి పక్కన వదిలేసి పోయిన సంగతి విదితమే. నాలుగు రోజుల పాటు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ నరకయాతన పడుతున్న ఆమెను సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు వైఎస్సార్‌సీపీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి సహకారంతో ఈనెల 4న రాజమహేంద్రవరంలోని జీవకారుణ్య సంఘానికి చేర్చారు. 16 రోజులపాటు అక్కడ తనలాగే మరెందరో ఆశ్రయం పొందుతున్న వృద్ధులతో కలసి ఉన్న ఆమె ఆదివారం కన్ను మూసింది. జీవకారుణ్యం సంఘం ప్రతినిధుల ద్వారా విషయం తెలుసుకున్న రాజానగరం సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు అక్కడకు వెళ్లి ఆమెకు కన్నీటి వీడ్కోలు పలికారు. ఆమె మృతదేహాన్ని కైలాసభూమికి తరలించారు.

మత్స్యకారులకు వనిత కార్డులపై అవగాహన


వనిత కార్డును అందజేస్తున్న డీసీటీఎం శ్రీనివాసరావు

గార: వనిత కార్డులతో ప్రయాణం సులభతరం అవుతుందని ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ కుప్పిలి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మండలంలోని బందరువానిపేటలో మత్స్యకారులకు వనిత కార్డులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.100 విలువచేసే వనిత కార్డు తీసుకున్నవారికి 10 శాతం రాయితీతో పాటు రూ.2 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నామన్నారు. కార్డుకు 2 ఏళ్ల కాలపరిమితి ఉంటుందని చెప్పారు. మత్స్యకారులు నిరంతరం ఆర్టీసీలో ప్రయాణిస్తున్నారని, అందరూ వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసరావు, ఎల్ఎస్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వాడ అణుపార్కుకు వ్యతిరేకంగా పోరాటం

రణస్థలం:


సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

కొవ్వాడ అణుపార్కుకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలను ఉద్ధృతం చేస్తామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కొవ్వాడ అణుపార్కు వ్యతిరేక కమిటీ ఉద్యమ నాయకులు డి.గోవిందరావు, పి.తేజేశ్వరరావు, సీహెచ్ అమ్మన్నాయుడు ఎన్.వి.రమణలు స్పష్టం చేశారు. రణస్థలంలోని సీఐటీయూ కార్యాలయంలో అణుపార్కు వ్యతిరేక ఉద్యమ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొవ్వాడ అణుపార్కుకు వ్యతిరేకంగా కరపత్రాల పంపిణీ, ఎగ్జిబిషన్ ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామని చెప్పారు. అమెరికాలో అణు విద్యుత్ ప్లాంట్ ప్రమాదమైనప్పుడు ఆంధ్రాకు ముప్పు వాటిల్లదా అని ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్రంలో 12 వేల మెగావాట్ల మిగులు విద్యుత్ ఉందని పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే కొవ్వాడ అణుపార్కును అడ్డుకుంటామని ఎన్నికల ముందు చెప్పిన చంద్రబాబు, కళా వెంకటరావులు ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కొవ్వాడలో అణుపార్కు నిర్మించి ఉత్తరాంధ్రను నాశనం చేయవద్దని వారు కోరారు.

ఆ నిధులు ఏమైనట్లు..!

- మూడు నెలలు కావస్తున్నా అందని డీఆర్‌పీల రెమ్యూనరేషన్
- ఒక్కొక్కరికి రూ.15 వేల మేర బకాయి
- రూ. 4.50 లక్షల మేర నిధులు గోల్‌మాల్

రాజాం :

జిల్లా రాజీవ్ విద్యామిషన్ ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చిన డీఆర్‌పీలకు మొండిచేయి మిగిలింది. ఏకంగా 30 మందికి బకాయిలు అందాల్సి ఉంది. వేసవి సెలవుల్లో సైతం ఎంతో కష్టపడి శిక్షణ పొంది, ఇక్కడకు వచ్చి మిగిలిన ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చిన డీఆర్‌పీలకు చివరకు ఎదురు చూపులే మిగిలాయి. మూడు నెలలుగా రెమ్యూనరేషన్ చెల్లింపులు జరుగకపోవడంతో డీఆర్‌పీలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందు జిల్లా నుంచి 30 మంది డీఆర్‌పీలుగా స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను విద్యాశాఖ ఎంపికచేసింది. రాజీవ్ విద్యామిషన్ ఆధ్వర్యంలో గణితం, సోషల్ స్టడీస్, సైన్సు సబ్జెక్టులకు సంబంధించి నూతన బోధన పద్ధతులు, సీసీఈ విధానాన్ని అమలు పరిచే అంశాలపై వీరంతా రాజమండ్రిలో పది రోజుల పాటు స్టేట్ రిసోర్సుపర్సన్ల వద్ద పలు సూత్రాలు నేర్చుకున్నారు. జిల్లాలోని మండలాలను జోన్ల వారీగా రూపొందించి ఈ ఏడాది మే –16 నుంచి జూన్ –11 వరకూ శిక్షణా కార్యక్రమాలు చేపట్టారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన గణితం, సోషల్‌స్టడీస్, సైన్సు బోధించే స్కూల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చారు. 30 మంది డీఆర్‌పీలు మూడు జట్లుగా ఏర్పడి 1800 మంది ఉపాధ్యాయులకు మెలకువలు నేర్పించారు. ఇందుకు గానూ ఒక్కో డీఆర్‌పీకి రోజుకు రూ.650ను జిల్లా రాజీవ్ విద్యామిషన్ చెల్లించాల్సి ఉంది. 20 రోజులకు సంబంధించి ఒక్కొక్కరికి రూ.15000, మొత్తం 30 మంది డీఆర్పీలకు రూ. 4.50 లక్షలు చెల్లించాల్సి ఉంది. వాస్తవంగా శిక్షణా సమయంలోనే వీరి ఖాతాలకు ఈ నిధులను నేరుగా జమచేయాలి. మూడునెలలు కావస్తున్న ఇంతవరకూ రెమ్యూనరేషన్ చెల్లించలేదు.


శిక్షణ ఇస్తున్న డీఆర్‌పీలు (ఫైల్‌ఫొటో)

వెంటనే చెల్లించాలి..



మాకు రావాల్సిన రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలి. ఇంతవరకూ చెల్లించకపోవడం తగదు. ఈ విషయమై పలువ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

– కె.కృష్ణంరాజు, *గణిత డీఆర్‌పీ, రాజాం.*

దీంతో జిల్లా వ్యాప్తంగా డీఆర్‌పీలు ఆందోళన చెందుతున్నారు. జిల్లా రాజీవ్ విద్యామిషన్ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి వచ్చిందని వాపోతున్నారు.

శిక్షణార్థులకు కూడా..

శిక్షణా సమయంలో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు కూడా రోజుకు రూ.45 చొప్పున చెల్లించాలి. మొత్తం 1800 మందికి రూ.81 వేలు చెల్లించాల్సి ఉంది. ఆయా మండలాల్లో శిక్షణ నిర్వహించిన ఎంఈఓలు ఈ మొత్తాన్ని ఉపాధ్యాయుల ఖాతాలకు జమచేయలేదు. వీటిపై కూడా ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతున్నాయి.

ఈ విషయంపై రాజీవ్ విద్యామిషన్ పీఓ ఎస్.త్రినాథ వద్ద ‘సాక్షి’ ప్రస్తావించగా డీఆర్‌పీలు రెమ్యూనరేషన్ విడుదల కాలేదని చెప్పారు. ఉన్నతాధికారులతో మాట్లాడి నిధులు విడుదలైన వెంటనే డీఆర్‌పీలకు చెల్లిస్తామని తెలిపారు.



జిల్లాలోని రైల్వే స్టేషన్లు.. నేతల మాటల గారడీకి నిదర్శనాలుగా నిలుస్తున్నాయి. అప్పటికా మాటలాడి తప్పించుకు తిరిగే నైజమున్న నేతల చేతలకు ఇక్కడి సమస్యలు సజీవ సాక్ష్యాలు. మోడల్ రైల్వే స్టేషన్‌గా మారుస్తామని, సమస్యలను పరిష్కరిస్తామని, స్టేషన్లను ఆధునికీకరిస్తామని చెప్పిన పలుకులు నీటి మూటలుగా మిగిలాయి. దశాబ్దాల తరబడి వేధిస్తున్న సమస్యలు ఇప్పటికీ జిల్లాలోని పలు స్టేషన్లను వెంటాడుతున్నాయి. కుర్చీల నుంచి పైకప్పుల వరకు, తాగునీరు నుంచి మరుగుదొడ్ల వరకు, ట్రాక్ నుంచి కౌంటర్ల వరకు ఎక్కడి సమస్యలు అక్కడే పదిలంగా ఉన్నాయి.

మాటలు మోడల్.. చేతలు డల్!

సమస్యల్లో ఏ1

కాశీబుగ్గ: శ్రీకాకుళం జిల్లాలో జిల్లా కేంద్రం తర్వాత అత్యధిక రద్దీ గల రైల్వే స్టేషన్ పలాస. ఏ 1 స్టేషన్‌గా ఆదాయ పరంగా ప్రథమస్థానంలో ఉన్నా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు.

పలాస రైల్వేస్టేషన్‌లో సమస్యలు..

తూర్పు తీర రైల్వే విభాగంలో(ఈస్టు కోస్టు) ఒడిశా రాష్ట్రం ఖుర్దా డివిజన్ పరిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం జిల్లా చివరి స్టేషన్‌గా ఉన్న పలాస రైల్వేస్టేషన్ అనేక సమస్యలతో సతమతమవుతోంది. తెలుగు రాష్ట్రంలో ఉన్నప్పటికీ పరిపాలన విభాగమంతా ఒడిశా రాష్ట్రంలో ఉండడంతో అధికారులు సవతి ప్రేమను చూపిస్తున్నారు. ఆదాయం పరంగా నెలకు రూ.కోటిలు వస్తున్నప్పటికీ రైల్వే ఉన్నతాధికారులు మాత్రం చూసీ చూడనట్టు విడిచిపెడుతున్నారు. ఈ ఆదాయంతో పాటుగా సరుకు రవాణాలో కూడా అధికంగానే ఆదాయం వస్తోంది. ఇక్కడి ప్రయాణీకుల రద్దీని, వచ్చిన ఆదాయం లెక్కించుకొని పలాస రైల్వేస్టేషన్‌ను ఎ1 రైల్వేస్టేషన్‌గా గుర్తించారు. కానీ ఆ స్థాయి రైల్వే స్టేషన్‌కు కల్పించాల్సిన సదుపాయాలు మాత్రం కల్పించలేదు.

ప్రధాన సమస్యలు

పలాస రైల్వేస్టేషన్ నిర్మాణ దశలో ఉన్నప్పుడు ఏర్పాటు చేసిన టిక్కెట్ కౌంటర్లకు, రైల్వే ప్లాట్‌ఫారాలకు అసలు సంబంధమే లేదు. వృద్ధులు,
లంటే స్టేషన్‌లో ఉన్న రెండు
ఎక్కి దిగాల్సిందే. చివరి
రైలుకు వెళ్లాలంటే తప్పనిసరి
వాల్సిన పరిస్థితి కనబడుతో
ఫారానికి 200 మీటర్లు దూర
లు ఇబ్బందులకు గురవుతున

ఆదాయం ఉన్నా..


పలాస రైల్వేస్టేషన్‌కు ప్రత్యే
ఉన్నప్పటికీ అధికారులు వి
విశాఖపట్నం నుంచి ఒడిశా
నుంచి ఆంధ్రాలో అడుగుపెట్
తెచ్చి పెట్టే స్టేషన్ పలాస. శ్రీ
అయిన శ్రీకాకుళం రోడ్డు కం
రైల్వేస్టేషన్ ముందంజలో ఉ
ప్రాంతాల్లో ఉన్న పర్లాఖిమిడి
గారబంద, చికిటి, ఆంధ్రా
కంచిలి, మందస, మెళియాపు
చిన్నస్థాయి పట్టణాలకు సం
సరుకు రవాణాకు, ప్రయాణ
లో ఉండే స్టేషన్ పలాస. కొ
డంతో ప్రజలకు సమస్యగా
ఆదాయానికి కూడా గండిపడ



పలాస : రైల్వేస్టేషన్‌లో కా



శ్రీకాకుళం రోడ్ రైల్వే స్టేషన్‌లో పైకప్పు లేని ప్లాట్‌ఫారం వద్ద ప్రయాణికులు



ఆమదాలవలస:

జిల్లాలోని రైలు నిలయాలు ఇంకా పాతకాలపు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. నిత్యం రైళ్లలో రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఈ కష్టాలు తప్పడం లేదు. మిగిలిన ప్రాంతాలతో పోలిస్తే జిల్లాలోని రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయడంలో నేతల నిర్లక్ష్య వైఖరి ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. రైల్వే శాఖకు జిల్లాలోగల రైలు నిలయాల నుంచి ఆదాయం ఘనంగా లభిస్తున్నా అభివృద్ధి చేయడంలో మాత్రం చొరవ తీసుకునే వారు కనిపించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న శ్రీకాకుళం రోడ్ (ఆమదాలవలస) రైల్వే స్టేషన్‌ను మోడల్ రైల్వే స్టేషన్‌గా తీర్చిదిద్దుతానని ఎంపీ రామ్మోహన్ నాయుడు గత మూడేళ్లుగా జిల్లా ప్రజలకు హామీ ఇస్తూనే ఉన్నారు. అది తన తండ్రి ఆశయమని కూడా చెబుతూ వస్తున్నారు. కానీ పనులు మాత్రం చేయడం లేదు. ప్రతి రోజూ ఈ రైల్వే స్టేషన్‌కు జనరల్, రిజర్వేషన్ల కౌంటర్ల ద్వారా సుమారు రూ.3లక్షల వరకు ఆదాయం రాగా సీజన్‌లో అది సుమారు రూ.5లక్షల వరకు పెరుగుతుంది. ఆదాయం ఉన్నా ఇక్కడ అభివృద్ధి మాత్రం లేదు.

☛ జిల్లాలోని పొందూరు, దూసి, సిగడాం, శ్రీకాకుళం రోడ్, ఉర్లాం, తిలారు, కోటబొమ్మాళి, నౌపడ, పూండి, పలాస, హరిశ్చంద్రపురం, మందస, సోంపేట, ఇచ్ఛాపురం రైలు నిలయాలు ఉన్నాయి. ఇందులో ప్రధానంగా నిత్యం రద్దీగా ఉండేవి శ్రీకాకుళం రోడ్, పలాస, ఇచ్ఛాపురం, సోంపేట రైలు నిలయాలు.



శ్రీకాకుళం రోడ్ రైల్వే స్టేషన్‌లో పైకప్పు లేని ప్లాట్‌ఫారం వద్ద ప్రయాణికులు

శ్రీకాకుళం రోడ్‌లో..

☛ ఒకటో నంబర్ ప్లాట్‌ఫారానికి పూర్తిగా పైకప్పు లేదు. అలాగే 2, 3 ,4 ప్లాట్‌ఫారాలకు పైకప్పులు అసంపూర్తిగా ఉన్నాయి. దీంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు.

☛ ఈ స్టేషన్ మీదుగా నిత్యం ప్రయాణిస్తున్న సుమారు 20 రైళ్లను ఇక్కడ ఆపడం లేదు.

☛ జిల్లా కేంద్రంలో పెద్ద రైల్వే స్టేషన్ కావడంతో పాటు అటు కొత్తూరు, హిరమండలం, సరుబుజ్జిలి, ఇటు పాలకొండ, బూర్జ, శ్రీకాకుళం, నరసన్నపేట, తదితర ప్రాంతాల నుంచి నిత్యం వేల సంఖ్యలో ప్రజలు ఇక్కడి నుంచి రాకపోకలు సాగిస్తుంటారు.

☛ వీరంతా విజయనగరం వెళ్లి కొన్ని రైళ్లు ఎక్కాల్సి వస్తోంది.

☛ ప్లాట్‌ఫారాలపై డిస్‌ప్లే బోర్డులు ఎప్పటికప్పుడు మొరాయిస్తున్నాయి.

☛ దీంతో ఏ రైలు ఎప్పుడు వచ్చి, ఎప్పుడు వెళ్లిపోతుందో తెలీక ప్రయాణికులు తికమకపడుతున్నారు.

☛ పలాస రైలు నిలయంలో టిక్కెట్ కౌంటర్ ఒకటే కావడంతో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

☛ స్టేషన్‌లో మరుగుదొడ్ల సదుపాయం లేకపోవడంతో నిత్యం అవస్థలు పడుతున్నారు.

☛ ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌లో మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో లేవు. ప్లాట్‌ఫారాల పైకప్పులు కూడా లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

☛ స్టేషన్‌లో కనీసం తాగునీరు అందుబాటులో ఉండదని ప్రయాణికులంటున్నారు.



శ్రీకాకుళం రోడ్ రైలు నిలయం

ఆగని రైళ్లు

పలాస రైల్వేస్టేషన్‌లో భువనేశ్
మద్రాసు–డిబ్రూగర్ వయా గౌహ
గౌహతి(15629,30), హౌరా–తిరు
–కన్యాకుమారి(12664,5), బెం
భువనేశ్వర్–పూణే(22881,2) రైళ్లు ఆ
ప్రయాణికులు విశాఖపట్నంలో లేదా బరంపురం
నుంచి మరో రైల్లో, ప్రైవేటు ట్రావెల్స్‌లో తిరిగి పల

● పలాస రైల్వేస్టేషన్‌కు సరుకు రవాణాకు సాధ
ఎక్స్‌ప్రెస్‌లకు మాత్రమే సరుకు రవాణాకు అవకా
కోణార్క్, యశ్వంత్‌పూర్, మెయిల్, ప్రశాంతి వంటి
ఇవ్వకపోవడంతో ఇలాంటి రైళ్లో ప్రయాణించిన ఉ
వెంట తెచ్చుకున్న అధిక స్థాయిలో సరుకులు లగేజీ
రంలో దించాల్సి వస్తుంది. దీంతో అదనపు ఇబ్బం

టిక్కెట్టు కౌంటర్‌తో సమస్యలు..

పలాస రైల్వేస్టేషన్‌లో ఉన్న టికెట్ కౌంటర్ వద్ద ప్ర
న్నారు. రోజుకు 3 వేల నుంచి 4 వేల వరకు టిక
యి. ఫస్ట్ క్లాస్ పాసింజర్లకు డార్మిటరీ లేక ఇబ్బ
టిక్కెట్టు కౌంటర్ ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో వినియ
షన్ కౌంటర్‌లో ఉన్న వ్యక్తి ఒడియా భాషలో మా
యాణికులకు అయోమయ పరిస్థితి ఎదురవుతోంద

మరుగుదొడ్లు లేక..

పలాస రైల్వేస్టేషన్‌లో ప్రస్తుతానికి 3 రైల్వే ప్లాట్‌ఫా
టికీ ఒక్క మరుగుదొడ్డి మాత్రమే పూర్తిస్థాయిలో అ
తా మరుగుదొడ్లు లేక ఇబ్బందులకు గురవుతున్నా
ణికుడు అత్యవసరమై పట్టాల మీదకు వెళ్లగా రైలు
దొడ్ల మాదిరిగానే తాగునీటి కుళాయిల ఏర్పాటు అ
ణికులు ఇబ్బందులు పడుతున్నారు. రైల్వేస్టేషన్
వడం, పైకప్పు ఉన్న చోట్ల వర్షాలకు కాలిపోవడం,
సక్రమంగా లేక అనేక మంది పాట్లు పడడం సాధా

, వికలాంగులు రైలు ఎక్కా
రైల్వే వంతెనల్లో ఏదో ఒకటి
క్షణంలో టిక్కెట్టు తీసుకొని
గా మరో రైలును వెతుక్కో
ంది. టిక్కెట్ కౌంటర్ ప్లాట్
ం ఉండడంతో ప్రయాణికు
న్నారు.

కమైన ఆదాయ వనరులు
నియోగించుకోవడం లేదు.
లో ప్రవేశించే రైళ్లు, ఒడిశా
్డే రైళ్లకు మంచి ఆదాయాన్ని
కాకుళం జిల్లా కేంద్ర స్టేషన్
టే అనేక విషయాల్లో పలాస
ంది. ఆంధ్రా ఒడిశా బోర్డర్
, పాతపట్నం, గుణుపూర్,
లో సోంపేట, ఇచ్ఛాపురం,
ృట్టి, గొప్పిలి, పూండి వంటి
బంధించిన ప్రయాణికులకు
నికి అత్యంత అందుబాటు
న్ని రైళ్లు ఇక్కడ నిలపకపోవ
మారడంతో పాటు ప్రభుత్వ
ుతుంది.



పలాస: పైకప్పు లేకపోవడంతో ఎండలో ప్రయాణికులు



...రుతున్న పైకప్పు

వరం–రామేశ్వరం(18495,6),
తి(15929, 30), మద్రాసు–
చునాపల్లి(12662,3), హౌరా
ంగళూరు–డిబ్రూగర్(15901),
గకపోవడంతో పరిసర ప్రాంత
లో దిగాల్సి వస్తోంది. అక్కడ
ాస చేరుకోవాల్సి వస్తుంది.
ారణ పాసింజర్లు, సాధారణ
శం కల్పించారు. ఫలక్‌నామా,
రైళ్లకు సరుకు రవాణా స్టాకేజీ
్యోగులు, ప్రయాణికులు తమ
బరంపురం లేదా విజయనగ
దులు ఎదుర్కొంటున్నారు.

జలు పడరాని పాట్లు పడుతు
ట్లు అమ్మకాలు జరుగుతున్నా
ందులు పడుతున్నారు. రెండో
ోగంలోకి తీసుకురాలేదు. రిసె
ట్లాడుతుండడంతో తెలుగు ప్ర
.

ారాలు వినియోగంలో ఉన్నప్ప
ందుబాటులో ఉంది. ప్రజ లం
రు. రెండేళ్ల కిందట ఒక ప్రయా
ఢీకొని చనిపోయాడు. మరుగు
న్ని ప్లాట్‌ఫారంలో లేక ప్ర యా
పూర్తిస్థాయిలో పైకప్పు లేకపో
ప్లాట్‌ఫారం అంతా కాలిబాట
రణమైపోయింది.

డీఆర్‌ఎంకు వినతి పత్రం అందజేశాం



పలాస రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. అత్యధిక ఆదాయం వస్తున్న రైల్వేస్టేషన్‌గా గుర్తింపు ఉన్నప్పటికీ సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇటీవల డీఆర్‌ఎం బ్రిజ్‌మోహన్ అగర్వాల్ స్టేషన్‌కు వైఫై ప్రారంభోత్సవానికి రాగా రైల్వేస్టేషన్ సమస్యలపై వినతిపత్రం అందజేశాం. అధికారులు స్పందించి స్టేషన్‌కు సౌకర్యాలు ఏర్పాటు చేయకపోతే రైల్వే ఉన్నతాధికారులకు, మంత్రుల దృష్టికి తీసుకువెళతాం.

– కొర్రాయి బాలకృష్ణ, బీజేపీ సమన్వయకర్త, పలాస

ఎన్నిసార్లు తెలియజేసినా..

పలాస రైల్వేస్టేషన్‌లో టిక్కెట్టు కౌంటర్, రైల్వే పార్కు, క్రీడా మైదానాలను అధికారులు పట్టించుకోక శిథిలావస్థకు చేరుతున్నాయి. రైల్వేస్టేషన్‌లో సూపర్‌ఫాస్ట్ రైళ్లకు హాల్టులు కల్పించి, కాలినడక వంతెనలకు మరమ్మతులు జరిపించి, ప్లాట్‌ఫారం 2కు ఆనుకొని టికెట్ కౌంటర్ ఏర్పాటు చేస్తే మరింత వెసులుబాటుగా ఉంటుంది. రిజర్వేషన్ చేసే సీట్ల సంఖ్య పెంచితే మరింత ఉపయోగకరంగా ఉంటుంది. ఇదే విషయం రైల్వేస్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులతో చర్చించి అనేక సార్లు వెల్లడించినా అధికారులు పట్టించుకోవడం లేదు.

– డబ్బీరు భవానీశంకర్, రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యుడు, పలాస.



అరిగిపోయిన మెట్లతో ప్రమాదకరంగా ఉన్న రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి

ప్రతిభ వెలికి తీసేలా..

సీతంపేట:

గిరిజన విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడానికి గిరి ఒలింపిక్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లోతేటి శివశంకర్ అన్నారు. ఆదివారం నెలనెలా వెన్నెల కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాల, గిరిజన బాలికల సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెళియాపుట్టి మండలం పెద్దమడిలో 14 పాఠశాలలు, కిల్లోయిలో 15, సీతంపేటలో 27 పాఠశాలల విద్యార్థులకు క్రీడలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జూనియర్ విభాగంలో 6, 7 సీనియర్ విద్యార్థుల్లో 8 నుంచి 10వ తరగతి వరకు క్రీడల్లో పాల్గొంటున్నారని చెప్పారు. క్లస్టర్ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వచ్చిన వారికి ఈ నెల 22, 23న ఫైనల్ పోటీలు జిల్లాస్థాయిలో నిర్వహిస్తామన్నారు. 29న క్రీడా దినోత్సవం ముందు రోజున బహుమతులు అందిస్తామని చెప్పారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పా రు. ఐటీడీఏ స్థాయిలో ప్రథమ స్థానం పొంది న వారికి రూ.5,116, ద్వితీయ స్థానం పొంది న వారికి రూ.3,116, తృతీయ స్థానం పొంది న వారికి రూ.2,116 ఇవ్వనున్నట్టు చెప్పారు. గిరిజన యువతకు సైతం క్రీడా పోటీలు నిర్వహించనున్నామన్నారు. ఆగస్టు 26, 27 తేదీల్లో పోటీలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఈఎన్‌వీ నరేష్‌కుమార్, డిప్యూటీ డీఈఓ రామ్మోహన్‌రావు, హెచ్‌ఎం కొండగొర్రె సుబ్బారావు, పీడీ భాస్కరరావు, వాసుదేవాచారి, ఎం.వీ రమణ తదితరులు పాల్గొన్నారు.



వాలీబాల్ సర్వీస్ చేస్తున్న పీఓ శివశంకర్



ఖోఖో ఆడుతున్న విద్యార్థినులు



వాలీబాల్ ఆడుతున్న విద్యార్థినులు



కబడ్డీ ఆడుతున్న బాలురు



క్రీడాకారులకు అభివాదం చేస్తున్న పీఓ

వివాహాలకు విరామం

- పెళ్లిళ్లకు నెల రోజులు సెలవు
- సెప్టెంబర్ 20 వరకు శూన్య మాసం
- ఈ ఏడాది చివరి వరకు ముహూర్తాలు తక్కువే

ఆమదాలవలస రూరల్:

వివాహాలకు విరామం రానుంది. శ్రావణ మాస ముహూర్తాలు ముగిశాయి. ఈ నెల 22 నుంచి శూన్య మాసం రానుంది. దీంతో సెప్టెంబర్ 20వ తేదీ వరకు మళ్లీ పెళ్లి ముహూర్తాలు లేవు. దీంతో పెళ్లి మండపాలు నెల రోజులపాటు మూగబోనున్నాయి. కార్తీక మాసంలోనూ పెద్దగా ముహూర్తాలు లేవని పండితులు చెబుతున్నారు. కేవలం రెండు రోజులే మంచి రోజులు ఉన్నాయి. అక్టోబర్‌లో గురుమూఢం, ఫిబ్రవరిలో శుక్రమూఢం 3 నెలలు ఉంది. దీంతో ముహూర్తాలు కరువయ్యాయి. ఈ ఏడాది శ్రావణమాసంలో పెద్దసంఖ్యలో వివాహాలు జరిగాయి. ఎక్కువ ముహూర్తాలు ఈ వారంలోనే వచ్చాయి. దీంతో జిల్లాలో వేల సంఖ్యలో వివాహాలు, గృహ ప్రవేశాలు, శుభకా ర్యాలు జరిగాయి. అత్యధిక సంఖ్యలో వివాహాలు ఈ నెల 11, 16, 17 తేదీల్లో జరిగాయి. ఈ మూడు రోజుల్లో వందల సంఖ్యలో వివాహాలు జరిగాయి. ఈ నెల 22 వరకు శ్రావణమాసం ఉంది. అయితే ముహూర్తాలు మాత్రం లేవు. ఆ తర్వాత శూన్యమాసం ప్రవేశిస్తుంది. నెల రోజులపాటు శుభ కార్యాలకు మంచి ఘడియలు లేవు. సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 23 వరకు ముహూర్తాలు ఉన్నాయి. ఆ తర్వాత గురుమూఢం వస్తుంది. ఈ కారణంగా కార్తీకమాసంలో కూడా ఈ సారి వివాహ ఘడియలు కరువైపోయాయి. నవంబర్ 11,12 తేదీల్లోనే రెండు ముహూర్తాలు ఉన్నాయి. సాధారణంగా గృహప్రవేశాలు, వివాహాలు కార్తీకమాసంలో జరుగుతుంటాయి. కానీ ఈ సారి అక్టోబర్ 12 నుంచి నవంబర్ 9 వరకు గురుమూఢం వచ్చింది. దీంతో శుభకార్యాలకు ఈ సీజన్‌లో బ్రేక్ పడింది. ఆ తర్వాత కూడా మంచి రోజులు లేవు. మళ్లీ ఫిబ్రవరిలో శుక్ర మూఢం వస్తుంది. ఇది ఈ సారి మూడు నెలల వరకు ఉంటుంది. ఈ కారణంగా మూడు నెలల పాటు బ్రేక్ తప్పనిసరి. దీంతో సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 11 వరకు ఉన్న మంచి రోజుల్లో వివాహాలు చేసుకునేందుకు చాలా మంది తొందరపడుతున్నారు.

కొబ్బరి రైతుల సంక్షేమానికి ప్యాక్ హౌస్ పథకం

- ఏడీహెచ్ బాలసుబ్రహ్మణ్యం

కవిటి: విలువ ఆధారిత ఉత్పత్తులతో కొబ్బరిరైతుల ఆదాయ అభివృద్ధికి ఉద్యానశాఖ ద్వారా ప్యాక్ హౌస్ పథకాన్ని ప్రవేశపెట్టామని టెక్కలి అసిస్టెంట్ డైరెక్టరు ఆఫ్ హార్టికల్చర్ ఎస్ఏ సుబ్రహ్మణ్యం తెలిపారు. ప్రగడపుట్టుగలో ఆదివారం ఆయన కొబ్బరి రైతులతో సమావేశమయ్యారు. ప్రభుత్వం కోనసీమ తరహాల్లో ఎండు కొబ్బరి తయారీకి అవసరమైన ప్యాక్ హౌస్ పథకాన్ని రాయితీపై అందుబాటులోకి తెచ్చిందన్నారు. రూ.4.50 లక్షలతో ఈ ప్యాక్ హౌస్ నిర్మించాల్సి ఉంటుందన్నారు. 30 '20 '24 అడుగుల కొలతలతో కాంక్రీట్ పిల్లర్లతో నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఇందుకోసం ఉద్యానశాఖ ద్వారా రాయితీ మొత్తంగా రూ.2 లక్షలు లబ్ధిదారుని బ్యాంకు ఖాతాకు జమ చేయనుందన్నారు. ఈ ప్యాక్ హౌస్‌లో మూడంచెల్లో నిర్మాణం చేసి వాటిలో కొబ్బరి కాయలు నిల్వ చేస్తే మూడు, నాలుగు నెలల్లో ఎండు కొబ్బరి(కురిడీ) కాయ తయారవుతుందన్నారు. దీని ద్వారా మూడు నుంచి నాలుగు రూపాయలకు అమ్మకం చేస్తున్న కాయ ధర ఎండుకొబ్బరిగా మారితే రూ.8 నుంచి రూ.10 ధర పలుకుతుందన్నారు. అదేవిధంగా రూ.25 లక్షలతో నిర్మించే జీడిపప్పు తయారీ పరిశ్రమ ఏర్పాటుకు 40 శాతం రాయితీ ఉద్యాన శాఖ ద్వారా అందించే వీలుందన్నారు. రూ.10 లక్షలతో ఈ ప్రాజెక్టు చేపడితే ప్రభుత్వం రైతుకు రాయితీ కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కవిటి మండల ఉద్యానశాఖ అధికారి సీహెచ్ శంకర్‌దాస్, రిటైర్డ్ డీడీ ఎం అప్పారావు పాల్గొన్నారు.

40 కోట్ల చేప పిల్లల ఉత్పత్తే లక్ష్యం

- మత్స్యశాఖ రాష్ట్ర కమిషనర్ రామశంకర్‌నాయక్


వంగర: రిజర్వాయర్‌లోకి పడవపై వెళ్లి వస్తున్న మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్‌నాయక్

వంగర: రాష్ట్ర వ్యాప్తంగా చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాల ద్వారా ఏటా 40 కోట్ల చేప పిల్లలు ఉత్పత్తి చేయడమే లక్ష్యమని రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ ఎం రామశంకర్ నాయక్ వెల్లడించారు. మండల పరిధి మడ్డువలస గొర్లె శ్రీరాములునాయుడు ప్రాజెక్టులో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ ప్రాజెక్టులో నీటినిల్వ, చేపపిల్లలు పెరిగే ఉష్ణోగ్రత, వాటి పెరుగుదల, పెంపకంలో చేపడుతున్న జాగ్రత్తలు పట్ల సీతారామ ఫిషర్‌మెన్ అధ్యక్షుడు పెనుబోతు దుర్గారావును అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామశంకర్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 350 చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాల్లో చేప పిల్ల ల పెంపకం చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా 450 మందికి శిక్షణిచ్చి వీటి పెంపకం బాధ్యతలు అప్పజెప్పామన్నారు. ప్రస్తుతం 12 ఫాన్(గుడ్డు తరువాత దశ) యూనిట్లు ఉన్నాయని, వీటిని మరో 50 యూనిట్లకు పెంచుతామని పేర్కొన్నారు. వీటి ద్వారా 350 యూనిట్లులో పెంపకానికి అవసరమైన 80–100 ఎంఎం(ఫింగర్ లింక్ సైజ్) చేప పిల్లలు ఉత్పత్తి చేపడతామని తెలిపారు. ఉత్పత్తి తగ్గితే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రైవేటు హేచరీస్‌ను లీజుకు తీసుకుంటామని పేర్కొన్నారు. గతంలో చెరువులు, గుంతలు, రిజర్వాయర్‌ల్లో పెద్ద చేపల నుంచి వెలువడిన గుడ్లు ద్వారా చేప పిల్లల సంఖ్య గణనీయంగా ఉండేదని, ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల వల్ల ఇలాంటి ఉత్పత్తి తగ్గిందని, దీన్ని అధిగమించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.

మడ్డువలస మత్స్యకారులను ఆదుకోండి

మడ్డువలస రిజర్వాయర్‌లో చేపల వేట సాగిస్తున్న మత్స్యకారుల్ని ఆదుకోవాలని రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్‌ను సీతారామ ఫిషర్ సొసైటీ అధ్యక్షుడు పెనుబోతు దుర్గారావు కోరారు. చేప పిల్లల పెంపకం కేంద్రాల ద్వారా సమకూరిన నిధులను సంఘం సభ్యులకు అవసరాలకు వెచ్చించేందుకు అనుమతి ఇవ్వాలని విన్నవించారు. దీనికి స్పందించిన కమిషనర్ కిందిస్థాయి అధికారులను సూచిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టరు వీవీ కృష్ణమూర్తి, ఏడీలు గోపిరెడ్డి, నిర్మలాకుమారి, శ్రీనివాసరావు, ఎఫ్‌డీఓ గంగాధర్, ఎంపీఓలు, మత్స్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బుడగట్లపాలెంలో ఫిషింగ్‌హార్బర్‌కు ప్రతిపాదన

అరసవిల్లి: మత్స్యశాఖ అభివృద్ధి పనులకు రాష్ట్రంలో జిల్లా ఎంతో అనుకూలమని, అందుకే ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మత్స్యశాఖ రాష్ట్ర కమిషనర్ రామశంకర్‌నాయక్ తెలిపారు. అరసవిల్లి సూర్య నారాయణ స్వామిని ఆదివారం ఉదయం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. రాష్ట్రంలో మిషన్ ఫింగర్ లింగ్స్ కార్యక్రమంలో భాగంగా రూ.83 కోట్లతో 400 కోట్ల స్పాన్ దశ పిల్లలను (చేప పిల్లలు) పెంచే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ఈ క్రమంలో స్థానిక జిల్లా అనుకూలంగా ఉందని, ఇప్పటికే సర్వే పూర్తి చేశామని, జిల్లాలో 1.50 కోట్ల చేప పిల్లల పెంపకాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో మైనర్ ఇరిగేషన్ చెరువులను ఇందుకు అనుకూలంగా మార్చేందుకు ఎంపిక చేశామన్నారు. మత్స్యసంపద ఎక్కువగా వచ్చే జిల్లాలో ఇప్పటికే 800 ఫైబర్ బోట్లను వివిధ దశల్లో మత్స్యకారులకు అందజేశామని, ఇంకా 3,500 వరకు నాటు పడవలే జిల్లాలో ఉన్నట్లు గుర్తించామని, వీటిని కూడా దశల వారీగా మార్చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జాయింట్ డైరెక్టరు కృష్ణమూర్తి, ఏడీ గోపిరెడ్డి, జిల్లా మత్స్య సహకార సంఘాల జిల్లా అధ్యక్షుడు మైలపిల్లి నరసింగరావు పాల్గొన్నారు.

కారు బీభత్సం

- నిర్లక్ష్య డ్రైవింగ్‌తో నలుగురికి గాయాలు
- ఐదు బైకులు ధ్వంసం
- ఒకరి పరిస్థితి విషమం


రాగోలు జెమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు


కారు ప్రమాదానికి కారణమైన సూర్య, జగదీష్‌లు


ప్రమాదానికి కారణమైన కారు

పాతశ్రీకాకుళం: జిల్లా కేంద్రంలో ఆదివారం రాత్రి ఇద్దరు యువకులు కారుతో బీభత్సం సృష్టించారు. ఐదు బైకులను ఢీకొని నలుగురిని గాయపరిచారు. శ్రీకాకుళంలోని విశాఖ బీ కాలనీ చెందిన సూర్యం, మొండేటి వీధికు చెందిన జగదీష్‌లు కారులో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అందులో జగదీష్ ముంబైలో షీమెన్‌గా పనిచేస్తున్నాడు. సూర్యం స్థానిక కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. ఆదివారం సాయంత్రం షికారుకంటూ తమ వద్ద గల మారుతీ 800 కారు (ఎపి 30 జి 5007)ను తీసుకొని ముందుగా వీరు జాతీయ రహదారిపై చక్కర్లు కొట్టారు. ఆ తర్వాత కారును నేరుగా కొత్త రోడ్డు జంక్షన్ వైపు తీసుకెళ్లారు. అక్కడ ట్రాఫిక్ ఎక్కువగా ఉండడంతో కునుకుపేట నుంచి పట్టణంలోకి ద్విచక్ర వాహనంపై వస్తున్న కె.హేమలత, రామ్‌ప్రసాద్ దంపతులను ఢీకొట్టారు. స్థానికులు పట్టుకునే లోపే కారుతో వేగంగా వెళ్లిపోయారు. ఆ క్రమంలో రాగోలు అడ్డురోడ్డు షార్ట్ కట్ రూట్ గుండా గూడేం వైపు తమ వాహనాన్ని తీసుకుపోయారు. ఇంతలో అటుగా వస్తున్న రాగోలుకు చెందిన సుహాసిని అనే అమ్మాయిని ఢీకొట్టారు. ఆమె పొలంలో పడిపోగా అక్కడ కూడా ఆపకుండా మరింత ముందుకు దూసుకు పోయారు. అటువైపుగా ద్విచక్రవాహనంపై వస్తున్న అప్పులు అనే వ్యక్తిని బలంగా ఢీకొన్నారు. అక్కడ కూడా ఆగకుండా నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తూ అటువైపుగా వస్తున్న కునుకుపేట, గూడేం, లింగాలవలస కూలీలను ఢీకొట్టారు. వెంటనే స్థానికులు స్పందించి వారిని పట్టుకున్నారు. ప్రమాదంలో హేమలతకు తీవ్ర గాయాలు కాగా ఆమె భర్త రామ్ ప్రసాద్, సుహాసిని, అప్పులకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని జెమ్స్ ఆస్పత్రికి తరలించారు. కారులో ఉన్న సూర్య, జగదీష్‌లకు డ్రైవింగ్ లైసెన్సు లేదని పోలీసులు ప్రాథమిక విచారణలో తెలిసింది. రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రమాదాలకు కారకులైన సూర్యం, జగదీష్‌లను రూరల్ పోలీస్టేషన్‌కు తరలించారు.

జీడి, మామిడికి సమగ్ర సస్యరక్షణ

- కొబ్బిన్ బోర్డు డీడీ అప్పారావు


కేసుపురంలో రైతులతో మాట్లాడుతున్న డీడీ అప్పారావు

ఇచ్ఛాపురం రూరల్: ఉద్దానం ప్రాంతంలో జీడి, మామిడి పంటలకు సస్యరక్షణ అవసరమని కొబ్బిన్ బోర్డు జీడి, మామిడి శాఖ డీడీ బీ అప్పారావు తెలిపారు. మండలంలోని కేసుపురం గ్రామంలో ఆదివారం ఆయన సంబంధిత రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో అందించిన జీడి, మామిడి మొక్కలు పశువుల బారిన పడకుండా కాపాడు కోవాలని సూచించారు. రాయితీ ఎరువులతో అనతి కాలంలోనే ఆదాయాన్ని పొందాలన్నారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ ఏడీ బాలసుబ్రహ్మణ్యం పంటల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, సర్పంచ్ నీలాపు చంద్రయ్య, ఉద్యానవన అధికారి సీహెచ్ శంకరదాస్, విస్తీరణాధికారి హరికృష్ణ పాల్గొన్నారు.

మెట్టుగూడ జలపాతంలో జేసీ, పీవో సందడి


జలపాతం వద్ద జేసీ, పీవోల కుటుంబాలు

సీతంపేట: ఎప్పుడు బిజీబిజీగా ఉండే జిల్లా జేసీ, ఐటీడీఏ పీవో ఆదివారం కాసేపు సీతంపేట ఏజెన్సీలో ఆనందంగా గడిపారు. ఇక్కడ మెట్టుగూడ జలపాతం వద్ద జాయింట్ కలెక్టరు కేవీఎన్ చక్రధర్‌బాబు, కరణ్మాయి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లోతేటి శివశంకర్, లక్ష్మి దంపతులు ప్రకృతి అందాలను తిలకించారు. పగోడాలు, ఫుట్‌ఓవర్‌లపై ఫొటోలు తీసుకున్నారు. అనంతరం ఎన్టీఆర్ జలవిహార్‌ను సందర్శించారు.

యువతతోనే సమాజ ప్రగతి

- ఆర్డీవో దయానిధి
- ముగిసిన జాతీయ స్వచ్ఛంద కార్యకర్తలు శిక్షణ



మాట్లాడుతున్న ఆర్డీవో బలివాడ దయానిధి

ఎచ్చెర్ల క్యాంపస్: యువతతోనే సమాజ ప్రగతి సాధ్యమని శ్రీకాకుళం డివిజన్ ఆర్డీవో బలివాడ దయానిధి తెలిపారు. చిలకపాలేం శివానీ ఇంజినీరింగ్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం, యువజన సర్వీసులు, కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్వచ్ఛంద కార్యకర్తలు 15 రోజుల శిక్షణ కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో యువత భాగస్వామ్యం వల్ల పారదర్శక పాలన సాధ్యమవుతుందన్నారు. ఇందుకు ఎటువంటి సౌకర్యాలు అవసరమో, ప్రభుత్వం ఎటువంటి పథకాలు అమలు చేస్తుందో, ప్రజా భాగస్వామ్యంలో ఎటువంటి సమస్యలు పరిష్కరించవచ్చునో అనే అంశాలు కీలకంగా వివరించారు. యువజన సంఘాలు గ్రామంలో ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా పని చేయాలని, సమష్టిగా గ్రామ సమస్యలపై అధికారుల, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లాలని సూచించారు. నెహ్రూ యువ కేంద్రం సమన్వయకర్త మాట్లాడుతూ స్వచ్ఛంద కార్యకర్తలు గ్రామంలో కీలకంగా మారాలని, గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నేషనల్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం గ్రామాల్లో ప్రయోగాత్మకంగా నిర్వహించి అధికారులు, ప్రజలను భాగస్వామ్యం చేయనున్నట్లు పేర్కొన్నారు. యువజన సర్వీసుల శాఖ సీఈవో ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో యువత విద్యకు అవసరమైన పుస్తకాలతో గ్రంథాలయం నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐతం ఇంజినీరింగ్ కళాశాల డీన్ ప్రొఫెసర్ డీ విష్ణుమూర్తి, జిల్లా క్షేత్ర ప్రచార అధికారి డాక్టరు జీ కొండలరావు, ప్రొఫెసర్ వేణు గోపాలరావు, రీసోర్సు పర్సన్ రోజారమణి, సమన్వయకర్త శీరపు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పైసల్లేవ్!

వీరఘట్టం మండలంలో మొత్తం 65,750 మంది జనాభా ఉన్నారు. ఇంతవరకూ 65,700 మందికి పల్స్ సర్వే పూర్తి చేశారు. ఈ సర్వేచేసినందుకు సిబ్బందికి రూ. 5.91 లక్షల నిధులు విడుదల కావల్సి ఉన్నా.. నాలుగు నెలల క్రితం ప్రభుత్వం కేవలం రూ.2.14 లక్షలు విడుదల చేసింది. ఈ నిధులను సర్వేలో పాల్గొన్న సిబ్బందికి ఎలా పంచాలో తెలియక బ్యాంకు ఖాతాలోనే వదిలేశారు.

రాజాం నగరపంచాయతీ పరిధితో పాటు మండల పరిధిలో మొత్తం 1,04,751 మంది జనాభా ఉన్నారు. ఇంతవరకూ 78,951 మందికి సంబంధించి పల్స్ సర్వే పూర్తిచేశారు. మొత్తం రూ.7.10 లక్షల మేర గౌరవ వేతనాన్ని ఎన్యుమరేటర్లు, అసిస్టెంట్‌లకు చెల్లించాలి. వీరికి ఇంతవరకూ పైసా చెల్లించలేదు.

- పల్స్ సర్వే ఎన్యుమరేటర్లకు అందని గౌరవవేతనం
- ఒక్కొక్కరికి రూ.13 వేల నుంచి రూ. 15వేల బకాయి
- అరకొర నిధులు విడుదల చేసిన ప్రభుత్వం
- ఎవరికి ఎంతివ్వాలో తెలియక యంత్రాంగం పాట్లు
- ఖాతాల్లో మూలుగుతున్న రూ.85 లక్షల నిధులు


వీరఘట్టం మండలంలో ఓ కుటుంబం వివరాలు నమోదు చేస్తున్న ఎన్యుమరేటర్లు(ఫైల్)

జిల్లాలో పల్స్ సర్వే వివరాలు

మండలాలు :	38
పంచాయతీలు :	1100
మున్సిపాలిటీలు :	06
రెవెన్యూ గ్రామాలు :	1710
జిల్లా మొత్తం జనాభా: (2016 లెక్కలు ప్రకారం)	22,58,998 మంది
పల్స్ సర్వే చేసిన జనాభా :	20,89,381 మంది
పల్స్ సర్వేశాతం :	92.49
ఒక్కో వ్యక్తికి పల్స్ సర్వే నిమిత్తం చెల్లించాల్సిన గౌరవవేతనం :	రూ.9లు,
ఇప్పటివరకూ చెల్లించినది :	0
చెల్లించాల్సింది :	రూ. 1,88,04,429

వీరఘట్టం: పల్స్ సర్వే జరిపి ఏడాది దాటినప్పటికీ చిల్లి గవ్వకూడా గౌరవవేతనం రాకపోవడంపై సర్వేలో పాల్గొన్న యంత్రాంగం మండిపడుతున్నారు. సర్వేలో పాల్గొన్నవారికి నాలుగు నెలల క్రితం రూ.85 లక్షల అరకొర నిధులు గౌరవ వేతనాలు చెల్లించేందుకు ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఈ అరకొర నిధులు ఎవరెవరికి ఎంతెంత చెల్లించాలనే సందిగ్ధంలో యంత్రాంగం ఉండిపోయింది.

ఇదీ పరిస్థితి....

గత ఏడాది జూన్‌లో పల్స్ సర్వేను ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులో ఎన్యుమరేటర్లుగా వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, వెలుగు సీసీలు వ్యవహరించారు. అసిస్టెంట్‌లుగా వీఆర్ఏలు, వెలుగు సీఎఫ్‌లు పాల్గొన్నారు. సూపర్‌వైజర్లుగా ఆర్ఐలు, వెలుగు ఏపీఎంలు పరిశీలించారు. ఒక్కో వ్యక్తికి పల్స్ సర్వే చేసినందుకుగాను ప్రభుత్వం రూ.9 లు చెల్లించాలి. ఇందులో ఎన్యుమరేటర్‌కు రూ. 4, అసిస్టెంట్‌కు రూ.3, సూపర్‌వైజర్‌కు రూ. 2 చొప్పున చెల్లించాలి. జిల్లా మొత్తం జనాభాకు సంబంధించి 22,58,998 మంది ఉండగా (2016 జనాభా లెక్కలు ప్రకారం), ఇప్పటివరకు 20,89,381 మందికి పల్స్ సర్వే పూర్తిచేశారు. ఇందుకుగాను ఎన్యుమరేటర్లు, అసిస్టెంట్లు, సూపర్‌వైజర్‌లకు మొత్తం రూ.1,88,04,429 చెల్లించాల్సి ఉంది. ఇప్పటివరకూ 92.49శాతం పల్స్ సర్వేపూర్తి చేశారు.

అరకొర నిధులు విడుదల....

గత ఏడాది పల్స్ సర్వేలో పాల్గొన్న సిబ్బందికి సుమారు రూ.1.88 కోట్ల పైబడి బకాయి చెల్లించాల్సి ఉండగా నాలుగు నెలల క్రితం ప్రభుత్వం రూ.85 లక్షలు విడుదల చేసింది. కనీసం 50 శాతం నిధులు కూడా విడుదలకాకపోవడంతో ఈ అరకొర నిధులను ఎవరెవరికి ఎంతెంత పంచాలో తెలియక జిల్లా యంత్రాంగం తలలు పట్టుకున్నారు. కాగా, సర్వే వేగవంతం కాలేదని ఎన్యుమరేటర్లు, అసిస్టెంట్‌లపై ఉన్నతాధికారుల చీవాట్లు, చిరాకులు తప్పడం లేదని ఎన్యుమరేటర్లు ఆవేదన వ్యక్తంచేశారు. సర్వే ప్రారంభంలో ట్యాబ్‌లు ఇచ్చారని, తర్వాత అవి పనిచేయకపోవడం, నెట్ సమస్యలతో ఇబ్బందులు పడ్డామని వాపోయారు. సొంతంగా సిమ్‌లు కొనుగోలుచేస్తే.... చివరకు ఉన్నతాధికారులు నుంచి ప్రోత్సాహం కాకుండా చీవాట్లు లభించాయని వివరించారు. ఒక్కో ఎన్యుమరేటర్, అసిస్టెంట్‌కు సగటను రూ. 13వేల నుంచి రూ. 15వేలు వరకూ గౌరవవేతనాలు రావల్సి ఉందన్నారు.

సర్వే ప్రాప్తికి పంచి పెడతాం

పల్స్ సర్వే సిబ్బందికి ఇవ్వాల్సిన గౌరవ వేతనాలు ప్రస్తుతం తహసీల్దార్ల ఖాతాలో జమచేశాం. ఎవరికి ఎంత చెల్లించాలో లెక్కకట్టి త్వరలో చెల్లిస్తాం.

ఆర్.గున్నయ్య ,ఆర్డీవో, పాలకొండ

వీఆర్వోల సస్పెన్షన్ అన్యాయం

- వీఆర్వోల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు


శ్రీనివాసరావు

లావేరు: రణస్థలం మండలంలోని కోటపాలేం, పీసిని వీఆర్వోలను సస్పెండ్ చేయడం అన్యాయమని వీఆర్వోల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గెడ్డావు శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మధ్యాహ్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రణస్థలం మండలంలోని కొవ్వాడ అణు విద్యుత్ పరిహారం విషయంలో కోటపాలేం, పీసీని వీఆర్వోలు అవకతవకలకు పాల్పడ్డారని సస్పెండ్ చేశారని, కేవలం వీఆర్వోలపైనే చర్యలు తీసుకోవడం అన్యాయమన్నారు. రిజిష్టర్ అధికారం ఆర్ఐలకు మాత్రమే ఉంటుందన్నారు. వీఆర్వోలు తప్పులు చేస్తే మిగతా అధికారులు ఎందుకు వాటికి తిరస్కరించలేదని ప్రశ్నించారు. అందరిపైనా చర్యలు తీసుకోవాలి గానీ వీఆర్వోలపైనే చర్యలు తీసుకోవడం అన్యాయమన్నారు. రెవెన్యూలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా ముందుగా వీఆర్వోలను బలి పశువులు చేస్తున్నారని విమర్శించారు. రెవెన్యూలో ఏవైనా తప్పిదాలు జరిగితే ఒక్క వీఆర్వో వల్లే సాధ్యంకాదన్నారు. రణస్థలం మండలంలో ఇద్దరు వీఆర్వోల సస్పెండ్‌పై జిల్లా వీఆర్వోల సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలుస్తామని శ్రీనివాసరావు అన్నారు.

అర్ధరాత్రి ఇసుక దందా

భామిని: చీకటి కాగానే జేసీబీలతో ఇసుకను తవ్వేస్తున్నారు. లైట్ల వెలుతురులో గుట్టుచప్పుడు కాకుండా కుప్పలు కుప్పలు తీసుకుపోతున్నారు. అంతా సద్దుమణగ్గానే ట్రిప్పర్లు ఒకటి తరువాత ఒకటి వచ్చి ఇసుక లోడులతో మెల్లగా జారుకుంటున్నాయి. ఇసుక అక్రమ దందా జోరుగా జరుగుతోంది. భామిని మండలంలోని సింగిడి కేంద్రంలో ఇసుక వ్యాపార నిర్వహణ తారస్థాయికి చేరింది. వంశధార నదిలోని ఇసుక తిన్నెలను టిప్పర్లతో తరలించేస్తున్నారు. ఇటీవల కలెక్టర్ ఆదేశాలతో పగటి వేళల్లో ఇసుక తరలింపు నిలిపి వేశారు. ప్రస్తుతం అధికార పార్టీ నాయకుల వత్తాసుతో అర్ధరాత్రి ఇసుక తరలింపు కొనసాగుతోంది. ఇసుక తరలింపు కోసం సింగిడి నదీ రేవు వరకు గ్రావెల్ రోడ్డు వేశారు. యథేచ్ఛగా ఇసుక తరలింపు చేపడుతున్నారు. దీంతో వరద ముంపు భయం గల సింగిడి రేవు గోతులమయంగా మారుతోంది. నదీ రేవులో గోతులతో దిగడానికి వీలు లేని దుస్థితి ఏర్పడింది. గతంలో ట్రాక్టర్లతో ఇసుకను ఇంటి నిర్మాణాలకు తీసుకొని వెళితే అడ్డుకొనే అధికార నాయకులు.. ప్రస్తుతం జేసీబీల సాయంతో టిప్పర్లతో తరలింపు చేపట్టడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రాత్రివేళల్లో ఈ ఇసుకను అక్రమంగా తరలించేస్తున్నారు.

ఇసుక అక్రమ నిల్వలు

సింగిడి నుంచి రాత్రంతా అక్రమంగా తరలించిన ఇసుకను పసుకుడి వద్ద నిల్వ చేస్తున్నారు. పసుకుడి మెట్ట సమీపంలో ఇసుకను పోగులుగా పోస్తున్నారు. అధికారుల నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలింపు చేపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కుప్పలు తెప్పలుగా పోస్తున్న ఇసుకను దూర ప్రాంతాలకు తరలించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శిస్తున్నారు.


ఇంటర్, బీఎస్సీ విద్యార్థులకు ఉచిత శిక్షణ

పాతశ్రీకాకుళం: మండలంలోని రాగోలు జెమ్స్ ఆస్పత్రి బొల్లినేని మెడిస్కిల్స్ ఆధ్వర్యంలో మెడికల్ కోడింగ్ అండ్ బిల్లింగ్ కోర్సుపై నాలుగు నెలలు శిక్షణ ఇవ్వనున్నట్లు బొల్లినేని మెడిస్కిల్స్ సెంటర్ సూపర్‌హెడ్ సి.హెచ్.నాగేశ్వరరావు ఆదివారం తెలిపారు. ఇందులో చేరబోయే ఎస్సీ విద్యార్థులకు ఉచిత శిక్షణతో పాటు వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. బీఎస్సీ నర్సింగ్, బీఎస్సీ ఎమ్ఎల్‌టీ, బీపీటీ, బి-ఫార్మసీ, ఎం-ఫార్మసీ విద్యార్థులు ఉన్నవారికి అవకాశ మిస్తున్నట్లు వివరించారు. ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన వారికి కూడా 12 పారామెడికల్ కోర్సులపై శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కోర్సుల అనంతరం జెమ్స్‌లోనే ఉపాధి కల్పిస్తామని వెల్లడించారు. మరిన్ని వివరాలకు 7680945357 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

అందరి సహకారంతో మందిర నిర్మాణం

నరసన్నపేట: ప్రపంచం గర్వించదగ్గ కోటి శివలింగాలతో మందిర నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామని కుంచాలకురమయ్యపేట శ్రీచక్రపురం దేవీ ఆశ్రమం నిర్వాహకులు బాలభాస్కర శర్మ తెలిపారు. అన్ని ప్రాంతాల నుంచి అనేక మంది ఇందులో భాగస్వామ్యులు అవుతున్నారని, నరసన్నపేట వాసులు కూడా భాగస్వామ్యులు కావాలని కోరారు. స్థానిక కల్యాణ మండపంలో స్థానికులతో ఆయన ఆదివారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా బాలభాస్కర శర్మ కోటి లింగాల మందిర ప్రాధాన్యత వివరించారు. అందరూ సహకరిస్తే పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఊన్న వైకుంఠ రావుతోపాటు పలువురు పాల్గొన్నారు.

వంశధారలో 11వేల క్యూసెక్కుల నీరు


గొట్టా బ్యారేజ్ వద్ద దిగువకు విడిచి పెడుతున్న నీరు

హిరమండలం: రెండు రోజులుగా ఒడిశాలో కురుస్తున్న వర్షాలకు వంశధారలో గొట్టా బ్యారేజ్ వద్ద 11,403 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నట్లు డీఈ ప్రభాకర్‌రావు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 16 గేట్లను ఎత్తి 10, 108 క్యూసెక్కుల నీటిని దిగువకు విడిచిపెడుతున్నామన్నారు. కుడి ప్రధాన కాలువ ద్వారా 215, ఎడమ ప్రధాన కాలువ ద్వారా 1080 క్యూసెక్కుల నీటిని విడిచిపెడుతున్నామని పేర్కొన్నారు. ఒడిశా క్యాచ్‌మెంటు ఏరియాలో 91.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందన్నారు. గుడారి 9.4, మోహన్, 30.4, మహేంద్రగడ 5.6, గుణుపూర్ 28.8, కాశీనగర్ 17.6, గొట్టాలో 10.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందన్నారు.

ఎక్కడి పనులు అక్కడే

- వర్షాలతో వంశధార నిర్మాణ పనులకు బ్రేక్


కొరమగెడ్డ వద్ద ఆగిన అండర్ టన్నల్ పనులు


పనులు నిలిచిన భామిని బ్రిడ్జ్ రోడ్డు పనులు


నులకజోడులో ఆగిన వరద కాలువ తవ్వకం

భామిని: అల్పపీడన ద్రోణి ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు వాగులు, గోతుల్లో నీరు నిలిచిపోతోంది. ఇప్పటికే అరకొరగా జరుగుతున్న వంశధార ప్రాజెక్టు పనులకు వర్షాలతో ఆటంకం ఏర్పడుతోంది. ఆదివారం భామిని మండలంలో జరుగుతున్న ప్రాజెక్ట్ పరిధిలోని ప్యాకేజీ-87,88 పనులు నిలిచిపోయాయి. వర్క్‌సైట్‌లో నీరు నిలిచిపోవడంతో పనుల నిర్వహణకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. వరద కాలువలపై వంతెన పనులతోపాటు వాగులు, గెడ్డలపై నిర్మిస్తున్న అండర్ టన్నెల్ పనులు ఆగిపోయాయి. కాలువల్లో వరద నీరు చేరింది. నేరడి-బి వద్ద వంతెన నిర్మాణ పనుల్లో పిల్లర్లలో చేరిన నీటిని తోడించడంతోనే సరిపెడుతున్నారు. బిల్లుమడలో బ్రిడ్జ్ పనులు ఆగిపోయాయి. పసుకుడి వద్ద అండర్ ట్రన్నల్ కాంక్రీట్‌లు నిలిచింది. సతివాడ వద్ద యూటీ పనుల గోతులన్నీ వరదనీటితో నిండిపోయాయి. నులకజోడులో వరదకాలువలోనీరు చేరడంతో తవ్వకాలు నిలిపివేశారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళులు

శ్రీకాకుళం సిటీ : పీపుల్స్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ఆదివారం భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ సేవలను కొనియడారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు గంజి ఎజ్రా, సభ్యులు ఆర్.పి.రావు, రాజు, ఎం.రమణ, సత్య, ఆర్.రమణ, ఎన్.ప్రేమ సాగర్, ఎం.నాగరాజు పాల్గొన్నారు. అంతకుముందు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి



గార ఎస్ఐ బలివాడ గణేష్

గార: మండలంలో వినాయక చవితి సందర్భంగా నెలకొల్పుతున్న వినాయక నవరాత్రి మండపాలపై పోలీసు శాఖ నుంచి అనుమతి తీసుకోవాలని గార ఎస్ఐ బలివాడ గణేష్ అన్నారు. గార పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండపం, విగ్రహం ఎత్తు, ఎక్కడ కొంటున్నారు, ఏ మార్గంలో మండపం వద్దకు తీసుకువస్తారో ముందుగా తెలియజేయాలన్నారు. మైకెసెట్ రాత్రి 10 గంటల తర్వాత తప్పనిసరిగా ఆపివేయాలన్నారు. బలవంతపు చందాలు వసూలు చేయకూడదని చెప్పారు. నిమజ్జనం సమయంలో రంగులు జల్లడం, మందుగుండు సామగ్రి వినియోగించడం నిషిద్ధమన్నారు. మండపాల వద్ద అల్లర్లు జరిగితే వెంటనే సమాచారమివ్వాలని సూచించారు. మట్టి విగ్రహాలపై ప్రజల్లో చైతన్యం కలిగించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మట్టి గణపతినే పూజించాలి

శ్రీకాకుళం అర్బన్: వినాయక చవితి సందర్భంగా మట్టితో చేసిన విగ్రహాలనే ప్రతి ఒక్కరూ పూజించి కాలుష్య నివారణకు తమవంతుగా సహకరించాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రతినిధులు పిలుపునిచ్చారు. మట్టి గణపతి విగ్రహాలనే వాడాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకాకుళంలోని పొట్టిశ్రీరాములు కూడలి వద్ద నాటిక రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలకు దూరంగా ఉండాలన్నారు. రంగుల వాడకంతో కాలుష్యం పెరిగిపోతుందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేస్తే నీరు కలుషితమవుతుందన్నారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ప్రతినిధులు రాజేశ్వరి, శాంతరాజు, సాయిరాజు తదితరులు పాల్గొన్నారు.

25 నుంచి సంపత్ వినాయక ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

శ్రీకాకుళం సిటీ: నగరంలోని మంగువారితోటలో షోడశ గణపతుల శాలాహార సహిత శ్రీసంపత్ వినాయక దేవాలయంలో ఈ నెల 25 నుంచి సెప్టెంబర్ 2వ తేదీ వరకు నవరాత్రి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ప్రధానార్చకులు ఆరవెల్లి మోహన కృష్ణమాచార్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 25న సుప్రభాతసేవ, వినాయకవ్రతం, సర్వదర్శనం ఉంటుందని తెలిపారు.

ఆకట్టుకున్న చిత్రలేఖనం పోటీలు

శ్రీకాకుళం సిటీ: నగరంలోని నాగావళి రివర్ వ్యూ పార్కులో ఆదివారం రాత్రి చిల్డ్రన్‌లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు విఘ్నేశ్వరుని చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పలువురు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని గణేశుని చిత్రాలు గీసి అబ్బురపరిచారు. బీఎంఎస్ పట్నాయక్, ఆర్‌డీ ప్రసాద్, మురపాక సుబ్రహ్మణ్యం, ఎల్‌డీసీ జి.రాధికలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. జూనియర్స్ విభాగంలో ఎల్.మాధురి, ఎస్.కౌశిక్‌వర్మలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. సీనియర్స్ విభాగంలో సాయిసాగర్, డి.భార్గవ్‌లు తొలి రెండుస్థానాల్లో నిలిచారు. విజేతలకు జాతీయ మిమిక్రీ కళాకారుడు ఎల్.నందికేశ్వరరావు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.

ముంచెత్తిన వాన

గార:

మండలంలో ఆదివారం ఉదయం కురిసిన భారీ వర్షంతో ఎక్కడికక్కడ నీరు స్తంభించిపోయింది. శ్రీకాకుళం–కళింగపట్నం రోడ్డుపై పలుచోట్ల రోడ్డు మీదుగా నీరు ప్రవహించింది. పల్లపు ప్రాంతాల్లో వరి పొలాలు నీట మునగగా కాలువలు పూర్తిస్థాయిలో ప్రవహిస్తున్నాయి. వాడాడ, రామచంద్రాపురం, రామకృష్ణాపురం వంటి పలుచోట్ల తాత్కాలికంగా వరిపంట నీట మునిగింది. బైరిదేశిగెడ్డ శివారు ప్రాంతాలైన కళింగపట్నం, తోనంగి, వమరవల్లి, కొర్ని, కొర్లాం ప్రాంతాలకు ఈ వర్షం రైతులకు లాభదాయకంగా ఉంది. ఇప్పటివరకు సాగు నీరు అంతంతమాత్రంగానే రావడంతో వర్షంతో పూర్తిస్థాయిలో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి.



తూలుగు వద్ద రోడ్డుపైకి వచ్చిన వర్షపునీరు



గార: నీట మునిగిన వరి పొలం

చినుకు పడితే చెరువే..!

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నగరంలోని డే అండ్ నైట్ కూడలి, రైతుబజారు జంక్షన్, బలగ జంక్షన్, కృష్ణాపార్కు, పొట్టి శ్రీరాములు కూడళ్లల్లో కొద్దిపాటి వర్షానికే భారీగా నీరు నిలిచిపోతోంది. రోడ్లు జలమయమవుతుండటంతో వాహనచోదకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నగరంలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మించి లోతట్టు ప్రాంతాలను ముంపు నుంచి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు గడుస్తున్నా అధికార పార్టీ నేతలు పట్టించుకోకపోవడంపై నగరవాసులు మండిపడుతున్నారు.



బలగ జంక్షన్‌లో ప్రధాన రోడ్డుపై నిలిచిన నీరు

అద్భుతం ఆనందోత్సవం

శ్రీకాకుళం సిటీ: ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు, గురూజీ రవిశంకర్ స్వయంగా ఇంటర్నెట్ ద్వారా నిర్వహిస్తున్న ఆనందోత్సవ్ కార్యక్రమం అద్భుతమైనదని పలువురు వక్తలు కొనియాడారు. నగరంలోని ఓ హోటల్లో ఆదివారం ఆనందోత్సవం ముగింపు వేడుకలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా లక్షమందికిపైగా ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని, యోగా విధానాలను నేర్చుకోవడమే కాకుండా నిత్యజీవితంలో మానసిక ఒత్తిడిని జయించే మెలకువలు నేర్చుకున్నారని ఆర్ట్ ఆఫ్ లివింగ్ కన్వీనర్ కె.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. సుదర్శన క్రియ ద్వాకరా శరీరంలో పాతుకుపోయిన మలినాలు తొలగిపోతాయని చెప్పారు.



యోగాసనాలు వేస్తున్న దృశ్యం

ఘనంగా మాస శివరాత్రి పూజలు



పూజలందుకుంటున్న ఉమజఠిలేశ్వరుడు

శ్రీకాకుళం సిటీ : నగరంలోని పలు ఆలయాల్లో మాసశివరాత్రి పూజలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గుడి వీధిలోని ఉమారుద్ర కోటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు రాంజీ ఆధ్వర్యంలో విశేషపూజలు జరిగాయి. ఈశ్వరునికి మహన్యాసపూర్వక మహారుద్రాభిషేకాలు, ప్రదోషకాల అర్చన, హారతి, మహదాశీర్వచనం కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. నక్కవీధిలో ఉమాజఠిలేశ్వరస్వామి ఆలయం, గుజరాతీపేటలోని హరిహరేశ్వరస్వామి ఆలయం, కొన్నావీధి భీమేశ్వర ఆలయం, బలగలోని ఉత్తరేశ్వర ఆలయం, రాచకట్ల వీధిలో పాతాలసిద్ధేశ్వరుని ఆలయం, పాలకొండ రోడ్డులోని రామలింగేశ్వరస్వామి ఆలయం, ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని నీలకంఠ నిరంజనస్వామి ఆలయం, డీఈఓ కార్యాలయం సమీపంలోని శివాలయంలో మాసశివరాత్రి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

లోక్‌సత్తాతోనే మార్పు సాధ్యం

శ్రీకాకుళం అర్బన్: నిజమైన మార్పు కోరుకునేవారు లోక్‌సత్తాతో కలసి రావాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పంచాది రాంబాబు పిలుపునిచ్చారు. రాజకీయ సామాజిక ఉద్యమ వేదిక మనరాజ్యం జిల్లా కన్వీనర్ బి.జగదీష్ ఆదివారం లోక్‌సత్తా పార్టీలో చేరారు. ఆయనకు లోక్‌సత్తా పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వి.అప్పలరాజు, సీనియర్ నాయకులు కొత్తకోట పోలినాయుడు, ఎం.సత్యనారాయణ, బి.గౌరీశంకర్, పి.అమ్మినాయుడు, కె.సంతోష్, టి.అన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్ఐఓఎస్ పరీక్ష



పరీక్ష కేంద్రంలో వయోజన విద్య డీడీ కృష్ణారావు

గార: మండలంలోని 24 పంచాయతీల్లో ఆదివారం జరిగిన సాక్షరభారత్ జాతీయ సార్వత్రిక ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మూడో తరగతికి సమానమైన ఈ పరీక్షకు మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. మండలంలోని 24 కేంద్రాల్లో జరిగిన ఈ పరీక్షకు 714 మంది మహిళలు, 125 మంది పురుషులు హాజరయ్యారు. బూరవెల్లిలో జరిగిన పరీక్షను జిల్లా వయోజన విద్య డీడీ డి.కృష్ణారావు ఆకస్మికంగా సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. ఈయనతో పాటు మహిళా సమతా సొసైటీ డీపీసీ ఎస్.సత్యవేణి, డివిజనల్ సూపర్‌వైజర్ అల్లు సోమేశ్వరరావు, సర్పంచ్ ప్రతినిధి మళ్ల అబ్బాయినాయుడు, మండల సమన్వయకర్త సుధాకరరావు పాల్గొన్నారు.

27 కేంద్రాల్లో పరీక్ష

పాత శ్రీకాకుళం: మండలంలోని 27 కేంద్రాల్లో ఆదివారం జాతీయ సార్వత్రిక ప్రాథమిక అక్షరాస్యత పరీక్ష నిర్వహించారు. నిరక్ష్యరాస్యులకు అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఏర్పాటుచేసిన ఈ పరీక్షకు మండల వ్యాప్తంగా 724 మంది హాజరయ్యారు. ఉదయం 10గంటలు నుంచి సాయంత్రం 5గంటలు వరకూ పరీక్ష జరిగింది. పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సమన్వయకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఈ పరీక్షలను పర్యవేక్షించారు.

గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?



డాక్టర్ డి. సమ్మయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలు ఏవి?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) క్షీరదాలు

2. కింది వాటిలో ఉష్ణరక్త జీవులు ఏవి?
1) ఎగిరే బల్లి, పక్షి 2) పక్షి, గోదురుకప్ప
3) గోదురుకప్ప, కుందేలు
4) కుందేలు, పావురం

3. భూమిపై నివసించిన తొలి జీవులుగా వేటిని పరిగణిస్తారు?
1) తొండలు 2) సర్పాలు
3) కప్పలు 4) డిప్నాయ్

4. కాలేయం.. ఆహారాన్ని ఏ రూపంలో నిల్వ చేస్తుంది?
1) గ్లూకోజ్ 2) గ్లైకోజన్
3) ఆల్బుమిన్ 4) ఎ.టి.పి.

5. మానవుడిలో ఆహారం శ్వాసనాళంలోకి ప్రవేశించకుండా నిరోధించేది ఏది?
1) స్వరపేటిక 2) గ్రసని
3) కంఠబిలం 4) ఉపజిహ్వ

6. జీర్ణక్రియ, శోషణం జరిపే ఆహారనాళ భాగం ఏది?
1) జీర్ణాశయం 2) పేగు
3) పురీషనాళం 4) ఆస్య కుహరం

7. చిన్న పిల్లల్లో జీరాప్తాల్మియా, పెద్దవారిలో నిక్టోలోపియా(రేచీకటి) ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?
1) డి 2) ఎ 3) ఇ 4) కె

8. వివిధ కర్బన పదార్థాల్లో అత్యంత ఎక్కువ శక్తినిచ్చేవి ఏవి?
1) ప్రొటీన్లు 2) పిండి పదార్థాలు
3) విటమిన్లు 4) లిపిడ్లు

9. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ప్లీహంను రక్తం నిల్వ చేసే రిజర్వాయర్‌గా పేర్కొంటారు
బి) ఇది ఆర్.బి.సి., డబ్ల్యు.బి.సి.లను ఉత్పత్తి చేస్తుంది
సి) వృద్ధ, మృత ఆర్.బి.సి.లను నాశనం చేయడం వల్ల ప్లీహంను 'ఎర్రరక్త కణాల గ్రేవ్‌యార్డ్' అని పిలుస్తారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, సి సరైనవి
3) సి మాత్రమే సరైంది
4) ఎ, బి, సిలు సరైనవే

10. గుండె పోషణకు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమని ఏది?
1) పుపుస ధమని 2) కరోనరీ ధమని
3) వృక్క ధమని 4) మహా ధమని

11. కంట్లోకి కాంతి ప్రవేశించకుండా నియంత్రించేది?
1) ప్యూపిల్ 2) బ్లైండ్‌స్పాట్
3) ఐరిస్ 4) దృఢస్తరం

12. అడ్రినలిన్ హార్మోన్ దేన్ని పెంచుతుంది?
1) హృదయ స్పందన 2) రక్తపీడనం
3) 1, 2 4) ఏదీ కాదు

13. స్త్రీ బీజ కోశ హార్మోన్లు ఏ రకానికి చెందినవి?
1) ప్రొటీన్లు 2) స్టిరాయిడ్‌లు
3) పాలీశాఖరైడ్లు 4) లిపిడ్లు

14. కింది వాటిలో పరస్పర వ్యతిరేక ధర్మాన్ని కలిగి ఉన్న హార్మోన్లు ఏవి?
1) ఇంటర్ మిడిన్, ఇన్సులిన్
2) ఇన్సులిన్, గ్లూకగాన్
3) గ్లూకగాన్, ఎడ్రినలిన్
4) ఎడ్రినలిన్, ఇంటర్‌మిడిన్

15. మూత్రంలో యూరియాను విసర్జించే జంతువు ఏది?
1) స్పిర్నా 2) అంబ్లిస్టోమా
3) కంగారు 4) డ్రాకో

16. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
1) నలుపు రంగు 2) పడగ
3) రాళ్లల్లో నివసించడం వల్ల
4) పడగ, మూడో అదిఓష్ఠ పొలుసు

17. బాతు ముక్కు(డక్ బిల్డ్) ప్లాటిపస్ అనేది..?
1) విలుప్త సరీసృపం 2) పక్షి
3) మంచినీటి చేప 4) క్షీరదం

18. స్వేద గ్రంథులు లేని క్షీరదం ఏది?
1) కోతి 2) ఆవు
3) తిమింగలం 4) పంది

19. ముంజేతిని కదిపే కండరాలు ఏవి?
1) నునుపు కండరాలు
2) రేఖిత కండరాలు
3) హృదయ కండరాలు 4) ఏదీకాదు

20. జతపరచండి.
a) కుంతకాలు i) 4
b) రదనికలు ii) 8
c) అగ్ర చర్వణకాలు iii) 8
d) చర్వణకాలు iv) 10
v) 12

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	i	ii	iii	iv
3)	i	iii	v	iv
4)	iv	v	iii	ii

21. జతపరచండి.
a) పుర్రె ఎముకలు i) 18
b) కపాల ఎముకలు ii) 22
c) పక్కటెముకలు iii) 24
d) రెండు కాళ్ల ఎముకలు iv) 30
v) 60

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	ii	i	v	i
3)	i	ii	iii	iv
4)	iii	ii	iv	v

22. రెండు ఎముకలను, ఎముకను కండరాలతో కలిపి ఉంచే నిర్మాణాలు వరుసగా..?
1) లిగమెంట్, టిండాన్స్
2) టిండాన్స్, లిగమెంట్
3) కీలు, సహనోవియల్ ద్రవం
4) శోషరసం, నరాలు

23. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) కార్నివోర్స్ – మాంసాహారులు
బి) శాంగ్వివోర్స్ – రక్తాన్ని పీల్చేవి
సి) సూడో రూమినేట్ – కుళ్లుతున్న సేంద్రియ పదార్థాలను గ్రహించేది
1) ఎ, బి
2) ఎ, సి 3) సి మాత్రమే
4) ఎ, బి, సి

24. డెంగీ వ్యాధికి గురైన వారి రక్తంలో ఏ రక్తకణాల సంఖ్య తగ్గుతుంది?
1) ఆర్.బి.సి. 2) డబ్ల్యు.బి.సి
3) ప్లేట్‌లెట్స్ 4) పైవన్నీ

25. జతపరచండి.

తెల్ల రక్తకణాలు	ఇతర పేర్లు
a) ఇసినోఫిల్స్	i) వ్యాధినిరోధక శక్తి
b) బేసోఫిల్స్	ii) యాంటీ అలర్జీ సెల్స్
c) న్యూట్రోఫిల్స్	iii) మైక్రో పోలీస్‌మెన్
d) లింపోసైట్స్	iv) గాయాలను మాన్పడం
	v) బ్లడ్ కేన్సర్‌కు కారణం

1) a-ii, b-iv, c-iii, d-i
2) a-i, b-ii, c-iii, d-v
3) a-iii, b-ii, c-i, d-iv
4) a-v, b-iv, c-iii, d-ii

26. విసర్జించిన మూత్రం వెంటనే ఎలాంటి వాసన రాదు. కానీ కొంత సమయం తర్వాత వాసన రావడానికి కారణం?
1) మూత్రంలోని యూరియా.. యూరికామ్లంగా మారడం
2) మూత్రంలోని యూరియా.. బాక్టీరియా వల్ల అమ్మోనియా మారడం
3) బాక్టీరియా వల్ల యూరియా.. యూరికామ్లంగా మారడం
4) యూరికామ్లం.. యూరియాగా మారడం

27. జతపరచండి.

శరీర భాగాలు	అధ్యయనం
A) హృదయం	i) ప్రినాలజీ
B) మెదడు	ii) నెఫ్రాలజీ
C) కాలేయం	iii) హెపటాలజీ
D) ఊపిరితిత్తులు	iv) పల్మనాలజీ
	v) కార్డియాలజీ

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	v	i	iii	iv
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

28. బొద్దింక ఆర్థోపోడా వర్గానికి చెందుతుందని తెలియజేసేవి?
1) స్పర్శశృంగాలు 2) రెక్కలు
3) వివృత రక్తప్రసరణ వ్యవస్థ
4) అతుకుల కాళ్లు

29. కింది వాటిలో రక్తాన్ని పీల్చే రెక్కలు లేని బాహ్య పరాన్న జీవి అయిన కీటకం ఏది?
1) పెడిక్యులస్ 2) దోమ
3) టిక్ 4) మైట్స్

30. కింది వాటిలో మానవుడికి మేలు చేసే కీటకాలు ఏవి?
1) తేనెటీగ, మిడత, లక్క కీటకం
2) పట్టు పురుగు, తేనెటీగ, తూనీగ, మిడత
3) లక్క కీటకం, పట్టుమాత్, తేనెటీగ
4) రైస్ వీవిల్, పట్టుమాత్, తేనెటీగ

31. ముత్యపు చిప్ప శాస్త్రీయ నామం ఏది?
1) సింక్టాడ 2) నియోఫిలైన
3) నాటిలస్ 4) జాంకస్

32. కింది వాటిలో పరాన్న జీవులు లేని వర్గం?
1) పొరిఫెరా 2) మలస్కా
3) అనిలెడా 4) ఇకైనోడర్మేటా

33. ముఖబాహ్య జీర్ణక్రియ కలిగిన జీవి ఏది?
1) సముద్ర నక్షత్రం 2) బొద్దింక
3) జలగ 4) పైలా

34. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) ఏనుగు గర్భావధి కాలం – 600 రోజులు
బి) మానవుడి గర్భావధి కాలం – 280 రోజులు
సి) అపోజం గర్భావధి కాలం – 21 రోజులు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

35. ఆహార గొలుసులోని వివిధ పోషక స్థాయిలకు సంబంధించి కింది వాటిలో సరైన వరసక్రమం ఏది?
1) ఉత్పత్తి దారులు– ద్వితీయ వినియోగదారులు – విచ్ఛిన్నకారులు – ప్రాథమిక వినియోగదారులు
2) ఉత్పత్తి దారులు–ప్రాథమిక వినియోగదారులు – ద్వితీయ వినియోగదారులు – తృతీయ వినియోగదారులు
3) ప్రాథమిక వినియోగదారులు – ఉత్పత్తి దారులు – విచ్ఛిన్నకారులు
4) విచ్ఛిన్నకారులు – ద్వితీయ వినియోగదారులు – ప్రాథమిక వినియోగదారులు

36. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఆల్బుమిన్, గ్లోబ్యులిన్‌లు ప్లాస్మాలో ఉండే ప్రొటీన్లు
బి) ఆప్టిన్యూరిన్ కంటిలో ఉండే ప్రొటీన్
సి) కెసిన్ పాలలో ఉండే ప్రొటీన్
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) బి మాత్రమే

37. క్షీర గ్రంథులు ఏ గ్రంథులకు రూపాంతరాలు?
1) స్వేద గ్రంథులు
2) సెబేషియస్ గ్రంథులు
3) వాసన గ్రంథులు 4) ఏదీకాదు

38. మైటాసిస్ దేనిలో జరుగుతుంది?
1) పరాగ రేణువులు 2) శాఖీయ కణాలు
3) పిండం 4) అండం

39. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారు చేయడానికి కావలసిన పదార్థం?
1) అగార్ – అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

40. మొక్కల్లో కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వరేఖ

41. వర్గీకరణకు మూల ప్రమాణం ఏది?
1) ప్రజాతి 2) జాతి
3) కుటుంబం 4) రాజ్యం

42. ఆహారంగా తీసుకునే 'క్యాబేజీ' ఒక:
1) ఫలం 2) పుష్ప విన్యాసం
3) మొగ్గ 4) పుష్పం

43. కింది వాటిలో సరికానిది?
1) జనుము, కంది, వేరుశెనగ, చిక్కుడు.. పాబేసి కుటుంబానికి చెందినవి
2) క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, ఆవాలు.. బ్రాసికేసి కుటుంబానికి చెందినవి
3) వంగ, టమాట, బంగాళదుంప, మిరప.. కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి
4) ఉల్లి, వెల్లుల్లి, కలబంద.. లిల్లియెసి కుటుంబానికి చెందినవి

44. మామిడి పండులో తినగలిగే భాగం ఏది?
1) మధ్య ఫలకవచం
2) అంతర ఫలకవచం
3) బాహ్య ఫలకవచం 4) విత్తనం

45. జీవానికి భౌతిక ఆధారం ఏది?
1) సైటోప్లాజమ్ 2) జీవ పదార్థం
3) కేంద్రక రసం 4) కణరసం

46. పక్వ స్థితిలో ఉన్న టమాట ఫలాన్ని సూదితో గుచ్చితే నీరు లాంటి ద్రవం వస్తుంది. ఈ ద్రవం నిల్వ ఉండే భాగాన్ని ఏమంటారు?
1) కణ ద్రవ్యం 2) ప్లాస్టిడ్
3) రిక్తిక 4) కేంద్రకం

47. క్షయకరణ విభజనలోని ఏ దశ కొత్త జాతుల ఆవిర్భవానికి, పరిణామ మార్పులకు తోడ్పడుతుంది?
1) డిప్లోటీన్ 2) డయాకైనసిస్
3) జైగోటీన్ 4) పాకిటీన్

48. జతపరచండి.
జాబితా – I.
i) వృక్ష రాజ్య ఉభయచరాలు
ii) బొటానికల్ స్నేక్స్
iii) ఫానిరోగామ్స్
iv) కవచ రహిత విత్తనాలు (నగ్న విత్తనాలు) ఉండే మొక్కలు
జాబితా – II
a) వివృత బీజాలు
b) బ్రయోఫైటా మొక్కలు
c) టెరిడోఫైటా మొక్కలు
d) పుష్పించని మొక్కలు
e) పుష్పించే మొక్కలు

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	v	i
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

49. గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?
1) డెలొవిబ్రియో బ్యాక్టీరియోవోరస్
2) బాసిల్లస్ డీనైట్రోఫికెన్స్
3) సూడోమోనాస్ పుటిడా
4) క్లాస్ట్రీడియం బోట్యులినమ్

50. కింది వాటిలో ఏక కణ ప్రొటీన్‌గా ఉపయోగపడని జీవి ఏది?
1) ఈస్ట్ 2) బ్యాక్టీరియా
3) వైరస్ 4) శైవలం

సమాధానాలు

1) 1	2) 4	3) 3	4) 2	5) 4
6) 2	7) 2	8) 4	9) 4	10) 2
11) 1	12) 3	13) 2	14) 2	15) 3
16) 4	17) 4	18) 3	19) 2	20) 1
21) 1	22) 1	23) 3	24) 3	25) 1
26) 2	27) 2	28) 4	29) 1	30) 3
31) 1	32) 4	33) 1	34) 3	35) 2
36) 3	37) 2	38) 2	39) 1	40) 2
41) 2	42) 3	43) 3	44) 1	45) 2
46) 3	47) 4	48) 2	49) 1	50) 3

How many persons are there..



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

IBPS RRB Special Reasoning

Model Questions

Directions (Q.No. 1 - 5): Read the information carefully and answer the following questions:

Seven friends A, B, C, D, E, F and G play different games - Cricket, Volleyball, Football, Basketball, Badminton, Snooker and Tennis not necessarily in the same order. Each one of them has a liking for a different character- Thor, Ironman, Hulk, Spiderman, Captain America, Deadpool and Hawk Eye not necessarily in the same order. Three of them are boys. A likes Spiderman but does not play Cricket. The one who plays Volleyball likes Hawk Eye and is a boy. C plays Tennis and does not like Hulk. D plays Football and he does not like Thor. F likes Hawk Eye and E likes Deadpool. The one who likes Ironman plays Badminton. B does not like Badminton.The boy who plays Basketball likes Captain America.

1. Who plays Volleyball?
1) A 2) G 3) F
4) Cannot be determined
5) None of these

2. Which of the following is the group of boys?
1) F, C, D 2) F, B, D
3) B, D, A
4) Cannot be determined
5) None of these

3. Which game is played by E?
1) Volleyball 2) Badminton
3) Snooker 4) Cricket
5) None of these

4. Who plays Snooker?
1) A 2) B 3) E
4) Cannot be determined
5) None of these

5. Which of the following combinations of Character - Person - Game is correct?
1) Ironman - G - Basketball
2) Captain America - D - Football
3) Dead pool - E - Volleyball
4) Ironman - G - Badminton
5) None of these

6. Which character is liked by 'B'?
1) Captain America
2) Thor 3) Hulk
4) Ironman 5) None of these

Directions (Q.No. 7 - 12): Study the following information carefully and answer the given questions.

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement. (All the numbers are two-digit numbers.)

Input: 35 24 maintain 87 safe distance 60 12 other cats
Step-1: cats 35 24 maintain 87 safe distance 60 other 12
Step-2: 24 cats 35 maintain 87 safe 60 other 12 distance
Step-3: maintain 24 cats 87 safe 60 other 12 distance 35
Step-4: 60 maintain 24 cats 87 safe 12 distance 35 other
Step-5: safe 60 maintain 24 cats 12 distance 35 other 87

And Step 5 is the last step of the above arrangement, as the desired arrangement is obtained.

As per the rule followed in the above steps, find out in each of the following questions the appropriate steps for the given input.

Input: 35 and 15 days concept time 50 75 be 60

7. Which element is third the right of the element which is seventh element from the right end in the last step of the given arrangement?
1) 75 2) time 3) be
4) 60 5) days

8. What is the position of 'concept' from the right end in the second - last step of the given arrangement?
1) Eighth 2) Sixth 3) Ninth
4) Seventh 5) Tenth

9. Which element/s is/ are exactly between 'concept' and 'time' in the fourth step of the given arrangement?
1) Both 'and' and '35'
2) days
3) There is no element
4) Both 'days' and 'concept'
5) 35

10. What is the position of 'concept' from the left of '60' in the third step of the given arrangement?
1) Fourth 2) Sixth
3) Ninth 4) Seventh
5) Fifth

11. In which step of the given arrangement are the elements 'time 50 75 60' found in the same order?
1) Fourth 2) Second
3) Third 4) Fifth
5) The given order of elements is not found in any step

12. Which of the following is the last step of the given arrangement?
1) time 60 concept 35 and 15 be 50 days 75
2) time days concept be and 15 35 50 60 75
3) 15 35 50 60 75 time days concept be and
4) time days concept be and 15 35 50 60 75
5) time 75 concept 50 15 and be 35 days 60

Directions (Q. No. 13 - 18): Study the following information carefully and answer the given questions.

There are six sports persons A, D, O, P, Q and R whose earnings are different based on their performance. Each one has a different pet name - Viru, Tillu, Bannu, Fani, Chinna and Pari but not necessarily in the same order. Each one has a car of different colour- blue, white, green, violet, yellow and black, again not necessarily in the same order. Bannu earns less than Chinna. Tillu owns black car. There is only one in between the person who has green colour car and Tillu in the order of earnings. Chinna has blue colour car. The person who has white colour car is the highest earner. There are two persons between D and P in the order of earnings. Neither D nor P owns white car. Q, who is Bannu, earns more than Viru and the one who owns black car. There are two persons between Bannu and A in the order of earnings. A is not the least earner. O earns less than only P and Pari. The person who owns violet car is earning least.

13. How many persons are there between A and R in the order of earning?
1) One 2) Two 3) Three
4) Four 5) None

14. Who earns more than only the least earner?
1) A 2) O 3) Q
4) Tillu 5) None of these

15. Who among the following earns maximum?
1) A 2) O 3) Q
4) The person whose pet name is Chinna
5) None of these

16. Which of the following is not correct?
1) A Pari White
2) P Chinna Blue
3) R Viru Violet
4) O Fani Yellow
5) D Tillu Black

17. Who is Fani?
1) A 2) O 3) R
4) D 5) None of these

18. Who is ranking third in the descending order of earning?
1) A 2) O 3) Q
4) P 5) None of these

Directions (Q.No. 19 - 22): Study the following arrangement of letters, digits and symbols carefully to answer the questions given below.

A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

19. If all the numbers are deleted from the above arrangement, and the remaining set of elements is reversed, then which of the following will be fourth to the left of the 10th element from the left end?
1) £ 2) E 3) Z
4) = 5) None of these

20. If every third element is dropped from the first in the above series till the end, then how many symbols, letters and numbers respectively which remain in the series?
1) 6,6,4 2) 5,5,6
3) 6,4,6 4) 4,6,6
5) None of these

21. How many such symbols are there in the arrangement each of which is not immediately followed by a number?
1) Five 2) Four 3) One
4) Two 5) None of these

22. If 1©5 is related to P8Z in a certain way, then in the same way G9A is related to:
1) 8=P 2) £L?
3) 87L 4) 8=@
5) None of these

Key with Explanations

(1-6):

Person	Gender	Character	Game
A	–	Spiderman	Snooker
B	+	Captain America	Basketball
C	–	Thor	Tennis
D	+	Hulk	Football
E	–	Deadpool	Cricket
F	+	Hawk Eye	Volleyball
G	–	Ironman	Badminton

1) 3 **2) 2** **3) 4** **4) 1**
5) 4 **6) 1**

(7-12):
Words have been picked up alphabetically and numbers have been picked up in ascending order.

In the first step, Word and number have been arranged in the first position and last position respectively.

In the second step word and number have been arranged in the last and the first position respectively, and the process is repeated.

Input: 35 and 15 days concept time 50 75 be 60
Step-1: and 35 days concept time 50 75 be 60 15
Step-2: 35 and days concept time 50 75 60 15 be
Step-3: concept 35 and days time 75 60 15 be 50
Step-4: 60 concept 35 and time 75 15 be 50 days
Step-5: time 60 concept 35 and 15 be 50 days 75
and Step 5 is the last step.

7) 3; be **8) 3;** ninth
9) 1; both 'and' and '35'
10) 2; sixth
11) 2; second
12) 1; time 60 concept 35 and 15 be 50 days 75

(13 -18):

Order of Earnings	Persons	Pet name	Colour of car
Highest earner	A	Pari	White
	P	Chinna	Blue
	O	Fani	Green
	Q	Bannu	Yellow
	D	Tillu	Black
Least earner	R	Viru	Violet


13) 4; Four
14) 4; Tillu **15) 1;** A
16) 4; O Fani Yellow
17) 2; O **18) 2;** O

(19 - 22):
19) 3; Z (? @ P L £ Z)
20) 1; 6,6,4
Symbols: $, ©, β, =, £, @
Letters: A, H, N, Y, Z, P
Numbers: 9,5,3, 8,
21) 2; Four
Symbol immediately followed by letter: © G, β, T, =, Z
Symbol immediately followed by Symbol: @ ?
22) 2; £L?
A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?
The relation between 1©5 and P8Z is as follows:
(3rd from left) 1 © 5 :
+2 +3
(3rd from right) P 8 Z
–2 –3
'+' indicates counting in the forward direction
'–' indicates counting in the backward direction
(6th from left) G 9 A :
–2 –3
(6th from right) £ L ?
+2 +3

లెక్కించండి.. రంగులు వేయండి


ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



దారి కనుక్కోండి




నాన్నా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?



భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సముహం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది. ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం



అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు



రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!



హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది




చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు



మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



ఆడపిల్లల చదువుకు చేయీచేయీ కలిపారు

- చందాలు వేసుకొని హైస్కూల్ నిర్మాణానికి ఏర్పాట్లు
- స్థల పరిశీలన చేసిన గ్రామస్తులు



అనంతగిరి హైస్కూల్ కోసం స్థల పరిశీలన చేస్తున్న గ్రామస్తులు

వజ్రపుకొత్తూరు: ఆడపిల్లల చదువు ఎనిమిదవ తరగతితోనే ఆగిపోకూడదని గ్రామస్తులంతా చేయీచేయీ కలిపారు. తమ గ్రామంలోనే హైస్కూల్ నిర్మించాలని సంకల్పించారు. అనుకున్నదే తడవుగా.. నిర్మాణానికి పంచాయతీ పెద్దలంతా ఏకమై స్థల పరిశీలన చేశారు. ఇందుకు అవసరమైన నిధులను సొంతంగా సమకూర్చుకునేందుకు అడుగు వేశారు!! వజ్రపుకొత్తూరు మండలం అనంతగిరి మండల పరిధిలో అనంతగిరి, అనంతగిరి కాలనీ, వెంకటాపురం, బెండిగేటు గ్రామాలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైస్కూల్‌కు ప్రమాదకరమైన వాగులు, వంకలు, గెడ్డలు దాటి బ్రాహ్మణతర్లా హైస్కూల్, బాణాపురం హైస్కూల్‌కు పొలాల మధ్య నుంచి నడుచుకుంటూ వెళ్లాల్సిన దుస్థితి. దీంతో కేవలం 8వ తరగతి తర్వాత చదువు ఆపేసి ఇంటికే పరిమితమవుతున్నారు. ఇటీవల ఆగస్టు 15న అనంతగిరి పాఠశాలలోని గ్రామ సర్పంచ్ మరడ భాస్కరరావు, గండేటి జోగారావు, మరడ దుర్యోధన, ఉంగ భుజంగరావు, ఉపాధ్యాయులు పాపారావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఇందులో హైస్కూల్ నిర్మించేందుకు గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ముందుకొచ్చారు. ఆదివారం గ్రామస్తులంతా అనంతగిరి బోడిమెట్ట పక్కన ఉన్న ఖాళీస్థలాన్ని గుర్తించారు. పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గండేటి జోగారావు, జనపాన లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ బద్రి కృష్ణారావు, ఉంగ భుజంగరావు, తాడాల చినబాబు, జనపాన మల్లేష్, అకురు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేరడీ పరీక్షలు



సంతకవిటి మండలం కాకరాపల్లిలో బోసిగా కనిపిస్తున్న సాక్షరభారత్ కేంద్రం

రాజాం:

జిల్లా వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన సాక్షర భారత్ ఎన్‌ఐఓఎస్ పరీక్షలు పేరడీ పరీక్షలుగా మారాయి. వీటిని వయోజనులు రాయాల్సి ఉండగా చాలా చోట్ల ఒకరికి బదులు మరొకరు రాసి 'మమ' అనిపించారు. కొన్ని కేంద్రాల్లో పరీక్షలను పూర్తిగా నిర్వహించలేదు. సాక్షరభారత్ విలేజ్ కో–ఆర్డినేటర్లు కొంత మంది డిగ్రీ విద్యార్థులతో పేపర్లు నింపేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 39057 మంది 15వ విడతలో భాగంగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్‌స్కూల్ సొసైటీ పరీక్షలు రాయాలి. ఇందులో 31,115 మంది(79.76 శాతం) రాసినట్లు జిల్లా డీడీ డి.కృష్ణారావు తెలిపారు. క్షేత్రస్థాయిలో పరీక్షలు మాత్రం పక్కాగా జరగలేదు. సకాలంలో గౌరవ వేతనాలు అందడంలేదనే నెపంతో చాలా చోట్ల ఈ పరీక్షలను పెద్దగా పట్టించుకోలేదు. రాజాం నియోజకవర్గంలో ఒకటిరెండు చోట్ల మినహా మిగతా అన్ని చోట్ల పరీక్షా కేంద్రాలు కూడా తెరవని పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల సాక్షరభారత్ విలేజ్ కో–ఆర్డినేటర్లు దిష్టిబొమ్మల్లా దర్శనమిచ్చారు.

పరీక్షల తీరు ఇలా..

టెక్కలి నియోజకవర్గంలో పలుచోట్ల పరీక్షలను విలేజ్ కో–ఆర్డినేటర్లు రాశారు. టెక్కలి నియోజకవర్గంలో 98

> ఎన్‌ఐఓఎస్ పరీక్షల్లో కిరికిరి
> ఒకరికి బదులు ఇంకొకరు రాసిన వైనం
> కొన్నిచోట్ల తెరవకుండానే హాజరు

పంచాయతీలకు సంబంధించి 2522 మంది పరీక్షలు రాశారు. చాలా చోట్ల వయోజనులు రాకపోవడంతో వీసీలే పేపర్లు నింపేశారు. పలాస నియోజకవర్గంలో ఎన్‌ఐఓఎస్ పరీక్షలు నామమాత్రంగానే జరిగాయి. చాలా చోట్ల పరీక్షలు రాసేందుకు వయోజనులు రాలేదు. వజ్రపుకొత్తూరు మండలంలో మంచినీళ్లపేట, హుకుంపేట, పాతటెక్కలి, వజ్రపుకొత్తూరు, నువ్వలరేవు తదితర ప్రాంతాల్లో నిరక్షరాస్యులు అధికంగా ఉన్నప్పటికీ పరీక్షలపై మాత్రం దృష్టిసారించలేదు. ఎచ్చెర్ల నియోజక వర్గంలో 115 కేంద్రాలకు సంబంధించి మొక్కుబడిగానే పరీక్షలు జరిగాయి.

బినామీలతో మమ..

ఆమదాలవలసలో మొత్తం 1028 మందికి 789 మంది పరీక్షలు రాశారు. చాలా చోట్ల వీసీలు గ్రామసచివాలయం వద్ద, సాక్షరభారత్ కేంద్రాల వద్ద కూర్చొని పరీక్షలు రాశారు. పాలకొండ నియోజకవర్గంలో ఈ పరీక్షలకు పెద్దగా వయోజనులు హాజరుకాలేదు. ఖరీఫ్ సీజన్ కావడంతో అంతా పొలం పనుల్లో ఉన్నారు. దీంతో ఇక్కడ కూడా వీసీలే పరీక్షలు వ్రాశారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ప్రతి విడత మాదిరిగానే ఈ విడతలో కూడా తూతూ మంత్రంగా పరీక్షలు జరిగాయి. ఇక పాతపట్నం నియోజకవర్గంలో అతి తక్కువగా పరీక్షలు జరిగాయి. కొన్ని చోట్ల బినామీలతో



ఎచ్చెర్లలో ఈ కొద్దిమందితోనే పరీక్ష

పరీక్షలు రాయించారు. నరసన్నపేట నియోజకవర్గంలో కూడా తూతూమంత్రంగానే పరీక్షలు జరిగాయి. చాలా చోట్ల వీసీలు లేకుండానే పరీక్షలు జరిగాయి. అధికంగా బినామీలు పరీక్షలు రాశారు.

పర్యాటక దినోత్సవ పోటీలకు ఆహ్వానం

ఏయూ క్యాంపస్ (విశాఖతూర్పు): ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని నాలుగు అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్టు ఏయూ సమన్వయకర్త ఆచార్య ఎన్.సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టర్ పెయింటింగ్, పేపర్ ప్రెజెంటేషన్, క్విజ్, టూరిజం ఫొటోగ్రఫీ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 30వ తేదీలోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

- సుస్థిర పర్యాటకం–అభివృద్ధికి ఒక సాధనం అంశంపై పోస్టర్ పెయింటింగ్ పోటీ ఉంటుంది. ఈ అంశం ఆధారంగా స్పాట్ పెయింటంగ్ చేయాల్సి ఉంటుంది.
- పేపర్ ప్రెజెంటేషన్‌లో టూరిజం–ఎన్ ఎకనామిక్ అండ్ సోషల్ ఫినామినా, అర్బన్ టూరిజం అండ్ కల్చరల్ హెరిటేజ్, హాస్పిటాలిటీ, టూరిజం మేనేజ్‌మెంట్ మార్కెటింగ్, టూరిజం అండ్ ఎన్విరాన్‌మెంట్, ఎంటర్‌ప్యూనర్‌షిప్ ఇన్ టూరిజం అండ్ హాస్పిటాలిటి, సస్టైనబుల్ టూరిజం–ఏ టూల్ ఫర్ డెవలప్‌మెంట్, జీఐఎస్ అప్లికేషన్ ఇన్ టూరిజం, డెస్టినేషన్ మార్కెటింగ్ అండ్ మేనేజ్‌మెంట్, టూరిజం ప్లానింగ్ రీజినల్ డెవలప్‌మెంట్, న్యూ టైప్స్ ఆఫ్ టూరిజం అంశాలపై వ్యాసాలు రాయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధికి ఉపకరించే అంశాలను దీనిలో ప్రస్తావించి, వివరించాలి. నాలుగు వేల పదాలకు మించకుండా వ్యాసం ఉండాలి.
- క్విజ్ పోటీల్లో 60 శాతం ప్రశ్నలు ఏపీ పర్యాటకంపైన మిగిలిన 40 శాతం ప్రశ్నలు వర్తమాన అంశాలపై ఉంటాయి. ఒక్కో బృందంలో ఇద్దరు విద్యార్థులు ఉండాలి.
- ఏపీ పర్యాటక ముఖచిత్రాన్ని ప్రతిబింబించే విధంగా ఫొటోలు ఉండాలి. ఒక్కో విద్యార్థి గరిష్టంగా మూడు ఫొటోలను పోటీకి పంపవచ్చును. 2.5 మెగా పిక్సెల్స్‌కు తగ్గకుండా నాలుగు వేల మెగా పిక్సెల్స్‌కు మించని క్వాలిటీ కలిగి ఉండాలి. ఒక ఒరిజినల్ ప్రింట్, సాఫ్ట్ కాపీలను విద్యార్థి తమ స్వీయ లేఖను జరపరచి అందించాలి. డిజిటల్ సాంకేతిక సహకారంతో తీర్చిదిద్దిన ఫొటోలను పరిగణనలోకి తీసుకోం. జేపీఈజీ ఫార్మాట్‌లో 4 ఎంబీల కంటే తక్కువ నిడివితో ఫొటోలను పంపాల్సి ఉంటుంది.
- పోస్టర్ పెయింటింగ్, క్విజ్ పోటీలను జిల్లా కేంద్రాలలో నిర్వహిస్తారు. విశాఖపట్నంలో వచ్చేనెల 6న ఉదయం 10 గంటలకు ఎంబీఏ అనెక్స్ భవనం(ఏయూ అవుట్‌గేట్ వద్ద), శ్రీకాకుళంలో వచ్చేనెల 7న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో, విజయనగరం ఎంఆర్ పీజీ కళాశాలలో వచ్చే నెల 8న ఉదయం 10 గంటలకు పోటీలు నిర్వహిస్తాం. శ్రీకాకుళం సమన్వయకర్తగా ఆచార్య టి.కామరాజు(81794 08030), విజయనగరం సమన్వయకర్తగా డాక్టర్ పి.హనుమంతరావు(94410 13279) వ్యవహరిస్తారు. ఇతర సమాచారం ఏయూ వెబ్‌సైట్ www.andhrauniversity.edu.in, ఏయూ సమన్వయకర్త ఆచార్య ఎన్.సాంబశివరావు(98481 70274) నుంచి పొందవచ్చును. విజేతలకు వచ్చేనెల 27న పర్యాటక శాఖ నిర్వహించే కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేస్తారు.

రాజీవ్ గాంధీకి ఘన నివాళులు

శ్రీకాకుళం సిటీ: భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 74వ జయంతిని ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం (ఇందిరా విజ్ఞాన్ భవన్)లో పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు డోల జగన్, పీసీసీ అధికార ప్రతినిధి రత్నాల నర్సింహమూర్తి, పార్టీ శ్రేణులు పుట్టా అంజనీకుమార్, డీఎస్‌కే ప్రసాద్, ఎం.రాంబాబు, డి.త్రినాథరావు, డి.తిరుమలరావు, ఆర్.సురేష్, ఏఎస్ రెహ్మాన్ పాల్గొన్నారు.

ఆదిత్యుని దర్శనం అద్భుతం



అరసవల్లి: ఆదిత్యుని చిత్ర పటాన్ని జస్టిస్ రజనీకి అందజేస్తున్న ఈవో శ్యామలాదేవి

> హైకోర్టు న్యాయమూర్తి రజని

అరసవల్లి: ప్రత్యక్ష దైవం అరసవల్లి శ్రీసూర్య నారాయణ స్వామి దర్శనం ఎంతో అద్భుతమైన అనుభూతి కలిగించిందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రజని తెలిపారు. ఆదివారం ఉదయం అరసవల్లి ఆదిత్యుడిని ఆమె దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి సమీపంలో ఇలాంటి క్షేత్రం ఉండటం ఎంతో విశేషమన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఈవో శ్యామలాదేవి, ప్రధాన అర్చకుడు శంకరశర్మ తదితరులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో దర్శనాన్ని చేసుకున్నారు. స్వామి వారి శేషవస్త్రాలతో పాటు ఆశీర్వచనాన్ని అందజేశారు. ఈవో శ్యామలాదేవి స్వామి చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బలివాడ దయానిధి, తహసీల్దార్ సుధాసాగర్, వన్‌టౌన్ ఎస్సై చిన్నంనాయుడు ఉన్నారు. కాగా, ఆదివారం సందర్భంగా ఆదిత్యునికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వర్షం ప్రభావం ఉన్నా భక్తులు బారులు తీరారు. అంతకుముందు ఇంద్ర పుష్కరిణిలో పవిత్ర స్నానాలు చేసి సూర్యనమస్కార పూజలు చేయించుకున్నారు.

శ్రీముఖలింగేశ్వరుని సన్నిధిలో..

జలుమూరు: దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వరుని ఉమ్మడి రాష్ట్రాల న్యాయమూర్తి టి.రజని ఆదివారం దర్శించుకున్నారు. అర్చకులు, దేవాదయ శాఖ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారి శేషవస్త్రాలు ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.ప్రవల్లిక ప్రియ, ఎస్ఐ ఎం.గోవింద తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఎండల మల్లన్న సన్నిధిలో..

టెక్కలి: టెక్కలి మండలం రావివలస శ్రీ ఎండల మల్లిఖార్జునస్వామిని ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి టి.రజని ఆదివారం దర్శించుకున్నారు. ఈ మేరకు ఆలయ కార్య నిర్వాహణాధికారి జి.గురనాథరావు ఆమెకు స్వాగతం పలికారు. ఆమెతో పాటు ఆర్డీఓ ఎం.వెంకటేశ్వరరావు, ఆలయ చైర్మన్ ఎల్.ఎల్.నాయుడు బార్ అసోసియేషన్ న్యాయవాదులు బి.గౌరీపతి, డి.వివేకానందా, కె.వెంకట్రావు, పి.అరుణ్‌కుమార్, పి.వైకుంఠరావు, పి.బాబురావు, పి.సాయిరాజు, బాలకృష్ణ, రమణారావు, ఎం.గోవింద్, పి.ఆనంద్ తదితరులు ఉన్నారు. టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నూతన భవనం కోసం బార్ అసోసియేషన్ న్యాయవాదులు విన్నవించారు.


జిల్లాలోని రైల్వే స్టేషన్లు.. నేతల మాటల గారడీకి నిదర్శనాలుగా నిలుస్తున్నాయి. అప్పటికా మాటలాడి తప్పించుకు తిరిగే నైజమున్న నేతల చేతలకు ఇక్కడి సమస్యలు సజీవ సాక్ష్యాలు. మోడల్ రైల్వే స్టేషన్‌గా మారుస్తామని, సమస్యలను పరిష్కరిస్తామని, స్టేషన్లను ఆధునికీకరిస్తామని చెప్పిన పలుకులు నీటి మూటలుగా మిగిలాయి. దశాబ్దాల తరబడి వేధిస్తున్న సమస్యలు ఇప్పటికీ జిల్లాలోని పలు స్టేషన్లను వెంటాడుతున్నాయి. కుర్చీల నుంచి పైకప్పుల వరకు, తాగునీరు నుంచి మరుగుదొడ్ల వరకు, ట్రాక్ నుంచి కౌంటర్ల వరకు ఎక్కడి సమస్యలు అక్కడే పదిలంగా ఉన్నాయి.



మాటలు మోడల్.. చేతలు డల్!



శ్రీకాకుళం రోడ్ రైల్వే స్టేషన్‌లో పైకప్పు లేని ప్లాట్‌ఫారం వద్ద ప్రయాణికులు



ఆమదాలవలస:

జిల్లాలోని రైలు నిలయాలు ఇంకా పాతకాలపు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. నిత్యం రైళ్లలో రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఈ కష్టాలు తప్పడం లేదు. మిగిలిన ప్రాంతాలతో పోలిస్తే జిల్లాలోని రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయడంలో నేతల నిర్లక్ష్య వైఖరి ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. రైల్వే శాఖకు జిల్లాలోగల రైలు నిలయాల నుంచి ఆదాయం ఘనంగా లభిస్తున్నా అభివృద్ధి చేయడంలో మాత్రం చొరవ తీసుకునే వారు కనిపించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న శ్రీకాకుళం రోడ్ (ఆమదాలవలస) రైల్వే స్టేషన్‌ను మోడల్ రైల్వే స్టేషన్‌గా తీర్చిదిద్దుతానని ఎంపీ రామ్మోహన్ నాయుడు గత మూడేళ్లుగా జిల్లా ప్రజలకు హామీ ఇస్తూనే ఉన్నారు. అది తన తండ్రి ఆశయమని కూడా చెబుతూ వస్తున్నారు. కానీ పనులు మాత్రం చేయడం లేదు. ప్రతి రోజూ ఈ రైల్వే స్టేషన్‌కు జనరల్, రిజర్వేషన్ల కౌంటర్ల ద్వారా సుమారు రూ.3లక్షల వరకు ఆదాయం రాగా సీజన్‌లో అది సుమారు రూ.5లక్షల వరకు పెరుగుతుంది. ఆదాయం ఉన్నా ఇక్కడ అభివృద్ధి మాత్రం లేదు.

☛ జిల్లాలోని పొందూరు, దూసి, సిగడాం, శ్రీకాకుళం రోడ్, ఉర్లాం, తిలారు, కోటబొమ్మాళి, నౌపడ, పూండి, పలాస, హరిశ్చంద్రపురం, మందస, సోంపేట, ఇచ్ఛాపురం రైలు నిలయాలు ఉన్నాయి. ఇందులో ప్రధానంగా నిత్యం రద్దీగా ఉండేవి శ్రీకాకుళం రోడ్, పలాస, ఇచ్ఛాపురం, సోంపేట రైలు నిలయాలు.



శ్రీకాకుళం రోడ్ రైల్వే స్టేషన్‌లో పైకప్పు లేని ప్లాట్‌ఫారం వద్ద ప్రయాణికులు

శ్రీకాకుళం రోడ్‌లో..

☛ ఒకటో నంబర్ ప్లాట్‌ఫారానికి పూర్తిగా పైకప్పు లేదు. అలాగే 2, 3 ,4 ప్లాట్‌ఫారాలకు పైకప్పులు అసంపూర్తిగా ఉన్నాయి. దీంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు.

☛ ఈ స్టేషన్ మీదుగా నిత్యం ప్రయాణిస్తున్న సుమారు 20 రైళ్లను ఇక్కడ ఆపడం లేదు.

☛ జిల్లా కేంద్రంలో పెద్ద రైల్వే స్టేషన్ కావడంతో పాటు అటు కొత్తూరు, హిరమండలం, సరుబుజ్జిలి, ఇటు పాలకొండ, బూర్జ, శ్రీకాకుళం, నరసన్నపేట, తదితర ప్రాంతాల నుంచి నిత్యం వేల సంఖ్యలో ప్రజలు ఇక్కడి నుంచి రాకపోకలు సాగిస్తుంటారు.

☛ వీరంతా విజయనగరం వెళ్లి కొన్ని రైళ్లు ఎక్కాల్సి వస్తోంది.

☛ ప్లాట్‌ఫారాలపై డిస్‌ప్లే బోర్డులు ఎప్పటికప్పుడు మొరాయిస్తున్నాయి.

☛ దీంతో ఏ రైలు ఎప్పుడు వచ్చి, ఎప్పుడు వెళ్లిపోతుందో తెలీక ప్రయాణికులు తికమకపడుతున్నారు.

☛ పలాస రైలు నిలయంలో టిక్కెట్ కౌంటర్ ఒకటే కావడంతో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

☛ స్టేషన్‌లో మరుగుదొడ్ల సదుపాయం లేకపోవడంతో నిత్యం అవస్థలు పడుతున్నారు.

☛ ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌లో మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో లేవు. ప్లాట్‌ఫారాల పైకప్పులు కూడా లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

☛ స్టేషన్‌లో కనీసం తాగునీరు అందుబాటులో ఉండదని ప్రయాణికులంటున్నారు.



శ్రీకాకుళం రోడ్ రైలు నిలయం

సమస్యల్లో ఏ1

కాశీబుగ్గ: శ్రీకాకుళం జిల్లాలో జిల్లా కేంద్రం తర్వాత అత్యధిక రద్దీ గల రైల్వే స్టేషన్ పలాస. ఏ 1 స్టేషన్‌గా ఆదాయ పరంగా ప్రథమస్థానంలో ఉన్నా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు.

పలాస రైల్వేస్టేషన్‌లో సమస్యలు..

తూర్పు తీర రైల్వే విభాగంలో(ఈస్టు కోస్టు) ఒడిశా రాష్ట్రం ఖుర్దా డివిజన్ పరిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం జిల్లా చివరి స్టేషన్‌గా ఉన్న పలాస రైల్వేస్టేషన్ అనేక సమస్యలతో సతమతమవుతోంది. తెలుగు రాష్ట్రంలో ఉన్నప్పటికీ పరిపాలన విభాగమంతా ఒడిశా రాష్ట్రంలో ఉండడంతో అధికారులు సవతి ప్రేమను చూపిస్తున్నారు. ఆదాయం పరంగా నెలకు రూ.కోటిలు వస్తున్నప్పటికీ రైల్వే ఉన్నతాధికారులు మాత్రం చూసీ చూడనట్టు విడిచిపెడుతున్నారు. ఈ ఆదాయంతో పాటుగా సరుకు రవాణాలో కూడా అధికంగానే ఆదాయం వస్తోంది. ఇక్కడి ప్రయాణీకుల రద్దీని, వచ్చిన ఆదాయం లెక్కించుకొని పలాస రైల్వేస్టేషన్‌ను ఎ1 రైల్వేస్టేషన్‌గా గుర్తించారు. కానీ ఆ స్థాయి రైల్వే స్టేషన్‌కు కల్పించాల్సిన సదుపాయాలు మాత్రం కల్పించలేదు.

ప్రధాన సమస్యలు

పలాస రైల్వేస్టేషన్ నిర్మాణ దశలో ఉన్నప్పుడు ఏర్పాటు చేసిన టిక్కెట్ కౌంటర్లకు, రైల్వే ప్లాట్‌ఫారాలకు అసలు సంబంధమే లేదు. వృద్ధులు, వికలాంగులు రైలు ఎక్కాలంటే స్టేషన్‌లో ఉన్న రెండు రైల్వే వంతెనల్లో ఏదో ఒకటి ఎక్కి దిగాల్సిందే. చివరి క్షణంలో టిక్కెట్టు తీసుకొని రైలుకు వెళ్లాలంటే తప్పనిసరిగా మరో రైలును వెతుక్కోవాల్సిన పరిస్థితి కనబడుతోంది. టిక్కెట్ కౌంటర్ ప్లాట్‌ఫారానికి 200 మీటర్ల దూరం ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు.

ఆదాయం ఉన్నా..

పలాస రైల్వేస్టేషన్‌కు ప్రత్యేకమైన ఆదాయ వనరులు ఉన్నప్పటికీ అధికారులు వినియోగించుకోవడం లేదు. విశాఖపట్నం నుంచి ఒడిశాలో ప్రవేశించే రైళ్లు, ఒడిశా నుంచి ఆంధ్రాలో అడుగుపెట్టే రైళ్లకు మంచి ఆదాయాన్ని తెచ్చి పెట్టే స్టేషన్ పలాస. శ్రీకాకుళం జిల్లా కేంద్ర స్టేషన్ అయిన శ్రీకాకుళం రోడ్డు కంటే అనేక విషయాల్లో పలాస రైల్వేస్టేషన్ ముందంజలో ఉంది. ఆంధ్రా ఒడిశా బోర్డర్ ప్రాంతాల్లో ఉన్న పర్లాఖిమిడి, పాతపట్నం, గుణుపూర్, గారబంద, చికిటి, ఆంధ్రాలో సోంపేట, ఇచ్ఛాపురం, కంచిలి, మందస, మెళియాపుట్టి, గొప్పిలి, పూండి వంటి చిన్నస్థాయి పట్టణాలకు సంబంధించిన ప్రయాణికులకు సరుకు రవాణాకు, ప్రయాణానికి అత్యంత అందుబాటులో ఉండే స్టేషన్ పలాస. కొన్ని రైళ్లు ఇక్కడ నిలపకపోవడంతో ప్రజలకు సమస్యగా మారడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి కూడా గండిపడుతుంది.



పలాస: పైకప్పు లేకపోవడంతో ఎండలో ప్రయాణికులు



పలాస : రైల్వేస్టేషన్‌లో కారుతున్న పైకప్పు

ఆగని రైళ్లు

పలాస రైల్వేస్టేషన్‌లో భువనేశ్వరం–రామేశ్వరం(18495,6), మద్రాసు–డిబ్రూగర్ వయా గౌహతి(15929, 30), మద్రాసు–గౌహతి(15629,30), హౌరా–తిరుచునాపల్లి(12662,3), హౌరా–కన్యాకుమారి(12664,5), బెంగళూరు–డిబ్రూగర్(15901), భువనేశ్వర్–పూణే(22881,2) రైళ్లు ఆగకపోవడంతో పరిసర ప్రాంత ప్రయాణికులు విశాఖపట్నంలో లేదా బరంపురంలో దిగాల్సి వస్తోంది. అక్కడ నుంచి మరో రైల్లో, ప్రైవేటు ట్రావెల్స్‌లో తిరిగి పలాస చేరుకోవాల్సి వస్తుంది.

● పలాస రైల్వేస్టేషన్‌కు సరుకు రవాణాకు సాధారణ పాసింజర్లు, సాధారణ ఎక్స్‌ప్రెస్‌లకు మాత్రమే సరుకు రవాణాకు అవకాశం కల్పించారు. ఫలక్‌నామా, కోణార్క్, యశ్వంత్‌పూర్, మెయిల్, ప్రశాంతి వంటి రైళ్లకు సరుకు రవాణా స్టాకేజీ ఇవ్వకపోవడంతో ఇలాంటి రైళ్లో ప్రయాణించిన ఉద్యోగులు, ప్రయాణికులు తమ వెంట తెచ్చుకున్న అధిక స్థాయిలో సరుకులు లగేజీ బరంపురం లేదా విజయనగరంలో దించాల్సి వస్తుంది. దీంతో అదనపు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

టిక్కెట్టు కౌంటర్‌తో సమస్యలు..

పలాస రైల్వేస్టేషన్‌లో ఉన్న టికెట్ కౌంటర్ వద్ద ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. రోజుకు 3 వేల నుంచి 4 వేల వరకు టిక్కెట్లు అమ్మకాలు జరుగుతున్నాయి. ఫస్ట్ క్లాస్ పాసింజర్లకు డార్మిటరీ లేక ఇబ్బందులు పడుతున్నారు. రెండో టిక్కెట్టు కౌంటర్ ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురాలేదు. రిసెప్షన్ కౌంటర్‌లో ఉన్న వ్యక్తి ఒడియా భాషలో మాట్లాడుతుండడంతో తెలుగు ప్రయాణికులకు అయోమయ పరిస్థితి ఎదురవుతోంది.

మరుగుదొడ్లు లేక..

పలాస రైల్వేస్టేషన్‌లో ప్రస్తుతానికి 3 రైల్వే ప్లాట్‌ఫారాలు వినియోగంలో ఉన్నప్పటికీ ఒక్క మరుగుదొడ్డి మాత్రమే పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంది. ప్రజలంతా మరుగుదొడ్లు లేక ఇబ్బందులకు గురవుతున్నారు. రెండేళ్ల కిందట ఒక ప్రయాణికుడు అత్యవసరమై పట్టాల మీదకు వెళ్లగా రైలు ఢీకొని చనిపోయాడు. మరుగుదొడ్ల మాదిరిగానే తాగునీటి కుళాయిల ఏర్పాటు అన్ని ప్లాట్‌ఫారంలో లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రైల్వేస్టేషన్ పూర్తిస్థాయిలో పైకప్పు లేకపోవడం, పైకప్పు ఉన్న చోట్ల వర్షాలకు కాలిపోవడం, ప్లాట్‌ఫారం అంతా కాలిబాట సక్రమంగా లేక అనేక మంది పాట్లు పడడం సాధారణమైపోయింది.

డీఆర్‌ఎంకు వినతి పత్రం అందజేశాం



పలాస రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. అత్యధిక ఆదాయం వస్తున్న రైల్వేస్టేషన్‌గా గుర్తింపు ఉన్నప్పటికీ సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇటీవల డీఆర్‌ఎం బ్రిజ్‌మోహన్ అగర్వాల్ స్టేషన్‌కు వైఫై ప్రారంభోత్సవానికి రాగా రైల్వేస్టేషన్ సమస్యలపై వినతిపత్రం అందజేశాం. అధికారులు స్పందించి స్టేషన్‌కు సౌకర్యాలు ఏర్పాటు చేయకపోతే రైల్వే ఉన్నతాధికారులకు, మంత్రుల దృష్టికి తీసుకువెళతాం.

– కొర్రాయి బాలకృష్ణ, బీజేపీ సమన్వయకర్త, పలాస

ఎన్నిసార్లు తెలియజేసినా..

పలాస రైల్వేస్టేషన్‌లో టిక్కెట్టు కౌంటర్, రైల్వే పార్కు, క్రీడా మైదానాలను అధికారులు పట్టించుకోక శిథిలావస్థకు చేరుతున్నాయి. రైల్వేస్టేషన్‌లో సూపర్‌ఫాస్ట్ రైళ్లకు హాల్టులు కల్పించి, కాలినడక వంతెనలకు మరమ్మతులు జరిపించి, ప్లాట్‌ఫారం 2కు ఆనుకొని టికెట్ కౌంటర్ ఏర్పాటు చేస్తే మరింత వెసులుబాటుగా ఉంటుంది. రిజర్వేషన్ చేసే సీట్ల సంఖ్య పెంచితే మరింత ఉపయోగకరంగా ఉంటుంది. ఇదే విషయం రైల్వేస్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులతో చర్చించి అనేక సార్లు వెల్లడించినా అధికారులు పట్టించుకోవడం లేదు.

– డబ్బీరు భవానీశంకర్, రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యుడు, పలాస.



అరిగిపోయిన మెట్లతో ప్రమాదకరంగా ఉన్న రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి

ప్రతిభ వెలికి తీసేలా..

సీతంపేట:

గిరిజన విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడానికి గిరి ఒలింపిక్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లోతేటి శివశంకర్ అన్నారు. ఆదివారం నెలనెలా వెన్నెల కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాల, గిరిజన బాలికల సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెళియాపుట్టి మండలం పెద్దమడిలో 14 పాఠశాలలు, కిల్లోయిలో 15, సీతంపేటలో 27 పాఠశాలల విద్యార్థులకు క్రీడలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జూనియర్ విభాగంలో 6, 7 సీనియర్ విద్యార్థుల్లో 8 నుంచి 10వ తరగతి వరకు క్రీడల్లో పాల్గొంటున్నారని చెప్పారు. క్లస్టర్ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వచ్చిన వారికి ఈ నెల 22, 23న ఫైనల్ పోటీలు జిల్లాస్థాయిలో నిర్వహిస్తామన్నారు. 29న క్రీడా దినోత్సవం ముందు రోజున బహుమతులు అందిస్తామని చెప్పారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పా రు. ఐటీడీఏ స్థాయిలో ప్రథమ స్థానం పొంది న వారికి రూ.5,116, ద్వితీయ స్థానం పొంది న వారికి రూ.3,116, తృతీయ స్థానం పొంది న వారికి రూ.2,116 ఇవ్వనున్నట్టు చెప్పారు. గిరిజన యువతకు సైతం క్రీడా పోటీలు నిర్వహించనున్నామన్నారు. ఆగస్ట్ 26, 27 తేదీల్లో పోటీలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఈఎన్‌వీ నరేష్‌కుమార్, డిప్యూటీ డీఈఓ రామ్మోహన్‌రావు, హెచ్‌ఎం కొండగొర్రె సుబ్బారావు, పీడీ భాస్కరరావు, వాసుదేవాచారి, ఎం.వీ రమణ తదితరులు పాల్గొన్నారు.



వాలీబాల్ సర్వీస్ చేస్తున్న పీడీ శివశంకర్



ఖోఖో ఆడుతున్న విద్యార్థినులు



వాలీబాల్ ఆడుతున్న విద్యార్థినులు



కబడ్డీ ఆడుతున్న బాలురు



క్రీడాకారులకు అభివాదం చేస్తున్న పీఓ

వివాహాలకు విరామం

- పెళ్లిళ్లకు నెల రోజులు సెలవు
- సెప్టెంబర్ 20 వరకు శూన్య మాసం
- ఈ ఏడాది చివరి వరకు ముహూర్తాలు తక్కువే

ఆమదాలవలస రూరల్:

వివాహాలకు విరామం రానుంది. శ్రావణ మాస ముహూర్తాలు ముగిశాయి. ఈ నెల 22 నుంచి శూన్య మాసం రానుంది. దీంతో సెప్టెంబర్ 20వ తేదీ వరకు మళ్లీ పెళ్లి ముహూర్తాలు లేవు. దీంతో పెళ్లి మండపాలు నెల రోజులపాటు మూగబోనున్నాయి. కార్తీక మాసంలోనూ పెద్దగా ముహూర్తాలు లేవని పండితులు చెబుతున్నారు. కేవలం రెండు రోజులే మంచి రోజులు ఉన్నాయి. అక్టోబర్‌లో గురుమూఢం, ఫిబ్రవరిలో శుక్రమూఢం 3 నెలలు ఉంది. దీంతో ముహూర్తాలు కరువయ్యాయి. ఈ ఏడాది శ్రావణమాసంలో పెద్దసంఖ్యలో వివాహాలు జరిగాయి. ఎక్కువ ముహూర్తాలు ఈ వారంలోనే వచ్చాయి. దీంతో జిల్లాలో వేల సంఖ్యలో వివాహాలు, గృహ ప్రవేశాలు, శుభకార్యాలు జరిగాయి. అత్యధిక సంఖ్యలో వివాహాలు ఈ నెల 11, 16, 17 తేదీల్లో జరిగాయి. ఈ మూడు రోజుల్లో వందల సంఖ్యలో వివాహాలు జరిగాయి. ఈ నెల 22 వరకు శ్రావణమాసం ఉంది. అయితే ముహూర్తాలు మాత్రం లేవు. ఆ తర్వాత శూన్యమాసం ప్రవేశిస్తుంది. నెల రోజులపాటు శుభ కార్యాలకు మంచి ఘడియలు లేవు. సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 23 వరకు ముహూర్తాలు ఉన్నాయి. ఆ తర్వాత గురు మూఢం వస్తుంది. ఈ కారణంగా కార్తీకమాసంలో కూడా ఈ సారి వివాహ ఘడియలు కరువైపోయాయి. నవంబర్ 11,12 తేదీల్లోనే రెండు ముహూర్తాలు ఉన్నాయి. సాధారణంగా గృహప్రవేశాలు, వివాహాలు కార్తీకమాసంలో జరుగుతుంటాయి. కానీ ఈ సారి అక్టోబర్ 12 నుంచి నవంబర్ 9 వరకు గురుమూఢం వచ్చింది. దీంతో శుభకార్యాలకు ఈ సీజన్‌లో బ్రేక్ పడింది. ఆ తర్వాత కూడా మంచి రోజులు లేవు. మళ్లీ ఫిబ్రవరిలో శుక్ర మూఢం వస్తుంది. ఇది ఈ సారి మూడు నెలల వరకు ఉంటుంది. ఈ కారణంగా మూడు నెలల పాటు బ్రేక్ తప్పనిసరి. దీంతో సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 11 వరకు ఉన్న మంచి రోజుల్లో వివాహాలు చేసుకునేందుకు చాలా మంది తొందరపడుతున్నారు.